: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

16-8-2026
ఆదివారం
సంపుటి: 32
సంచిక: 197
పేజీలు: 16
వెల: 8.00



శనివారం ఎర్రకోట నుండి జాతినుద్దేశించి స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగం చేస్తున్న ప్రధాని మోడీ

### ఏడు రంగాల వృద్ధితో దేశం సుసంపన్నం
### మావోయిజాన్ని అంతం చేయగలిగాం
### డిజిటల్ యుగంలో చిప్‌లకు పెరిగిన ప్రాధాన్యం
### కరోనా, యుద్ధాలను దాటి ముందుకు వచ్చాం
### దేశంలోని 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్
### గత పన్నెండేళ్లలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి
### ఎర్రకోట స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోడీ

# వికసిత్ భారత్‌కు 'సప్తధార'

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** సప్తధార శక్తి సామర్థ్యాలతో దేశాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్తామని భారతావనికి నూతన వేగం అందిస్తామని, సరికొత్త లక్ష్యాలను సాధించి, వాటిని అధిగమించేలా శక్తి వంతం చేస్తామని ప్రధానిమోడీ అన్నారు. తయారీ రంగం, రైతాంగం, సాంకేతికత, గతి శక్తి, రక్ష శక్తి, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్ పవర్‌అనే ఏడుధారల సాయంతో దేశాన్ని స్వయం సమృద్ధం చేస్తామన్నారు. నేడు ప్రతి హృదయం వందేమాతరం నినాదంతో మార్మోగుతోందని ప్రధాని పేర్కొన్నారు. 80వ భారత స్వాతంత్ర్య వేడుకల నేపథ్యంలో శనివారం ఉదయం ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురుతోందన్నారు. ఎందరో వీరుల బలిదానాల ఫలితమే స్వాతంత్రం అని వివరించారు. తొలిసారిగా ఎర్రకోట వద్ద వందే మాతరం గీతాన్ని ఆలపించామని అన్నారు. దేశం కొత్త ఉత్సాహంతో ముందుకెళ్తోందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా ఎదుగుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. సంకల్పం దృఢంగా ఉంటే కఠిన సవాళ్లను సునాయాసంగా ఎదుర్కోవచ్చు >>2



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం అమరావతిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న సిఎం చంద్రబాబు, సిఎస్ సాయి ప్రసాద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా

# చేతిలో జాతీయ జెండా.. గుండెలో బలమైన అజెండా

### విధ్వంసం నుండి వికాసం వైపు అడుగులు, ఇక వైభవం వైపు ప్రయాణం
### శాంతియుత వాతావరణం, పెట్టుబడులకు భద్రత అవసరం
### 80వ స్వాతంత్ర్య వేడుకల్లో సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:**మన చేతిలో జాతీయ జెండా ఉండాలి, గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలుగెత్తి చాటారు. 2047 నాటికి వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర సాకారందేశం మనకు హక్కులు, గుర్తింపు, గౌరవం తీసుకొచ్చిందన్నారు. నా దేశం, నా బాధ్యత అని ముందుకుసాగాలని సూచించారు. దేశం నాకు ఏం చేసిందని కాదు, దేశానికి నేను ఏం చేయగలనని అందరూ ఆలోచించాలని కోరారు. 2047 నాటికి వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 100 యేళ్ల స్వాతంత్ర్య వేడుకల నాటికి దేశం, రాష్ట్రం స్వాతంత్ర్యం నుంచి సమృద్ధి వైపు వికాసం నుంచి వైభవం వైపు ముందుకుసాగాలన్నారు. ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు ఐక్యంగా కలిసి అడుగులు వేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతిలోని రాయపూడి పరేడ్ మైదానంలో తొలిసారిగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్యమంత్రి హాజరై జాతీయజెండాను ఎగురవేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా స్వాతంత్ర్య వేడుక జరిగే వేదిక వద్దకు సిఎం కాన్వాయ్‌తో పాటు బుల్లెట్ ఎస్కార్టు వచ్చింది. డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు సిఎంకు స్వాగతంపలికారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. పోలీసు దళాలు ముఖ్యమంత్రికి గౌరవవందనం సమర్పించారు. ఎపిఎస్పీ సహా >>2

# ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని..

### అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం: మంత్రి లోకేష్

**విజయవాడ, ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరం కలిసి స్వర్ణాంధ్ర సాధనకు ప్రతిన బూనుదామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అజిత్ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఈ రోజు దేశం అంతా ఒక్కటే పండుగ. కులం లేదు, మతం లేదు, ప్రాంతం లేదు. అందరూ కలిసి జరుపుకునే ఒకే ఒక్క పండుగ జెండా పండుగ. ఈ రోజు దేశం మొత్తం జాతీయ జెండా గర్వంగా ఎగురుతుంది. ఆ జెండా మనందరి గుండె చప్పుడు. జెండా పండుగ నాకు ఒక పర్సనల్ ఎమోషన్. ఇక్కడ విద్యార్థులను చూసిన తర్వాత నా స్కూల్ డేస్ >>2



మహిళలతో బస్సులో ప్రయాణిస్తున్న సిఎం చంద్రబాబు

# 'స్త్రీ శక్తి'కి నీరాజనం

### మహిళలు వివిధ రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వం అండ
### మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన సిఎం చంద్రబాబు
### వారి కుటుంబ పరిస్థితులపై ఆరా

**విజయవాడ.ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీలు స్వయం శక్తి రంగాల్లో గణనీయ అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. మహిళల సామాజిక, ఆర్థిక పురోభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా 'స్త్రీ శక్తి'కి యేడాది రెట్టింపైన ఆత్మగౌరవం పేరిట వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రాజధానిలోని పరేడ్ గ్రౌండ్స్ నుంచి సీడ్ యాక్సిస్ రోడ్ మీదుగా సిఎం క్యాంప్ కార్యాలయం వరకు మహిళలతోకలిసి సిఎం బస్సులో ప్రయాణించారు. ప్రయాణంలో >>2



16-8pg2exHMNWJQE.qxd:16-8pg2exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1







శనివారం అమరావతిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పోలీసు అధికారులకు, మహిళా అదికారులకు అవార్డులు అందజేస్తున్న సిఎం చంద్రబాబు







శనివారం అమరావతిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో అవార్డులు పొందిన శకటాలు

# గుండెలో బలమైన అజెండా

>> వివిధ పోలీసు దళాల సన్నద్ధతను సిఎం సమీక్షించారు. పోలీసు బలగాలు, ఎన్సీసీ క్యాడెట్లు, సిఆర్‌పిఎఫ్, కర్ణాటక పోలీసు దళం మార్చ్ పాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తెలుగునేల కూడా స్వాతంత్ర్య సమరంలో తనదైన ముద్ర వేసిందన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఎపి ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్ర్యమని అన్నారు. వారి త్యాగాలకు నిజమైన నివాళి అంటే దేశ భవిష్యత్తును మరింత గొప్పగా నిర్మించడమేనన్నారు. రాష్ట్రంలో ప్రతి పౌరుడు అమరావతి నా రాజధాని అని గర్వంగా చెప్పుకునేలా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా ఉంటామని హెచ్చరించారు. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే అదే వారికి చివరి రోజు అవుతుందని సిఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు 26 నెలల్లో సాగునీటి ప్రాజెక్టుల కోసం దాదాపు రూ. 25 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. వచ్చే మూడేళ్లలో రూ. 35 వేల కోట్లతో 36 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్‌గా, బ్లూ సిటీ, గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ కార్బన్ న్యూట్రల్, నో పోల్ సిటీ, డీప్ టెక్ క్యాపిటల్‌గా అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా నిర్మాణమవుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతియుత వాతావరణం, పెట్టుబడులకు భద్రత కావాలని అన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే చట్టం తన పని తాను చేయాలని అన్నారు. స్వాతంత్ర్యం మనల్ని ఐక్యం చేసిందని, స్వర్ణాంధ్ర మనల్ని దేశంలో నెంబర్ వన్ శక్తిగా నిలబెడుతుందని చంద్రబాబు ఆకాంక్షించారు.

**10 సూత్రాలతో విజన్ సాకారం**

రాష్ట్రంలో 3 ప్రాంతాలు ఎదిగి, ప్రతీ జిల్లా ప్రగతి సాధించటమే నిజమైన అభివృద్ధి అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సామాజిక న్యాయం జరిగినప్పుడే ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా ముందుకెళ్తున్నామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఎపి లక్ష్యం కోసం 10 సూత్రాలు రూపొందించుకున్నామని సిఎం అన్నారు. పేదరికం లేని సమాజం, ఉద్యోగ ఉపాధి కల్పన, నైపుణ్యం మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత ఫార్మర్ అగ్రిటెక్, అంతర్జాతీయ స్థాయి లాజిస్టిక్స్, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్ అనే ఈ 10 సూత్రాలతో విజన్ సాకారం చేద్దామని చంద్రబాబు ఆకాంక్షించారు. లక్ష్యాలకు తగ్గ కార్యాచరణలో భాగంగా ప్రతి నియోజకవర్గాన్ని ఒక అభివృద్ధి యూనిట్‌గా తీసుకుని విజన్ యాక్షన్ ప్లాన్‌లు రూపొందించామన్నారు. 201419 మధ్య 13.5 శాతంగా ఉన్న రాష్ట్ర వృద్ధి రేటు, 201924 మధ్య 10.3 శాతానికి పడిపోయిందని విమర్శించారు. అన్ని వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టడంతో వృద్ధి రేటు 11.3 శాతానికి పెరిగిందని సీఎం చంద్రబాబు తెలిపారు.

**రాష్ట్రంలో అర్హులందరికి 2029 నాటికి అందరికీ ఇళ్లు**

నవ్యాంధ్ర యువ ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలన్నారు. యువత కలలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టంచేశారు. ప్రభుత్వం సృష్టించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని అద్భుతాలు సృష్టించాలని సూచించారు. సమాజంలోని చివరి వ్యక్తికి కూడా సాయం అందేలా ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా పనిచేస్తున్నామన్నారు. ఎన్నికల హామీలో చెప్పని వాటిని కూడా అమలు చేస్తున్నామని సిఎం వెల్లడించారు. తల్లికివందనం సాయాన్ని ఖర్చులా చూడకుండా పిల్లల భవిష్యత్‌పై పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు. బిసిలకు తమ ప్రభుత్వం ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని తెలిపారు. దశాబ్దాలుగా ఎస్సీలు కోరుకున్న వర్గీకరణను అమలు చేశామన్నారు. 2029 నాటికి అందరికీ ఇళ్లు నిర్మించాలనేది తమ లక్ష్యమని స్పష్టంచేశారు. ప్రభుత్వ భూముల్లో ఎన్నో యేళ్లుగా నివసిస్తున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు అందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు.

**శాంతిభద్రతలతోనే అభివృద్ధి:**

అభివృద్ధి కావాలంటే శాంతియుత వాతావరణం ఉండాలి అన్నారు. పెట్టుబడులు రావాలంటే భద్రత కావాలి. ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే చట్టం తన పని తాను చేయాలి. అందుకే పోలీసులకు ప్రజా భద్రతలో పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం అన్నారు. విజిబుల్ పోలీసింగ్....ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానం అనుసరిస్తున్నాం. పోలీసు శాఖలో టెక్నాలజీ... డ్రోన్లు.. విస్తృతంగా వినియోగిస్తున్నాం. వీటి ఫలితాలు కనిపిస్తున్నాయి అన్నారు. నేరస్తులను వేగంగా గుర్తించడంతో పాటు, అంతే వేగంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నాం. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా ఉంటాం. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే. అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నాం. ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాం. పోలీసుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యం ఇచ్చాం. వారికి రూ. 427 కోట్ల బకాయిలు చెల్లించాం అన్నారు.

**స్వాతంత్రం నుంచి స్వర్ణాంధ్ర వరకు**

స్వాతంత్రం మనకు హక్కులు ఇచ్చిందని సిఎం అన్నారు. స్వర్ణాంధ్ర మనకు, మన పిల్లలకు బంగారు భవిష్యత్ ఇస్తుంది. స్వాతంత్రం మనకు అవకాశాలు ఇచ్చింది. స్వర్ణాంధ్ర ఆ అవకాశాలను ఆర్థిక శక్తిగా మారుస్తుంది. స్వాతంత్రం మనల్ని ఐక్యం చేసింది...స్వర్ణాంధ్ర మనల్ని దేశంలో నెంబర్ వన్ శక్తిగా నిలబెడుతుంది. 2024లో రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించాం. 2047 నాటికి అంతా గర్వించే స్వర్ణాంధ్రను నిర్మిద్దాం. ఇది కేవలం ప్రభుత్వ లక్ష్యం కాదు. ఇది ఐదున్నర కోట్ల ఆంధ్రుల సంకల్పం కావాలని పిలుపునిస్తున్నాను. ఇది మన పిల్లల భవిష్యత్ కోసం మన బాధ్యత. ఇది మన తరానికి వచ్చిన చారిత్రక అవకాశం. విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులు వేశాం. ఇక వికాసం నుంచి వైభవం వైపు ప్రయాణిద్దాం. సంక్షోభం నుంచి స్థిరత్వానికి వచ్చాం స్థిరత్వం నుంచి స్వర్ణాంధ్ర వైపు సాగుదాం..ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు ఆత్మవిశ్వాసంతో... అంకితభావంతో ప్రతి రోజూ పనిచేద్దాం అన్నారు.. మన సంకల్పం ఒక్కటే...భారత్ ప్రపంచంలో నంబర్‌వన్ కావాలి. ప్రపంచంలో తెలుగుజాతి నెంబర్ వన్‌గా నిలవాలి వికసిత్ భారత్‌ను నిర్మిద్దాం! స్వర్ణాంధ్రను సాధిద్దాం అంటూ ప్రసంగం ముగించారు.

# స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న శకటాల ప్రదర్శనలో అవార్డులు

**విజయవాడ.ఆగస్టు 15.ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి,. సంక్షేమ రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న అడుగులను వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన నిర్వహించారు. భాషా, సాంస్కృతిక శాఖ, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ, రెవెన్యూ శాఖ, అటవీ శాఖ, పర్యాటక శాఖ, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఇంధన శాఖ, రవాణా శాఖ, ఎపిఎస్ఆర్టీసీ, మహిళలు, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ, ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ, జల వనరుల శాఖ, పాఠశాల విద్యా శాఖ, సమగ్ర శిక్ష, ఉన్నత విద్యా శాఖ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, చేనేత, జౌళి శాఖ, ఎపిసిఆర్‌డిఎ, అమరావతి, గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలు, పరిశ్రమల శాఖ, ప్రణాళిక శాఖ, దేవాదాయ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, గనులు, భూగర్భ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ వంటి దాదాపు 25 శాఖల నుండి వచ్చిన శకటాల ప్రదర్శనలో వికసిత భారత్ నిర్మాణంలో విద్యా విప్లవం అంటూ సాగిన విద్యా సమగ్ర శిక్ష శకటానికి, ఉద్యానవన శాఖల శకటానికి సంయుక్తంగా ప్రథమ బహుమతి లభించింది. ద్వితీయ బహుమతిగా నేతన్నల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్న చేనేత, జౌళి శాఖకు లభించింది. అడవులను రక్షించండి, వన్య ప్రాణులను కాపాడండి అంటూ హరితాంధ్ర లక్ష్యంగా చేసుకుని సాగిన అటవీ శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ శాఖలు, పోలీసు, భద్రతా బలగాలు ప్రదర్శించిన క్రమశిక్షణ, ప్రతిభ, రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించే శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. విజేతలుగా నిలిచిన బృందాలను అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. అయితే, ఈ కార్యక్రమం అనంతరం శకటాలను రాజధాని ప్రాంత గ్రామాల్లో ప్రదర్శించారు. శనివారం మధ్యాహ్నం నుంచి మల్కాపురం, వెలగపూడి, మందడం, వెంకటపాలెం, ఉండవల్లి, పెనుమాక, కృష్ణాయ పాలెం గ్రామాల్లోని ప్రధాన రహదారుల మీదుగా శకటాల ప్రదర్శన కొనసాగింది. రంగురంగుల అలంకరణలతో రూపొందించిన శకటాలు గ్రామాల మీదుగా సాగడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు. వీటి ద్వారా ఆయా ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను శకటాలపై ప్రదర్శించిన తీరు పలు గ్రామస్థులను ఆకట్టుకుంది. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా శకటాల ప్రదర్శన సాగడంతో ప్రజలకు సమాచారం చేరువైనట్లయింది. వీటిని తిలకించేందుకు రాజధాని గ్రామాల ప్రధాన రహదారులపైకి పెద్ద సంఖ్యలో ప్రజలు పోటెత్తారు. కాగా, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం నిర్వహించిన ఈ శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# 'స్త్రీశక్తి'కి నీరాజనం

>> మహిళల యోగక్షేమాలు, కుటుంబ స్థితిగతులను ఆయన ఆరా తీశారు. అనంతరం వారితో కలిసి హైటీ (తేనేటి విందు) కార్యక్రమంలో పాల్గొని, వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళలతో సిఎం ముఖాముఖి మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం ప్రారంభించి నేటితో యేడాది అయింది... ఇప్పటి వరకు 87 కోట్ల ప్రయాణాలు జరిగాయని సిఎం అన్నారు. వివిధ ప్రాంతాలకు ఉచితంగా మహిళలు వెళ్లే వెసులుబాటు కల్పించాం అన్నారు. ఈ పథకం ద్వారా మహిళల డబ్బులను ఆదా చేసుకోగలుగుతున్నారు అన్నారు. రాబోయే రోజుల్లో అందరి ఆదాయం పెరగాలి.. అందరి ఆరోగ్యం బాగుండాలి. అప్పుడే అందరూ సంతోషంగా ఉంటారుఅన్నారు. దీన్ని నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. బాగా వెనుకబడిన కుటుంబాలను ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం అన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజారోగ్యం బాగుండేందుకు తీసుకో వాల్సిన ఆహారాన్ని కూడా ప్రచారం చేస్తున్నాం. మహిళలు అంటే ఒకప్పుడు చిన్నచూపు ఉండేది.. కానీ ఇప్పుడు ఇది రివర్స్ అయింది అన్నారు. మహిళలే ఎక్కువగా సంపాదించే పరిస్థితివచ్చింది అన్నారు. సంజీవని వంటి పథకాలతో ప్రజారోగ్యం కోసం పని చేస్తున్నాంఅన్నారు. వీటితో పాటు.. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడేలా వివిధ రకాల పథకాలను అందిస్తున్నాం అన్నారు.

**ఆర్థికంగా ప్రగతి సాధించాలి.**

పి4 పథకం ద్వారా కూడా పేద కుటుంబాలకు చేయూతనిచ్చేలా మార్గదర్శులను ముందుకు తెస్తున్నాం అన్నారు. నేనుఅనే సంకల్పం తీసుకుని ప్రతి ఒక్కరూ పని చేయాలి అన్నారు. డ్వాక్రాసంఘాలను తెచ్చాను.. ప్రోత్సహించాను. అన్నారు. రూ. 25వేలకోట్లు డ్వాక్రా సంఘాలద్వారా పొదుపు సొమ్ము బ్యాంకుల్లో ఉంది. అన్నారు. తీసుకున్న బ్యాంక్ రుణాలను తిరిగి చెల్లింపులు జరుపుతారు అన్నారు. కొన్ని పెద్ద కంపెనీలు కూడా రుణాలను ఎగవేస్తున్నాయి.. డ్వాక్రా మహిళలు మాత్రం తీసుకున్న రుణాలను ఠంచనుగా చెల్లింపులు జరిపారు అన్నారు. గంజాయి నిర్మూలనకు, అవగాహన పెంచేందుకు మహిళలు చొరవ తీసుకోవాలి. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని మహిళలు ఓ కంట కనిపెడుతూ ఉండాలి అన్నారు.

**రూ.3,095 కోట్ల సబ్సిడీ 87 కోట్ల ప్రయాణాలు**

ఈ పథకం ద్వారా గడిచిన యేడాది కాలంలో మహిళలు రికార్డు స్థాయిలో 87 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారని సిఎం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు సగటున 24లక్షలమంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం రోజుకు రూ. 8.53 కోట్ల సబ్సిడీ భరిస్తోందని తెలిపారు. యేడాదికాలంలో మొత్తం రూ. 3,095కోట్లు ప్రభుత్వం వెచ్చించిందని వివరించారు. ఆర్టీసీలోని మొత్తం 9,978 బస్సులకు గాను, 7,631 బస్సుల్లో ఈ పథకం విజయవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు. మొత్తం ఆర్టీసీలోని 76 శాతం బస్సుల్లో స్త్రీ శక్తి పథకం అమలు అవుతోందని సిఎం తెలిపారు.

**హర్షం వ్యక్తం చేసిన మహిళలు**

మహిళలతో మాట్లాడుతూ.. వారి కుటుంబ వివరాలు.. ఆర్థిక స్థితిగతులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురిచేసి ఓట్లేయించుకునే వారిని నమ్మొద్దన్న సిఎం చంద్రబాబు హితవు చెప్పారు..ఎన్నికల్లో ప్రలోభాలకు గురి కాకూడదని మహిళలు ప్రచారం చేయాలన్నారు..రాబోయే 10 యేళ్లలో ఏయే లక్ష్యాలను నిర్దేశించుకున్నారంటూ సిఎం ప్రశ్నలు....కోటి రూపాయల పెట్టుబడితో తన డ్వాక్రా సంఘం నుంచి వ్యాపారం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపిన కడప జిల్లా ముస్లిం మహిళ. .ఏఐ రంగంలో నైపుణ్యం సాధించడం ద్వారా తాను ఎంచుకున్న సాఫ్ట్ వేర్ రంగంలో టాప్ పొజిషనులోకి వెళ్లాలని వివరించిన విశాఖకు చెందిన ఓ ఉద్యోగిని...స్త్రీ శక్తి ద్వారా సుమారు రూ. 3 వేలు ఆదా చేసుకోగలుగుతున్నా మని తెలిపిన యువతి.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో మహిళలే ఎక్కువగా సంపాదిస్తున్నారని... తాము కూడా మరికొందరికి ఉపాధి చూపగలుగుతున్నా మన్న పలువురు మహిళలు.. అమరావతి నిర్మాణాలను చూడాలని ఉందని కోరిన మహిళలు.. రాజధానిలో మహిళల పర్యటనకు ఏర్పాటు చేయాలని అధికారులకు సిఎం ఆదేశించారు.

## బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఎపి పర్యటన ఖరారు

**విజయవాడ, ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** బిజెపిప జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఎపి పర్యటన ఖరారు. ఆగస్టు 17 నుంచి 21 వరకు 5 రోజుల పాటు ఎపిలో పర్యటించనున్న నితిన్ నబీన్ ఆగస్టు 17 సాయంత్రం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోనున్నారు. విశాఖలో నితిన్ నబీన్‌కు బిజెపి నేతలు, కార్యకర్తల ఘన స్వాగతంపలుకుతారు. ఆగస్టు 18 ఉదయం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దర్శనం చేసుకుంటారు. అనంతరం విశాఖలో జిల్లా అధ్యక్షులు, ఇన్‌చార్జీలు, రాష్ట్ర పదాధికారులతో సమావేశం అవుతారు.

# వికసిత్ భారత్‌కు 'సప్తధార'

>> నని ప్రధాని మోడీ తెలిపారు. సంకల్పం, కలలు ఉన్నతంగా ఉంటే సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. ఇవాళ ప్రపంచమంతా భారత్‌వైపు చూస్తోందన్నారు. శౌచాలయాలు 4 రెట్ల వేగంతో నిర్మించామని, పేదలకు ఇళ్లు 3 రెట్ల వేగంతో నిర్మించామని తెలిపారు. దేశవ్యాప్తంగా మెట్రోరైళ్ల సదుపాయాలు పెరిగాయని, ఆత్మనిర్భర భారత్ సాధనే మన లక్ష్యమని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఆత్మ విశ్వాసం పెంచుకోవడంతోపాటు స్వయం సమృద్ధి సాధించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. వోకల్ ఫర్ లోకల్ నినాదంతో ముందుకెళ్తున్నామని అన్నారు. పలు ప్రాంతాల్లో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి విపత్తుల వల్ల ప్రభావితమైన కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలుస్తుందని అన్నారు.

**డిజిటల్ యుగంలో పెరిగిన చిప్ ప్రాముఖ్యం....**

డిజిటల్ ప్రపంచంలో ఎలక్ట్రానిక్ వస్తువుల్లో చిప్ ప్రాముఖ్యత పెరిగిందని వివరించారు. సెమీకండక్టర్ల రంగంలో స్వావలంబన దిశగా కీలక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మూడు ప్రధాన సెమీకండక్టర్ ప్లాంట్లు కార్యకలాపాలు చేపట్టాయని గుర్తు చేశారు. ఏడెనిమిదేళ్లలో దాదాపు 8 సెమీకండక్టర్ ప్లాంట్లు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ప్రధాని మోడీ తెలిపారు. 200 గిగావాట్ల అణు ఇంధనం ఉత్పత్తి మన లక్ష్యమన్నారు. ఐదు అణు రియాక్టర్ల ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దేశంలోని 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ అందిస్తుమ్నుని చెప్పారు. 1.75 కోట్ల ఇళ్లకు పైప్ లైన్ ద్వారా వంట గ్యాస్ అందిస్తున్నామని వివరించారు. ఇంధన భద్రత సాధించడం దేశ తక్షణ అవసరం అని నొక్కి చెప్పారు. దేశాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరంకాదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. 12 యేళ్లలో అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటకు వచ్చారని గుర్తు చేశారు. రైల్వే కోచ్, మొబైల్ ఫోన్ల తయారీ పెరిగిందని వివరించారు. డిజిటల్ లావాదేవీలు 100 రెట్లు పెరిగాయని గుర్తు చేశారు. రైల్వే విద్యుదీకరణను 30 నుంచి వందశాతానికి పెంచామన్నారు. తొలి హైడ్రోజన్ రైలును కూడా ప్రారంభించామని వివరించారు. అనేక చట్టాలను మార్చామన్నారు.

**కరోనాతర్వాత యుద్ధాలు ముంచేసాయి..**

కరోనా మహమ్మారి ప్రపంచాన్నే ముంచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా నుంచి బయటపడగానే యుద్ధాలు ముంచేశాయని పేర్కొన్నారు. ముందు ఉక్రెయిన్ యుద్ధం ఇప్పుడు ఇరాన్ యుద్ధం అని వివరించారు. యుద్ధాలు వస్తే ఇంధనం, ఎరువులు దొరకవని కొందరు భయపెట్టారని ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలకు లోటు రానివ్వలేదని చెప్పారు. సంక్షోభం వస్తుందని ముందే ఊహించి ముందస్తు ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు. యూరియా, డిఎపి ధరలు పెరిగినా ఇక్కడ సబ్సిడీకి ఇస్తున్నామని పేర్కొన్నారు. భారత్‌లో స్థిరమైన ప్రభుత్వం ఉందని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. 2014 తర్వాత 40 దేశాలతో ట్రేడ్ అగ్రిమెంట్‌లు చేశామని గుర్తు చేశారు. మన టెక్స్‌టైల్, ఫార్మా, మత్స్య సంపద మనల్ని రక్షిస్తోందని చెప్పారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నారు. భారత్ నుంచి రక్షణ రంగ ఎగుమతులు పెరగాలని ఆకాంక్షించారు. గత 12 యేళ్లలో రక్షణ రంగ ఉత్పత్తి 4 రెట్లు పెరిగిందన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తి 5 రెట్లు పెరిగిందని చెప్పారు. ఎలక్ట్రానిక్స్ తయారీ 7 రెట్లు, మొబైల్ ఫోన్ల ఉత్పత్తి 33 రెట్లు పెరిగిందని వివరించారు. భారత్ 6జీ టెక్నాలజీని ప్రపంచమంతా తీసుకెళ్లాలని తెలిపారు. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో భారత్ నుంచి 50 సంస్థలు ఉండాలని ప్రధాని మోడీ ఆకాంక్షించారు.

**నక్సలిజాన్ని అంతంచేసాం...**

దేశంలో నక్సలిజాన్ని అంతమొందించామన్నారు. నక్సలిజం, మావోయిజం ఎంతోమంది యువకులను బలి తీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో ఎంతమంది సైనికులు చనిపోయారో నక్సలిజంతో అంతమంది పోలీసులు చనిపోయారని పేర్కొన్నారు. నక్సలిజం భావజాలం ఉన్నవారిని కట్టడి చేయాల్సి ఉందన్నారు. కానీ దేశంలో చాలామంది మావోవాదులు ఉన్నారని చెప్పారు. వారి మనసుల్లో మావోయిజం, నక్సలిజం ఇంకా ఉందని తెలిపారు. అలాంటి వారిని కనిపెట్టి నిర్మూలించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు.

మహిళా రిజర్వేషన్ల అమలుకు అన్ని పార్టీలు కలిసి రావాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ల కోటా అందాల్సి ఉందన్నారు. మహిళా బిల్లుకు సహకరించి ఆ ఘనత మీరే తీసుకోవాలని ప్రతిపక్షాలకు ఆయన స్పష్టం చేశారు. దేశాభివృద్ధిలో జనగణన ఎంతో కీలకమని పేర్కొన్నారు. పథకాల రూపకల్పనకు జనగణన సమాచారం కీలకమని అభివర్ణించారు. జనగణనకు యువత సహకరించాల్సి ఉందన్నారు. జనగణన నమోదులో తప్పులు లేకుండా చూడాలని అందుకోసం యువతకు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ అందిస్తామని ప్రధాని మోడీ వివరించారు.

# ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని..

>> గుర్తొచ్చాయి. ఇండిపెండెన్స్ డే వస్తుంది అనగానే స్కూల్‌లో హడావుడి ఉండేది. ఫ్రెండ్స్ అంతా కలిసి క్లాస్ రూమ్స్, స్కూల్‌ని డెకరేట్ చేసేవాళ్లం. స్కూల్‌లో పెట్టే కాంపిటీషన్స్ కోసం స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర గురించి స్టడీ చేసేవాళ్లం. ఫైనల్‌గా ఎవరైనా గెస్ట్ వచ్చి జెండా ఎగరేసినప్పుడు గూస్ బంప్స్ వచ్చేవి. జనగణమనఅంటూ జాతీయగీతం పాడుతూ.. జాతీయజెండా ఎగరడంచూసినప్పుడు చాలా గర్వంగా ఉంటుంది. మన ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపైనే కాదు.. ఈ రోజు ప్రతి భారతీయుడి గుండెల్లో జాతీయ జెండా ఎగురుతుంది అన్నారు.

**యువతలో నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తున్నాం..**

ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత నాకు ఇస్తే.. దేశ తలరాతను మారుస్తానని స్వామి వివేకానంద అన్నారు. ఇప్పుడు నేను అదే ఫాలో అవుతున్నా. నాలుగేళ్లు ఇంజనీరింగ్ చేస్తే ఉద్యోగం రాదు. నాలుగు నెలలు అమీర్ పేటలో కోచింగ్ తీసుకుంటే ఉద్యోగం వస్తుంది. అదే స్కిల్ గ్యాప్. అందుకే నేను పరిశ్రమలు కాలేజీలను అనుసంధానిస్తున్నాం. పరిశ్రమలు మన ఐటిఐలను అడాప్ట్ చేసుకుని వాళ్లకు కావాల్సిన నైపుణ్యాలను నేర్పిస్తారు. ఉద్యోగాలు వెంటనే వస్తాయి. అలానే ఉన్నత విద్యను కూడా ప్రక్షాళన చేస్తున్నాం. కరిక్యులమ్ మార్చాం. ఇన్నేళ్లుగా లేని ప్రొఫెసర్ రిక్రూట్ మెంట్ చేస్తున్నామని తెలిపారు.

**అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం..**

ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం. పెన్షన్, తల్లికి వందనం, దీపం పథకం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, చేనేతలకు ఉచిత విద్యుత్, మత్స్యకార భరోసా అందిస్తున్నాం. అన్నా క్యాంటీన్లు ఏర్పాటుచేశాం. మెగా డీఎస్సీ ద్వారా 16వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. 6వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశాం. పదివేల పోస్టులతో జాబ్ కేలండర్ విడుదల చేశాం. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. ప్రతి వంద రూపాయల పెట్టుబడుల్లో ఎపికి రూ. 25 వస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనేది నా ఆశయం అన్నారు.




శనివారం విజయవాడలో స్వాతంత్ర్య ఏడుకల్లో భాగంగా జెండా ఎగురవేస్తున్న మంత్రి లోకేష్

## వారం - వర్జ్యం

16-08-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణం మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, శుక్లపక్షం, ఆశ్లేషకార్తె
చవితి సా.4.58 న.హస్త రా.3.52
వ.మ.12.00-మ.1.37
దు.సా.4.46-సా.5.37
రాహు సా.4.30-సా.6.00
శుభ లేదు.

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృషభం :** ఇంటిలో తల్లి ఆరోగ్యం కొంత కలవర పెడుతుంది. గృహనిర్మాణ యత్నాలు ఫలించవు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**మిథునం :** శాస్త్ర, సాంకేతిక విషయాల యందు ఆసక్తి చూపుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం :** పట్టుదలతో ముందుకు సాగి పనులు పూర్తి చేస్తారు. చర్చాగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. విందు వినోదాలు.

**సింహం :** పారిశ్రామిక, రాజకీయ రంగాల వారు అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. మిత్రుల కలయిక.

**కన్య :** ఆస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**తుల :** దూర ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఇంటా బయటా అనుకూలం.

**వృశ్చికం :** సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పరచుకుంటారు. వస్తు కొనుగోలు. స్వల్ప ధనలాభం పొందుతారు.

**ధనుస్సు :** సన్నిహితుల సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి. వస్త్ర లాభం.

**మకరం :** భూ సంబంధిత వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం :** సోదరుల నుండి స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు. మిత్రుల కలయిక.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్ పట్ల మెలకువ అవసరం.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# డి.సిఎం పవన్‌కు అస్వస్థత

## ఎట్ హోమ్ కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన వైనం

## ఫిజియో థెరపీ కోసం కేరళకు వెళ్లే అవకాశం

**విజయవాడ, ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర జ్వరం కారణంగా ఈ సాయంత్రం లోక్ భవన్‌లో నిర్వహించే ఎట్ హోమ్ కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్నట్లు ఆయన కార్యాలయం వెల్లడించింది. ఈ విషయాన్ని లోక్ భవన్ అధికారులకుకూడా సమాచారం అందించారు. కాకినాడలో 80వ స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న అనంతరం పవన్ రాజమహేంద్రవరంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్‌ను ప్రారంభించారు. ఆ సమయంలో జ్వరం తీవ్రం కావడంతో కార్యక్రమాన్ని మధ్యలోనే త్వరగా ముగించారు. అక్కడ వైద్యులు ఉపముఖ్యమంత్రిని పరీక్షించారు. కొంత ఉపశమనం కలిగిన అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్తారు. ఇటీవల పవన్ కుడి భుజానికి శస్త్ర చికిత్స జరిగిన సంగతి విదితమే. శస్త్ర చికిత్స అనంతరం ఫిజియో థెరపీ గురించీ వైద్యులను కలవనున్నారు. కాకినాడలో జరిగిన కార్యక్రమాల్లో పవన్ పాల్గొన్నప్పుడు కొంత అసౌకర్యంగా కనిపించారు. జాతీయ పతాకానికి సెల్యూట్ చేసిన తర్వాత అలాగే వాహనంలో అభివాదం చేసిన తర్వాత కూడా భుజాన్ని చేతితో నొక్కుకున్నారు. ఆయనకు జ్వరంకూడా ఉన్నట్లు కార్యాలయవర్గాలు వెల్లడించాయి. పవన్ ఫిజిథేరపిలో భాగంగా వచ్చేవారంలో కేరళవెళ్లే అవకాశాలున్నాయి. ఇటీవలే ఆయన భుజానికి శస్త్రచికిత్స అనంతరం వేసిన కట్టుతీసారు. ఆ తరువాత కొన్ని ఇబ్బందులు పడుతున్నారు. దాంతో ఆయన కేరళకు వెళ్లే అవకాశం ఉంది.

# అత్యంత ఎత్తయిన ఇయు పర్వతం అధిరోహించిన ఏలూరు ఎస్ఐ



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎపికి చెందిన ఓ పోలీస్ అధికారి వినూత్న రీతిలో జరుపుకున్నారు. రాష్ట్రంలోని ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు యూరప్‌లోనే అత్యంత ఎత్తైన మౌంట్ ఎల్బ్రస్ పర్వతాన్ని అధిరోహించి, అక్కడ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. రష్యాలో ఉన్న 5,642 మీటర్ల ఎత్తైన ఈ శిఖరంపైకి ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో (భారత కాలమానం ప్రకారం) ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 100 మీటర్ల పొడవైన భారీ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించి తన దేశభక్తిని చాటుకున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన తోటి పోలీసు సిబ్బందికి తన ఈ ఘనతను అంకితం ఇస్తున్నట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. పర్వతారోహణపై ఆసక్తి ఉన్న ఆయన, ఈ యాత్ర కోసం కఠినమైన శారీరక, మానసిక శిక్షణ పొందారు. గతంలో కూడా ఆయనకు పలు శిఖరాలను అధిరోహించిన అనుభవం ఉంది. మౌంట్ ఎల్బ్రస్‌ను విజయవంతంగా అధిరోహించిన ఆయన, తన తదుపరి లక్ష్యం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడమేనని ప్రకటించారు.

16-8Pg3exHMNWJQE.qxd:16-8Pg3exHMNWJQE.qxd 1/1/02 7:01 AM Page 1





శనివారం జాతీయ పతాకానికి అభివాదం చేస్తున్న శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు

# దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే

## శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు

**విజయవాడ, ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. శాసనమండలి చైర్మన్ క్రొయ్యే మోషేన్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం ఎస్పీఎఫ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛను, ప్రజాస్వామ్య హక్కులను అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. భారతదేశ భవిష్యత్తు యువత శక్తి, ప్రతిభ, నైపుణ్యాలపై ఆధారపడి ఉందని చైర్మన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరించిన పద్మలత

**విజయవాడ.ఆగస్టు 15.ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ఎస్సీ పీసీఆర్ సభ్యురాలు కేజీ పద్మలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ వేడుకలలో ఏపీఎస్సీ పీసీఆర్ సభ్యులు చల్లా మధుసూదన రావు, కమిషన్ సిబ్బంది మల్లీశ్వరి, పెద్దిరెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

# 'స్వర్ణ శ్రీకాకుళం' అందరి ధ్యేయం కావాలి

### సంక్షేమానికి స్వర్ణయుగం.. శ్రీకాకుళం అభివృద్ధికి మహా ప్రణాళిక

### రైతు సంక్షేమం.. సాగునీటికి పెద్దపీట..

### మౌలిక వసతులకు భారీగా నిధులు: మంత్రి అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, ఆగస్టు 15 ప్రభాతవార్త :** సుపరిపాలనతో రాష్ట్రంలో సంక్షేమానికి స్వర్ణయుగాన్ని తీసుకురావడంతో పాటు శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతు సంక్షేమం, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, రహదారులు, పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 2047 నాటికి స్వర్ణ ఆంధ్ర-స్వర్ణ శ్రీకాకుళం లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి



శనివారం స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు

అచ్చెన్నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజల నుద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధులు కన్న కలల భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.1.49 లక్షల కోట్లను సంక్షేమ కార్యక్రమాలకు వెచ్చించామని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛను మొత్తాన్ని రూ.4 వేలకు పెంచి జిల్లాలో 3,04,352 మంది పింఛనుదారులకు ప్రతి నెలా రూ.129.99 కోట్లు అందిస్తున్నామని మంత్రి వివరించారు. తల్లికి వందనం పథకం ద్వారా జిల్లాలో 2,54,456 మంది పిల్లలకు రూ.15 వేల చొప్పున రూ.381.684 కోట్లు వారి తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. బడిబయట ఉన్న 8,654 మంది పిల్లలను పాఠశాలల్లో చేర్పించామని వివరించారు. ఖరీఫ్ 2026లో ఇప్పటివరకు 1,35,059 హెక్టార్లలో పంటలు సాగయ్యాయని వివరించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ సమ్మాన్ పథకం కింద 2026లో తొలి విడతగా 2,79,100 మంది రైతులకు రూ.183.61 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని మంత్రి తెలిపారు. నారాయణపురం, మడ్డువలస జలాశయాల ద్వారా 44,160 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని చెప్పారు. వంశధార ఎడమ ప్రధాన కాలువ ద్వారా 1,48,230 ఎకరాలకు, కుడి ప్రధాన కాలువ ద్వారా 63,134 ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నేరడి బ్యారేజీ నిర్మాణానికి రూ.641.10 కోట్లతో పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేశామని చెప్పారు.పంచాయతీరాజ్ శాఖ ద్వారా రెండు సంవత్సరాల్లో రూ.240 కోట్లతో 551 కిలోమీటర్ల పొడవున 3,300 సీసీ రహదారులు పూర్తి చేశామని మంత్రి తెలిపారు. మరో రూ.107 కోట్లతో 104 కిలోమీటర్ల మేర 39 బీటీ రహదారులు పూర్తయ్యాయని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చే మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పనులను వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు.

మత్స్యకార సేవలో పథకం కింద 2026-27లో వేట నిషేధ భృతిగా 16,738 మంది మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున రూ.32.38 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని వివరించారు. 2047 నాటికి శ్రీకాకుళం జిల్లాను పేదరిక రహితంగా, స్వయం సమృద్ధిగా, సాంకేతికత ఆధారితంగా, పెట్టుబడులకు అనుకూలంగా, ఉపాధి అవకాశాలతో కళకళలాడే జిల్లాగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ హరి ఓం పాండియా, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నియంత్రణకు మరిన్ని విద్యుత్ బస్సులు

### దాతల భాగస్వామ్యంతో పలు ప్రాజెక్టులు

### విజయవంతం: టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలక్షేత్రంలో పెరుగుతున్న వాహన కాలుష్యాన్ని నియంత్రించేందుకు విద్యుత్ బస్సులను పెద్దఎత్తున ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వెల్లడించారు. దేశవిదేశాల నుండి ఇష్టదైవమ్ శ్రీవారి దర్శనార్థం ప్రస్తుతం తిరుమలకు 10 వేల నుండి 14 వేల వరకు వాహనాలు వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణ అత్యంత అవసరమన్నారు. దాతల సహకారంతో మరో 37 విద్యుత్ బస్సులను భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. రానున్న బ్రహ్మోత్సవాలకు సుమారు 25 విద్యుత్ బస్సులు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. గత ఐదు నెలల్లో లగేజ్ కౌంటర్ల ద్వారా సుమారు 2.6 కోట్ల బ్యాగులను సమర్థవంతంగా డిపాజిట్ డెలివరీ చేసినట్లు అదనపు



ఇఒ తెలిపారు. టిటిడి సాధిస్తున్న విజయాలు ఏ ఒక్క వ్యక్తివి కాదని, ప్రతి విభాగం, ప్రతి ఉద్యోగి, ప్రతి భాగస్వామి సమష్టి కృషి ఫలితమని అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్పష్టం చేశారు. వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం నాటికి మరిన్ని వినూత్న సంస్కరణలు, అద్భుతమైన ఫలితాలతో టిటిడిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో టిటిడిఅధికారులు, ఉద్యోగులు, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణే మా సంకల్పం

### శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తాం: టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ నలుమూలల నుండి తిరుమలకు విచ్చేసే శ్రీవారి భక్తుల సేవే టిటిడి ప్రధాన ధ్యేయమని, సనాతన ధర్మ పరిరక్షణే తమ సంకల్పమని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు ఉద్ఘాటించారు. శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తూ, విద్య, వైద్యం, ధార్మిక సేవలకు పెద్దపీట వేస్తూన్నామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శనివారం ఉదయం టిటిడి పరిపాలనా భవనంలోని పరేడ్ మైదానంలో టిటిడి చైర్మన్ బిఆర్నాయుడు, ఇఒ ముద్దాడ రవిచంద్ర,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు డాక్టర్ ఎ.శరత్, ప్రభల గోపీనాథ్‌తో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు చైర్మన్ ఉద్యోగులనుద్దేశించి వేంకటేశ్వరస్వామి దివ్య కైంకర్యాల్లో సేవలందిస్తున్న అర్చక స్వాములు, భక్తుల సేవలో తరిస్తున్న ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు, ఉద్యోగులు, భద్రతా సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు, శ్రీవారి సేవకులు, మీడియా , దేశ విదేశాల నుండితిరుమలకు విచ్చేస్తున్న భక్తకోటికి భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ప్రతి భక్తుడు శ్రీవారి దివ్యదర్శనానంతరం దివ్యానుభూతితో తిరిగి వెళ్లేలా సేవలను మరింత మెరుగుపరచడమే లక్ష్ యంగా టిటిడి బోర్డు, యంత్రాంగం పనిచేస్తోం దన్నారు. ఈ ఏడాది అధికమాసం కారణంగా సెప్టెంబరు 15 నుండి 23వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అదేవిధంగా అక్టోబరు 12 నుండి 20వ తేదీ వరకు నవరాత్రి బ్ర హ్మోత్సవాలకు విచ్చేసే ప్రతి భక్తుడు శ్రీవారి దివ్యదర్శనం, వాహనసేవలను భక్తిశ్రద్ధలతో వీక్షి ంచేలా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. లక్షలాది మంది భక్తులకు పరిశుభ్రమైన, నాణ్యమైన అన్నప్రసాదం అందించేందుకు దాతల సహకారంతో 120 కోట్లతో మరొక వంటశాలను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దాతల సహకారంతో 145 కోట్లతో అభివృద్ధి చేసిన తిరుమల ఎస్వీ మ్యూజియంలో శ్రీవారి సేవలు, ఉత్సవాలు, అరుదైన ఆభరణాల వైభవాన్ని 3డీ, 7డీ రూపంలో భక్తులకు త్వరలో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు నాయుడు తెలిపారు. కోదండరామస్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక వైభవానికి తగినట్లుగా తీర్చిదిద్దేందుకు కడపజిల్లా



తిరుమలలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో నప్రసంగిస్తున్న చైర్మన్ బి.ఆర్.నాయుడు

ఒంటిమిట్టలో విశ్రాంతి గృహాలు, యాత్రికుల సౌకర్యాలు, విద్యుత్ అలంకరణలు, భూసేకరణ తదితర అభివృద్ధి పనులను వేగంగా చేపట్టి, ఒంటిమిట్టను మరింత ప్రముఖ పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తమిళనాడులోని కోయంబత్తూరులో 19.62 ఎకరాలు, అస్సాంలోని గౌహతిలో 10.32 ఎకరాలు, తెలంగాణలోని ఖమ్మంలో 20 ఎకరాలు, కర్ణాటకలోని బెల్గాంలో 6.43 ఎకరాలు, ముంబైలోని బాంద్రా ప్రాంతంలో అదనంగా మరో 10 సెంట్లు, అదేవిధంగా బీహార్ రాష్ట్రంలో కూడా భూమిని సేకరించి శ్రీవారి ఆలయాల నిర్మాణ పనులను ముందుకు తీసుకెళుతున్నామన్నారు. గత రెండేళ్లుగా టిటిడిలోని వివిధ ట్రస్టులకు సుమారు 1,500 కోట్లకు పైగా విరాళాలు అందించిన ప్రతి దాతకు టిటిడి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. 161.40 కోట్లతో టిటిడి విద్యాసంస్థలను ప్రపంచస్థాయి విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, సదాశివరావు, నరేష్‌కుమార్, అదనపు ఇఒవెంకయ్య చౌదరి, జెఇఒలు డాక్టర్ ఎ.శరత్, పి. గోపినాథ్, సివిఎస్ఒ మురళీకృష్ణ, అదనపు సివిఎస్ఒ శివకుమార్ రెడ్డి, , సిఇ మనోహరం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిఎఫ్ఒ డి. ఫణికుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అభివాదం చేస్తున్న రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకరు రఘురామ

# ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే లక్ష్యం

## రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

**విజయవాడ, ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. శాసనసభ స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అంత కుముందు ఎస్పీఎఫ్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన స్పీకర్, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు వందేమాతరం గీతాలాపనతో కార్యక్ర మాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని స్పీకర్ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు విశిష్ట సేవలందించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు, తొలి స్వాతంత్ర్య సమరయోధుల్లో ప్రముఖుడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణరాజు, గన్నవరం శాసన సభ్యులు.ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకటరావు, శాసన సభ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్ రైల్వేడివిజన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవం

### పాల్గొన్న డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, ఎడిఆర్ఎం శివ ప్రసాద్

**గుంతకల్ రైల్వే, ఆగస్టు 15 ప్రభాత వార్త:** దక్షి ణ కోస్తా రైల్వే జోన్ గుంతకల్ డివిజన్ అత్యధిక ఆదాయాన్ని సాధించిందన్నారు. జూలై 2026లో గుంతకల్ డివిజన్ 97.57





80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రైల్వే గ్రౌండ్ నందు నిర్వహించిన వేడుకలలో గుంతకల్ డివిజనల్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా మరియు ఎడిఆర్ఎం శివప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మన దేశభక్తులు, అమరవీరులు మరియు స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించే పవిత్రమైన సందర్భమిది. అదే సమయంలో, ప్రస్తుత సంవత్సరంలో మనకు కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో మన వంతు కృషిని సమీక్షి ంచుకుని, మరింత మెరుగైన పనితీరుకు కట్టుబడి ఉండాల్సిన సందర్భం కూడా ఇదే. దేశభక్తుల పోరాటాన్ని గుర్తుచేసే ఈ జాతీయ పండుగ, మన దేశం పట్ల గర్వంగా మరియు విధేయతతో ఉండేందుకు మనలో స్ఫూర్తిని నింపుతుందన్నారు. గత ఆర్థిక సంవత్సరం 2025-26లో డివిజన్ 15.73 మిలియన్ టన్నుల ఒరిజినేటింగ్ సరుకు లోడింగ్ సాధించింది. ఇది గుంతకల్ డివిజన్ చరిత్రలోనే అత్యధిక సరుకు లోడింగ్ నిర్వహించింది. డివిజన్ ..2,426 కోట్ల పంక్చువాలిటీతో దక్షిణ కోస్తా రైల్వేలో మొదటి స్థానాన్ని సాధించింది.జూలై 2026లో 3 సందర్భాల్లోఆగస్టు 2026లో 4 సందర్భాల్లో కోచింగ్ రైళ్లకు 100 పంక్చువాలిటీ సాధించి, భారతీయ రైల్వేల్లో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. బెస్ట్ ఎలక్ట్రిక్ షెడ్ మైంటైనడ్ బై డీజిల్ షెడ్ స్టాఫ్ " విభాగంలో 2వ అత్యుత్తమ పనితీరు కనబరిచిన షెడ్‌గా అవార్డు సాధించిందన్నారు. బెస్ట్ డీజిల్ షెడ్ హోమింగ్ ఎలక్ట్రికల్ లోకోస్ "గా రైల్వే బోర్డు షీల్డ్‌ను అందుకుందన్నారు. గుంతకల్ డివిజన్ మీదుగా మొత్తం 15 జతల కొత్త రైళ్లు ప్రవేశపెట్టబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం /రామకృష్ణ, సౌత్ కోస్ట్ రైల్వే ఉమేన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు మమతా గుప్తా, బ్రాంచ్ అధికారులు, సహోద్యోగి అధికారులు, ట్రేడ్ యూనియన్లు మరియు అసోసియేషన్ల ప్రతి నిధులు, రైల్వే పరివార్ సభ్యులు, చిన్నారులు, ప్రజలు పాల్గొన్నారు.





# రెపరెప లాడిన 'తిరంగా జెండా'

### సైకిల్ ర్యాలీ నిర్వహించిన ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం శనివారం ఆలయాలు, మసీదుల వద్ద మువ్వన్నెల జెండా రెప రెపలాడింది. అలాగే పుణ్యక్షేత్రంలో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌సారథ్యంలో సారథ్యంలో మోటార్‌సైకిల్ ర్యాలి కార్యకర్తలతో కలసి నిర్వహించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా మసీదుల వద్ద జమియతుల్ ఉలమ నాయకుడు ముఫ్తీనయిం సాహెబ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ మేరకు పట్టణంలోని 15 మసీదుల వద్ద జాతీయ జెండా రెప రెప లాడింది.వాయులింగేశ్వరుని పరిపాలనా భవనాల వద్ద ఇఒ బికె వెంకటేశులు ముఖ్యఅతిథిగా పాల్గొనగా జాతీయ జెండాను ఎగురవేసి వందన స్వీకారం చేసారు.ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి పూజలతో కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. కాగా శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి సారథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి హాజరై పలు శాఖల్లో సేవలందించిన వారికి ప్రసంసా పత్రాలను అందించారు. అలాగే రెండేళ్ళలో శ్రీకాళహస్తి నియోజకవర్గం సాధించిన ప్రగతిని వివరించారు.ఈ కార్యక్రమాల్లో ఆయనతో పాటు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడుకోలా ఆనంద్ కుమార్,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్,మార్కెటింగ్ కమిటి చచైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ కెవి కృష్ణారెడ్డి సారథ్యంలో స్వాతంత్రదినోత్సవ వేడుకలను నిర్వహించారు.

# రూ.1,226కోట్లతో తిరుపతి వన్ ప్రాజెక్టు

### స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో మంత్రి ఆనం

**తిరుపతి,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతిజిల్లాను ఆలయాలు బీచ్, రిసార్ట్ టూరిజం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.తిరుపతికి సమీపంలోని దామినేడు వద్ద 1,226 కోట్ల రూపాయలతో "తిరుపతి వన్ "ప్రాజెక్టుకు 21 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. అలిపిరి, వడమాలపేట మండలం ఎస్వీపురం ప్రాంతాల్లో 440 కోట్లతో ఫైవ్‌స్టార్ లగ్జరీ రిసార్ట్ ఏర్పాటుకు 33 ఎకరాల భూమిని కేటాయించామని చెప్పారు. ఏఐ ఆధారిత సాంస్కృతిక, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తిరుపతిని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. తిరుపతి జిల్లాలో చంద్రగిరి నియోజకవర్గం రాయలచెరువు వద్ద వాటర్ ఏరోడ్రోమ్, సీప్లేన్ సేవలకు చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. 80వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా శనివారం ఉద యం తిరుపతి జిల్లా కేంద్రంలోని ఎంఆర్‌పల్లి ఏఆర్ పోలీస్‌మైదానంలో జరిగిన జాతీయజెండా వేడుకల్లో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. తిరుపతి జిల్లాలోని 36 మండలాల్లో 1,023 ఆలయాలు ఉండగా, క్యూ లైన్ నిర్వహణ, ఆర్‌టిజిఎస్, వాట్సాప్, "మనమిత్ర యాప్ ద్వారా పారదర్శక సేవలు అందిస్తున్నామన్నారు. టిటిడి ఆలయాల విషయంలో రాష్ట్రంలోని 111 ఆలయాల్లో అన్నప్రసాదం, 65 ఆలయాల్లో నిత్యాన్నదానం నిర్వహిస్తూ ప్రతిరోజూ సుమారు 50 వేల మంది భక్తులకు సేవలందిస్తున్నట్లు చెప్పారు. ఏడాదికి సుమారు 158 కోట్లను ఖర్చు చేస్తున్నామన్నారు. 5 వేల భజన మందిరాల నిర్మాణానికి 750 కోట్లు, 1,670 మందిరాలకు 570 కోట్లు రూపాయలు మంజూరు చేశామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు శాఖలో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ఉత్కృష్ట, అతి ఉత్కృష్ట సేవా పతకాలను, జిల్లా అధికారులకు అవార్డులను మంత్రి రామనారాయణరెడ్డి అందజేశారు. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన 165 మంది సిబ్బందికి అవార్డులు ప్రదానం చేశారు. శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల్లో





ప్రతిభ కనబరిచిన విజేతలకు, డాగ్ షో బృందానికి కూడా అవార్డులను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అందజేశారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్,జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సంయుక్త కలెక్టర్ ఆర్. గోవిందరావు, చంద్రగిరి ఎం ఎల్ ఏ పులివర్తి నాని, తుడా చైర్మన్ సి. దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మాజీ మంత్రి పరసా రత్నం, డిఆర్ఒ నరసింహులు,తిరుపతి కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్ శారదాదేవి, తిరుపతి ఆర్డిఒ రామ్మోహన్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి ఆనంకి అస్వస్థత

### వైద్యచికిత్సతో కోలుకున్న మంత్రి

**తిరుపతి,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా కేంద్రంలో శనివారం ఉదయం జరిగిన 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నరాష్ట్రమంత్రి ఆనంరామనారాయణరెడ్డి ఉన్నఫళంగా అస్వస్థతకు గురయ్యారు. ఆయన ప్రసంగిస్తూ క్రిందకు తుళ్ళి పడబోయాడు. వెనుకనే ఉన్న భద్రతసిబ్బంది, జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఆయన్ను పట్టుకుని కూర్చోబెట్టారు. వెంటనే అత్యవసరంగా ఉన్న వైద్యసిబ్బంది మంత్రికి వైద్యపరీక్షలు నిర్వహించి వైద్యం చేయడంతో కోలుకున్నారు. వెంటనే ప్రాథమిక చికిత్స అందించిన వైద్య బృందం బిపి లెవెల్స్ పడిపోయాయని వెల్లడించారు. కాసేపట్లో కోలుకున్న మంత్రి తిరిగి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన మిగిలిన ప్రసం గాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్లు చదివి వినిపించారు.

# కృష్ణానదిలో మునిగి ముగ్గురు యువకుల మృతి

**విజయవాడ,ఆగస్టు 15,ప్రభాతవార్త:** కృష్ణానదిలో తాడేపల్లి పరిధిలో ముగ్గురు కృష్ణలంకకు చెందిన యువకులు స్నానానికని వెళ్ళి మృతి చెందిన వైనంపై కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణలంక,ద్వారకానగర్,మొదటి లైనుకు చెందిన వీసం గౌతం ఇంటర్ పూర్తై సిఎ చదువుతున్నాడు. అక్కడే నివసిస్తున్న గెద్దం జాషువా ఇంటర్ పూర్తి చేసి స్క్రాప్ కొట్లోకి పనిలోకి వెళ్తున్నాడు. వీరిద్దరూ బావా బామ్మర్దులు.ఒకే ఇంటిలో నివసిస్తుంటారు. పీగుళ్ళ తేజేష్ కూడ ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఇతని తండ్రి ప్రైవేటు డాక్టర్‌గా పనిచేస్తున్నాడు. వీరందరూ ద్వారకానగర్ లోనే నివసిస్తున్నారు. వీరు ముగ్గురుతో పాటు మరో ముగ్గురు శనివారం సాయంత్రం సుమారు 4 గంటలకు పార్కుకు వెళ్తున్నామని ఇంటిలో చెప్పి కృష్ణానదికి వెళ్ళారు.కృష్ణలంక మార్వాడీ గుడి వద్ద నుండి నడుచుకుంటూ వెళ్ళి విజయవాడ వైపు నీళ్ళు లేకపోవడంతో తాడేపల్లి పాయవైపుకు వెళ్ళినట్లు సమాచారం. గౌతం,తేజేష్, కృష్ణ,ప్రేమ్, జాషువా, తేజలు కలిసి వెళ్ళారు. కృష్ణానది పాయ లోకి నలుగురు దిగారు. మరో ఇద్దరు మాత్రం బయటే వేచి ఉన్నారు. వీరిలో తేజ నదిలో నుండి బయటకు వచ్చేశాడు. ముగ్గురు మాత్రం నదిలో మునిగిపోయారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నేడు విజయవాడలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి

### రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతిని ఆదివారం కూటమి ప్రభుత్వం ఘనంగా, రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలి పారు. రాష్ట్ర స్థాయి జయంతిని విజయవాడలో నిర్వహిం చనున్నట్లు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సర్దార్ గౌతు లచ్చన్న విశేష కృషి చేసిన మహనీయుడని కొని యాడారు. స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించారన్నారు.

16-8Pg7exHMNWJQE.qxd:16-8Pg7exHMNWJQE.qxd 1/1/02 7:03 AM Page 1





## న్యాయం ఖరీదైన హక్కు కాకూడదు

### హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్

**విజయవాడ.ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయం కొందరికి మాత్రమే దక్కే, ఖరీదైన హక్కు కాకూడదని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ లిసా గిల్ అన్నారు. కుల, మత, వర్గ, లింగ, ఆర్థిక స్థాయిలతో సంబంధం లేకుండా ప్రతి పౌరుడికి సత్వరమే, సులభంగా అందే హక్కుగా ఉండాలని ఉద్ఘాటించారు. కోర్టులంటే కేవలం ఇటుకలు, రాళ్లతో కట్టిన కట్టడాలు కావని అదొక సజీవ న్యాయ దేవాలయమని స్పష్టంచేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైకోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఆమె ఎగురవేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, న్యాయవ్యవస్థలోని మార్పులను జస్టిస్ లిసా గిల్ వివరించారు. జాతీయ జెండా కేవలం గాలికి ఎగరడం లేదన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ప్రతి స్వాతంత్ర్య సమరయోధుని ఆఖరి శ్వాసతో అది సగర్వంగా ఎగురుతోందని గుర్తుచేశారు. అల్లూరి సీతారామరాజు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, టంగుటూరి ప్రకాశం పంతులు లాంటి ఎందరో మహానుభావులకు రాష్ట్రం పుట్టినిల్లని చెప్పారు.పాత కేసుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూనే, అత్యవసర కేసులను వేగంగా విచారిస్తున్నట్లు జస్టిస్ లిసా గిల్ వెల్లడించారు. సీనియర్ సిటిజన్లు, అణగారిన వర్గాల కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని చెప్పారు. అందరి సమష్టి కృషితో రాష్ట్రంలో పెండింగ్ కేసుల సంఖ్యను 2,50,363 నుంచి 2,45,438కి తగ్గించగలిగామన్నారు. కక్షి దారుల మధ్య రాజీకి లీగల్ సర్వీసెస్ అథారిటీ విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకత్వంలో ఖిమీడియేషన్ ఫర్ ది నేషన్ఖి క్యాంపెయిన్ 3.0ను ఈనెల 1న ప్రారంభించినట్లు తెలిపారు. ఏపీ హైకోర్టు కంప్యూటర్ కమిటీ ఆధ్వర్యంలో ఖిఅడ్వకేట్స్ సర్వీసెస్ పోర్టల్ఖిను ప్రారంభించినట్లు జస్టిస్ లిసా గిల్ తెలిపారు. న్యాయ వ్యవస్థ సక్రమంగా నడిచేందుకు హైకోర్టు రిజిస్ట్రీ సిబ్బంది రాత్రి 8 గంటల వరకు శ్రమిస్తున్నారని చెప్పారు. వారి నిస్వార్థ సేవలను కోర్టు అభినందించిం దన్నారు. న్యాయవాద వృత్తిలో సీనియర్లు, జూనియర్లకు మార్గదర్శనం చేయాలని జస్టిస్ లిసా గిల్ సూచించారు.

## ఏపీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

**విజయవాడ, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** గుణదలలోని ఏపీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి, డైరెక్టర్ (టెక్నికల్) ఆవుల మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ (ఫైనాన్స్) ఎస్. వెంకటేశ్వర్లు, సీజీఎంలు, జీఎంలు, ఇతర ఉన్నతాధికా రులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎండీ పి. పుల్లారెడ్డి మాట్లాడుతూ, ఏపీసీపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ రంగ అభివృద్ధితో పాటు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు పలు కీలక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద సుమారు 180 మెగావాట్ల సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసినట్లు వెల్లడించారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వినియోగదారులకు డిస్కం వ్యయంతో సుమారు 2లక్షల ఇళ్లలో 2 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్‌వ్యవస్థలను ఏర్పాటుచేసి గ్రిడ్‌కు అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సంస్థలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులు, అధికారులు మరియు సిబ్బందికి సీఎండీ పి. పుల్లారెడ్డి పురస్కారాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఏపీసీపీడీసీఎల్ కంట్రోల్ రూమ్ నుంచి ఆన్‌లైన్‌లో విద్యుత్ సరఫరా నియంత్రణ ప్రక్రియను ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీని కూడా సీఎండీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతాలకు అతీతంగా జాతీయ పండుగ

### బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** కులమత, ప్రాంతాలకు అతీతంగా జాతీయ పండుగ జరుపుకుంటున్నామని బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పీవీఎన్ మాధవ్ పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్రం వచ్చినా వందేమాతర గీతం ఆలపించడం ఆగిపోయిం దని ఇవాళ ప్రధాని మోదీ వందేమాతర గీతం పూర్తిగా ఆలపించారని తెలిపారు. కొందరు సంకుచిత మతతత్వ ఆలోచనతో ఏ మాతకీ వందనం చెప్పకుండా భీష్మించుకుని కూర్చున్నారని మండిపడ్డారు.అధికారికంగా దేశం మొత్తం వందేమాతర గీతం పూర్తిగా ఆలపించారని మాధవ్ తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏక్ భారత్ నినాదం తీసుకొచ్చారని అన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వంలో టెర్రరిస్టు, మావోయిస్టు కార్యకలాపాలు లేకుండా చేశారని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.



## జూనియర్ వైద్యుల మౌన నిరసన

### డిమాండ్ల సాధనపై వెనక్కి తగ్గేది లేదని స్పష్టం

**గుంటూరు మెడికల్ , ఆగస్టు 15, ప్రభాత వార్త:** తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జూనియర్ వైద్యులు చేపట్టిన సమ్మె శనివారం ఆరో రోజుకు చేరింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు వైద్య కళాశాల జూనియర్ వైద్యుల సంఘం, ఆంధ్రప్రదేశ్ జూనియర్ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో వైద్యులు మోన నిరసన తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి నినాదాలు, ఆందోళన ప్రదర్శనలు నిర్వహించకుండా మోనంగా నిరసన తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం ఎందరో చేసిన త్యాగాలను స్మరించుకుంటూనే.. వైద్య రంగంలో సేవలందిస్తున్న యువ వైద్యుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మోన నిరసన తమ ఉద్యమం నుంచి వెనక్కి తగ్గినట్లు కాదని జూనియర్ వైద్యులు స్పష్టం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై సంఘం ప్రతినిధులు, సభ్యులు సమావేశమై చర్చించారు. ఉద్యమాన్ని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమాలోచనలు చేశారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ గౌరవానికి ప్రాధాన్యమిస్తూ ఈ రోజు మోనంగా నిరసన తెలిపామని, తమ డిమాండ్ల సాధన కోసం తదుపరి రోజుల్లో కార్యాచరణ కొనసాగిస్తామని జూనియర్ వైద్యులు తెలిపారు.

## హోం శాఖ కొలువుల భర్తీకి వయోపరిమితి పెంపు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** హోం శాఖ పరిధిలోని పోలీసు, ఫైర్ సర్వీస్, జైళ్ల శాఖ, ఎస్‌పిఎఫ్, ఫోరెన్సిక్ విభాగాల్లో ఎస్ఐ, ఏ ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీకి ఇటీవల వెలువడ్డ నోటీఫికేషన్‌కు సంబంధించి వయో పరిమితిని రెండేళ్లు పెంచారు. ఈ మేరకు పోలీసు నియామక మండలి చైర్మన్ శ్రీనివాస రావు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# ఇంద్రకీలాద్రి ఇఒకు ఉత్తమ పురస్కారం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 15, ప్రభాతవార్త:** దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ వి.కె. సీనా నాయక్‌కు విశిష్ట పురస్కారంను మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అందుకున్నారు. దుర్గగుడి ఈఓగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి సీనా నాయక్ భక్తుల సౌకర్యార్థం వినూత్నమైన మార్పులు తీసుకువచ్చారు. ముఖ్యంగా ఇంద్రకీలాద్రిపై రద్దీ నియంత్రణ, నిరంతర భద్రతా పర్యవేక్షణ, శరన్నవరాత్రి ఉత్సవాల ముందస్తు ప్రణాళికలు, మరియు ఆలయ పరిసరాల ఆధునీకరణలో ఆయన చూపిన చొరవను ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందించింది. భక్తుల పట్ల కఠినమైన జవాబుదారీతనం అమలు చేయడం, సేవా దృక్పథాన్ని పెంచడంలో ఆయన చేసిన ఉత్తమ పరిపాలనా సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. కార్యక్రమంలో కృష్ణా జిల్లా కలెక్టర్, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, పోలీస్ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈఓ సీనా నాయక్ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకోవడం పట్ల ఆలయ అధికారులు, అర్చక సిబ్బంది మరియు భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**పంద్రాగస్టు వేడుకల్లో అలరించిన దేవదాయశాఖ శకటం:**

అమరావతి రాజధానిలో శనివారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర దేవదాయ శాఖ శకటం అలరించింది. ముఖ్యమంత్రి సమక్షంలో స్వాతంత్ర దినోత్సవకార్యక్రమంలో ప్రదర్శనలో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖశకటం ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ నగర్‌లో సందర్శకుల సందర్శన నిమిత్తం కొలువుదీరింది.

– అన్నదాన భవనానికి తుదిమెరుగులు:

దుర్గమ్మవారి ఆలయంలో నిర్మిస్తున్న అన్నదాన భవనం, ప్రసాదాల తయారీ కేంద్రం తుది మెరుగులు దిద్దుకుంటోంది. శరన్నవరాత్రి ఉత్సవాల లోపే భక్తులకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని ఇఒ వికె శీనా నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ అధికారులు, పాలకమండలితో కలిసి ఇఒ సంయుక్తంగా పరిశీలించారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:**

దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యన్నదాన పథకానికి విజయవాడకు చెందిన బి శిల్ప , బి సనీల వారి కుటుంబ సభ్యులు రూ.1,00,116విరాళము శనివారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మవారి సేవలో విఐపిలు:**

దుర్గమ్మవారిని శనివారం సినీ నటులు బుల్లి రాజు రేవంత్ మరియు తన చెల్లెలు ఆశ్రిత తల్లిదండ్రులు శ్రీనివాసరావు దేవితో కలిపి శ్రీ అమ్మవారి దర్శనము చేసుకున్నారు. ప్రముఖ హీరోయిన్ శ్రీ లీల శ్రీ అమ్మవారి దర్శనము చేసుకున్నారు.

**ఇంద్రకీలాద్రిపై ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు:**

దుర్గమ్మవారి ఆలయంలో శనివారం ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఇఒ వికె శీనా నాయక్ జాతీయ పతాకావిష్కరణ చేసి, ప్రగతి నివేదిక సమర్పించిన అనంతరం 50 మంది సిబ్బందికి ప్రోత్సాహక ప్రశంసా పత్రాల ప్రదానం కార్యక్రమంలో చైర్మన్ బొర్రా రాధాకృష్ణ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో పాలకమండలి సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, టి. హరికృష్ణ, టి. రమాదేవి, ఎస్.సరిత, ఆలయ వైదిక కమిటీ సభ్యులు, ఇంజనీరింగ్ మరియు పరిపాలనా విభాగ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**వేదోక్తంగా కొనసాగుతున్న వరుణయాగాలు:**

సకల లోకకల్యాణార్థం, సమృద్ధిగా వర్షాలు కురవాలని ఇంద్రకీలాద్రిపై త్రయాహ్నిక "వరుణ యాగములు, వరుణ జపములు" రెండవ రోజు శనివారం వేదోక్తంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. దుర్గాస్నానఘాట్ మరియు పాత యాగశాల వేదికలుగా విశేష పూజలు జరిగాయి.



కృష్ణానదిలో వరుణమంత్ర పఠనాలు చేస్తున్న ఋత్విక్కులు




మంత్రి లోకేష్ నుంచి ఉత్తమ పురస్కారం అందుకుంటున్న ఇఒ





ఉత్తమ ఉద్యోగులకు పురస్కారమందిస్తున్న ఇఓ, చైర్మన్, దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

# ఎర్రకోట వేడుకలకు హాజరుకాని రాహుల్,ఖర్గే

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎర్రకోట వద్ద శనివారం జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకలకు హాజరుకాలేదు. ఇద్దరూ ఈ వేడుకలకు హాజరుకాకపోవడం వరుసగా ఇది రెండోసారి. ఎర్రకోట వద్ద ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. 80వ ఇండిపెండెన్స్ డే వేడుకలు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో జరిగాయి. సాధారణంగా ఈ వేడుకలకు రాజకీయాలకు అతీతంగా ప్రతిపక్ష నేతలు, ఇతర పార్టీల నాయకులు కూడా హాజరవుతారు. గతంలో ఖర్గే, రాహుల్ సహా అగ్రనేతలు హాజరయ్యేవారు. కానీ, గత ఏడాది జరిగిన వేడుకలతోపాటు ఈరోజు జరిగిన వేడుకలకు కూడా ఇద్దరూ హాజరుకాకపోవడం ఆసక్తికరంగా మారింది. అధికారపక్షానికి, ప్రతిపక్షానికి మధ్య దూరం పెరిగింది అనేందుకు ఈ పరిణామం ఒక నిదర్శనం అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇటీవల జరిగిన పార్లమెంట్ సమా వేశాలు అధికార, ప్రతిపక్షాల మధ్య వైరంగా మారిన సంగతి తెలిసిందే. మోడీపై, అమిత్ షాపై రాహుల్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాహుల్ ఎర్రకోట వద్ద వేడుకలకు చివరిగా 2024లో హాజరయ్యారు. అప్పట్లో రాహుల్‌కు కేటాయించిన సీటుపై వివాదం నడిచింది. ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత అయిన రాహుల్ గాంధీకి రెండో వరుసలో సీట్లు కేటాయించడం వివాదాస్పదంగా మారింది. ఇలాంటి వేడుకల్లో ప్రతిపక్ష నేతకు ముందు వరుసలో సీటు కేటాయించాలి. ఆ తర్వాత నుంచి వేడుకలకు ఆయన హాజరవ్వడం లేదు. సాధారణంగా లోక్‌సభ ప్రతిపక్ష నేతకు క్యాబినెట్ హోదా ఉంటుంది. ప్రోటోకాల్ అనుసరించాలి.

రాహుల్‌కు సీటు కేటాయిం పులో ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోలేదు. దీనిపై అప్పట్లో కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఆయనను అవమానించడం అంటే, ప్రజల్ని అవమానించినట్లే అని వ్యాఖ్యానించింది. అటు అధికార పక్షం, ఇటు ప్రతిపక్షం తమ పంతాలకు ఎప్పటి నుంచో వస్తున్న సంప్రదాయాల్ని కాలరాస్తున్నాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

### ఇండోనేసియాలో భారీ భూకంపం.. 7.7 తీవ్రత

# 50 మంది మృతి, సునామీ హెచ్చరిక జారీ

**జకార్తా, ఆగస్టు 15:** ఇండొనీసియాలో భారీ భూకంపం సంభవించింది. తూర్పు ఇండొనీసియాలోని ఫ్లోరెస్ దీవి సమీపంలో శనివారం తెల్లవారుజామున 7.7 తీవ్రతతో భారీ భూకంపం తీవ్ర భయాందోళనకు గురిచేసింది. భూకంపం ధాటికి భవనాలు దెబ్బతినగా 50 మంది మృతి చెందినట్లు, డజన్ల కొద్దీ ప్రజలు గాయపడినట్లు అధికారులు ప్రాథమికంగా వెల్లడించారు. బలమైన ప్రకంపల నేపథ్యంలో కొద్దిసేపు సునామీ హెచ్చరిక జారీ చేయడంతో వందలాది మంది ప్రజలు ఎత్తయిన ప్రాంతాలకు పరుగులు తీశారు.

**భూకంపం ధాటికి భవనాలకు బీటలు**

అమెరికా జియోలాజికల్ సర్వే (యుఎస్‌జిఎస్) ప్రకారం.. ఫ్లోరెస్ దీవి ఉత్తర తీరానికి సమీపంలో భూకంప కేంద్రం నమోదైంది. ఎండె నగరానికి వాయువ్యంగా సుమారు 68 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూకంపం చాలా తక్కువ లోతులో సంభవించడంతో ప్రకంపనలు తీవ్రంగా కనిపించాయి. తర్వాత అదే ప్రాంతంలో 6.1 తీవ్రతతో సహా పలు ప్రకంపనలు నమోదయ్యాయి. భూకంపం కారణంగా పలు భవనాలు దెబ్బతిన్నాయి. ఆసుపత్రుల్లోని రోగులు సైతం భయంతో బయటకు పరుగులు తీశారు. కొన్ని భవనాల గోడలకు పగుళ్లు ఏర్పడినట్లు స్థానికులు తెలిపారు.

**సునామీ హెచ్చరిక.. వందలాది మంది ప్రజల తరలింపు**

భూకంపం తర్వా ఇండొనీసియా వాతావరణ, వాతావరణ శాస్త్ర, భూభౌతిక సంస్థ (బిఎంకెజి) సునామీ హెచ్చరిక జారీ చేసింది. 0.5 మీటర్ నుంచి 3 మీటర్ల వరకు అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. తూర్పు నుసా తెంగారా, దక్షిణ సులవేసి, పశ్చిమనుసా తెంగారా ప్రాంతాలకు సునామీ ముప్పు ఉండొచ్చని హెచ్చరించారు. దీంతో ఫ్లోరెస్ దీవిలోని మౌమెరె సమా పలు ప్రాంతాల్లో ప్రజలు ఎత్తయిన ప్రదేశాలకు తరలివెళ్లారు. సముద్రం వెనక్కి వెళ్లి దృశ్యాలు కూడా కనిపించినట్లు స్థానికులు తెలిపారు. అయితే కొద్దిసేపటి తర్వాత సునామీ హెచ్చరికను ఉపసంహరించుకున్నారు. భూకంపం కారణంగా ఇద్దరు మృతి చెందినట్లు విపత్తు నిర్వహణ అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య, భవనాలకు జరిగిన నష్టం తదితర వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఫిన్లాండ్‌లో శిక్షణ

### 17నుంచి 26వరకు 8 రోజులు పర్యటించనున్న ఉపాధ్యాయులు

**విజయవాడ.ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను దేశానికే తలమానికంగా తీర్చిదిద్దేందుకు విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు విద్యారంగంలో గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దే ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ లో 37మందిని సింగపూర్ పంపించిన రాష్ట్రప్రభుత్వం... తాజాగా మరో 29మందిని ఫిన్లాండ్ పంపించేందుకు ఏర్పాట్లు చేసింది. ఆగస్టు 17 నుంచి 26వ తేదీ వరకు 8రోజులపాటు ఉత్తమ ఉపాధ్యాయులు ఫిన్లాండ్‌లో పర్యటించనున్నారు. ఫిన్లాండ్ విద్యారంగంలోని ఉత్తమ బోధనా పద్ధతులను అధ్యయనం చేసి, రాష్ట్రంలో సహ ఉపాధ్యాయులకు తర్ఫీదు ఇచ్చేలా ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేశారు. అంతర్జాతీయ వృత్తిపర అభివృద్ధి కార్యక్రమం పేరిట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక మార్గదర్శక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా 2026 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 29 మంది టీచర్లను ఫిన్లాండ్‌లోని టుర్కు విశ్వవిద్యాలయంలో నిర్వహించే ప్రొఫెషనల్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ లో పాల్గొనే అవకాశం కల్పించడం ద్వారా వారికి అంతర్జాతీయ అనుభవాన్ని అందించాలని నిర్ణయించారు.

**.ప్రపంచస్థాయి బోధనా పద్ధతులపై అధ్యయనం.**

ప్రపంచ స్థాయి విద్యా విధానాలు, వినూత్న బోధనా పద్ధతులను ప్రత్యక్షంగా అర్థం చేసుకోవడానికి ఉపాధ్యాయులకు అవకాశం కల్పించడం, తద్వారా రాష్ట్రంలో బోధన, అభ్యసన నాణ్యతను బలోపేతం చేయడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. ఫిన్లాండ్‌లోని టుర్కు విశ్వవిద్యాలయంతో కలిసి జాయ్ అండ్ ప్లే పద్ధతి ద్వారా.. ప్రారంభ బాల్య విద్య , ప్రాథమిక విద్య లో వృత్తిపర శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం ఫిన్లాండ్‌లోని అత్యుత్తమ విద్యా వ్యవస్థ ద్వారా మన ఉపాధ్యాయుల వృత్తిపర సామర్థ్యాలను పెంపొందించడంపై దృష్టి సారిస్తుంది. ఇందులో బాలకేంద్రిత అభ్యసన , ఆనందదాయక బోధన , ఆట ఆధారిత విద్య వంటి వినూత్న తరగతి గది బోధనా పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తారు. మూడు దశల్లో ఈ ప్రోగ్రామ్ ను అమలుచేసే విధంగా కార్యక్రమానికి రూపకల్పన చేశారు.

**మూడు దశల్లో ఉపాధ్యాయులకు శిక్షణ..**

మొదటి దశ ఓరియంటేషన్ విజయవాడలో 4 రోజుల ప్రత్యక్ష శిక్షణా కార్యక్రమం ఇప్పటికే పూర్తయింది. ముగ్గురు ఫిన్నిష్ నిపుణులు ఈ శిక్షణ నిర్వహించారు. ఫిన్నిష్ విద్యా వ్యవస్థ, బోధనా పద్ధతులు, డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ వర్క్, మెంటరింగ్ కార్యకలాపాలను పరిచయం చేశారు.

రెండోదశలో ఫిన్లాండ్‌లో ప్రత్యక్ష కార్యక్రమం (ఆగస్టు 17-26, 2026). ఫిన్లాండ్‌లోని టుర్కు, రౌమాలో 8 రోజుల ప్రత్యక్ష బోధన, అభ్యసన అనుభవాలను అందిస్తారు. తరగతి గదుల పరిశీలన, ప్రదేశ సందర్శనలు, ప్రారంభ బాల్య విద్యా కేంద్రాలు, ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలల్లోని విద్యావేత్తలతో సంభాషణలు ఇందులో ఉంటాయి. మూడోదశలో ఆన్‌లైన్ మెంటరింగ్, ప్రాజెక్ట్ మద్దతు ఉంటాయి. శిక్షణ అనంతరం ఆన్‌లైన్ మెంటరింగ్ సెషన్లు. పాఠశాల ఆధారిత ప్రాజెక్టుల అభివృద్ధి, అమలు, బోధన మెరుగుదలపై దృష్టి. విశ్వవిద్యాలయ మెంటర్లు మూడు నిర్మాణాత్మక ఆన్‌లైన్ మెంటరింగ్ సెషన్ల ద్వారా నిరంతర మార్గదర్శనం చేసి, మద్దతు అందిస్తారు.

**కార్యక్రమ ముఖ్య లక్ష్యాలు.** అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన విద్యా విధానాలు, బోధనా పద్ధతుల ద్వారా బేసిక్ అభ్యసన సూత్రాలు , విజ్ఞానం , నైపుణ్యాల పై అవగాహనను బలోపేతం చేయడం. అంతర్జాతీయ విద్యా విధానాలు , తరగతి గది వాతావరణాలు సాంస్కృతిక దృక్పథాలపై అవగాహన కల్పించడం. డిజిటల్ సాధనాలు, అభ్యసన వనరులను సమర్థవంతంగా ఉపయోగించడాన్ని పెంపొందించడం. విద్యావేత్తలు, పాఠశాల విద్య లీడర్లలో నాయకత్వం, మెంటరింగ్ సామర్థ్యాలను అభివృద్ధి చేయడం. అభ్యసన, ఆనందం, శ్రేయస్సును ప్రోత్సహించే వినూత్న పాఠశాల సంస్కృతులను ప్రోత్సహించడం. బాలకేంద్రిత, ఆనందదాయక బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడానికి ఒక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యాలు.

**ఫిన్లాండ్ శిక్షణతో ఉపయోగం ఏమిటి?..**

ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు ఫిన్లాండ్‌లోని ప్రారంభ బాల్య విద్య, ప్రాథమిక విద్య (ఫిన్లాండ్‌లో 1 నుండి 6 తరగతులు) విధానంపై పరిచయం పొందుతారు. పాల్గొనేవారు శిక్షణ పూర్తయి స్వస్థలాలకు చేరుకున్నాక తమ సొంత అభివృద్ధి ప్రాజెక్ట్‌ను రూపొందిస్తారు. ఇందులో వారు ఫిన్నిష్ బోధనా విధానాలు, పద్ధతులను పరిశీలించి, వాటిని తమ పాఠశాలలు, తరగతి గదులు, అభ్యసన వాతావరణంలో అమలు చేస్తారు.

కార్యక్రమంలో రూపొందించిన పాఠశాల ఆధారిత అభివృద్ధి ప్రాజెక్టులను పాల్గొనేవారు తొలుత తమ తమ పాఠశాలల్లో అమలు చేస్తారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు జిల్లా, మండల స్థాయిలలో తోటి ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్లుగా, మెంటర్లుగా వ్యవహరిస్తారు. ఫిన్నిష్ విద్యా వ్యవస్థ నుండి నేర్చుకున్న ముఖ్య అంశాలను ఆంధ్రప్రదేశ్ విద్యా వాతావరణానికి అనుగుణంగా మార్చి అమలు చేస్తారు.



## కాంగ్రెస్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపనపై విమర్శలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో 80వ స్వాతంత్ర దిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా జరిగిన ఒక ఘటనపై స్వల్ప వివాదం మొదలైంది. వందేమాతరం గేయానికి ఇటీవల పూర్తిస్థాయి జాతీయ గేయంగా గౌరవం దక్కింది. జాతీయ గీతానికి ఉన్న గౌరవాన్నే కేంద్రం కల్పించింది. దీంతో తాజా స్వాతంత్ర్య దిన వేడుకల్లో వందేమాతరం ఆలపించడం తప్పనిసరి అయింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన వేడుకల సందర్భంగా కూడా వందేమాతరాన్ని నిర్వాహకులు ప్లే చేశారు. అది కూడా పూర్తి గేయాన్ని. అయితే, ఈ గేయం ప్లే అవుతుండగా సోనియా, రాహుల్ వ్యవహరించిన తీరు వివాదాస్పదంగా మారింది. వందేమాతరం ప్లే అవుతున్నప్పుడు సోనియా, రాహుల్ కాస్త అటూ, ఇటూ చూడటం చేశారు. దీంతో పూర్తి వందేమాతరం గేయం ప్లే అవ్వకుండా ఆపేయాలంటూ సూచించారు అంటూ ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో పక్కనే కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ఉన్నారు. సోనియా, ఖర్గే కాస్సేపు ఏదో చర్చించుకుంటున్నట్లు అక్కడి వీడియోలో కనిపించింది. దీంతో వారు వందేమాతరాన్ని ఆపేయమన్నారంటూ ప్రచారం జరగడంతో ఆ పార్టీ స్పందించింది. ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఖర్గే చాలాసేపు నిలబడే ఉన్నారు. పెద్దవయసు కావడంతో ఆయనకు కుర్చీ ఏర్పాటు చేయాల్సిందిగా నిర్వాహకులకు సూచించారని, ఆ గేయాన్ని ఆపాలని చెప్పలేదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. దీంతో ఈ ప్రచారానికి తెరపడింది. వందేమాతరం పూర్తి గేయాన్ని ఈ రోజు అధికారికంగా ఢిల్లీలోని ఎర్రకోటలో ప్లే చేశారు. మోదీ జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తర్వాత ఆర్మీ తమ బ్యాండ్‌తో వందేమాతరం గేయాన్ని ఆలపించింది. ఈ గేయానికి జాతీయ గీతం తరహా హోదా దక్కిన తర్వాత తొలిసారి దేశమంతటా పూర్తి వందేమాతరాన్ని భారతీయులు ఆలపించారు.

## మారుపేర్లతో ఒకే వ్యక్తికి బహుళ పాస్‌పోర్టులు

### యుఎస్ కాన్సులేట్ అధికారుల ఫిర్యాదుతో అరెస్టు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 15, ప్రభాతవార్త:** నకిలీ డాక్యుమెంట్లను ఉపయోగించి, మారుపేర్లతో ఒకే వ్యక్తి బహుళ భారతీయ పాస్ పోర్టులను తీసుకున్నాడు. వాటి ద్వారా విదేశీ ప్రయాణాలు సైతం చేశాడు. అమెరికా విసా దరఖాస్తుల సమయంలో ఒకే వ్యక్తి వేరువేరు పాస్‌పోర్టులను ఉపయోగించడంతో యుఎస్ కాన్సులేట్ అధికారులు గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు నింది తుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిం చారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబం ధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. కోకా పేటలో నివాసం ఉంటున్న మోతుకుపల్లి లక్ష్మీకాంత్‌రెడ్డి(55) అనే వ్యక్తి వేరువేరు భారతీయ పాస్‌పోర్టులను కలిగి ఉన్నాడని యుఎస్ కాన్సులేట్ అధికారులు గత మార్చి 22వ తేదీన గచ్చిబౌలి పోలీ సులకు పిర్యాదు చేశారు. లక్ష్మీకాంత్‌రెడ్డి వేరువేరు పేర్లు, పుట్టినతేదీ, గుర్తింపు వివరాలతో వేరువేరు భారతీయ పాస్‌పోర్టులను తీసుకోవడంతో పాటు వాటిని అమెరికా విసా దరఖాస్తు కోసం ఉపయోగించినట్లు యుఎస్ కాన్సులేట్ అధికారులు గుర్తించారు. యుఎస్ కాన్సులేట్ అధికారుల పిర్యాదు ఆధారంగా గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో మోతు కుపల్లి లక్ష్మీకాంత్‌రెడ్డి అనే వ్యక్తి 1997లో నాంపల్లిలో ఉన్న సమయంలో తాను ఉంటున్న అడ్రస్‌తో చదువు రాదని చెప్పి మేధ ప్రసూన్‌కుమార్ రెడ్డి పేరుతో ఓ పాస్‌పోర్టు తీసుకున్నాడు. 2007లో ఇదే పాస్‌పోర్టు రెన్యూవల్ చేసుకున్నాడు. 2017లో తన అసలు పేరుతో మోతుకుపల్లి లక్ష్మీకాంతరెడ్డి అనే పేరుతో ఓ పాస్‌పోర్టు తీసుకొని కొన్ని రోజులు సదరు పాస్‌పోర్టు మీద అమెరికాకు సైతం వెళ్లి వచ్చాడు. వీటితో పాటు ఇదే వ్యక్తి నకిలీ రెసిడెన్షియల్ సర్టిఫికేట్లు, డేట్ ఆఫ్ భర్త్ సర్టిఫికేట్లు పెట్టి ముద్దనోళ్ల లక్ష్మీకాంత్ పేరుతో మరో పాస్‌పోర్టు సైతం తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈమేరకు సికింద్రాబాద్ రీజనల్ పాస్‌పోర్టు కార్యాలయం నుంచి సదరు పాస్‌పోర్టు దర ఖాస్తు పత్రాలను పోలీసులు సేకరించారు.



లక్ష్మీకాంత్‌రెడ్డి (ఫైల్)

16-8Pg5.qxd:16-8Pg5.qxd 1/1/02 6:14 AM Page 1



# ప్రధాని చెప్పిన 'సప్తధార'లు ఇవీ..

## ఏడు లక్ష్యాలతో దేశ అభివృద్ధికి వడివడిగా అడుగులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** సప్తధార శక్తి సామర్థ్యాలతో దేశాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్తామన్న ప్రధానిమోడీ భారతావనికి నూతన వేగం అందిస్తామని, సరికొత్త లక్ష్యాలను సాధించి, వాటిని అధిగమించేలా శక్తివంతం చేస్తామన్నారు. యువతలో ఉన్న అపార సామర్థ్యాలను దేశ నిర్మాణం కోసం పూర్తిగా వినియోగిస్తామన్నారు. యువత ప్రతిభ, ఉత్సాహం, శక్తిని ఏకం చేసి బలమైన, మరింత అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించే దిశగా మళ్లిస్తామని మోడీ ప్రకటించారు. తయారీ రంగం, రైతాంగం, సాంకేతికత, గతి శక్తి, రక్ష శక్తి, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్ పవర్ అనే ఏడు ధారల సాయంతో దేశాన్ని స్వయం సమృద్ధం చేస్తామన్నారు. దేశ ప్రగతికి తయారీ రంగాన్ని భారత భవిష్యత్తుకు గ్రోత్ ఇంజిన్‌గా అభివర్ణించిన ప్రధాని మోడీ తయారీ రంగానికి ఊతమివ్వాలని పిలుపునిచ్చారు. మనకు విడి భాగాలతోపాటు పూర్తి స్థాయి ఉత్పత్తులు కూడా కావాలన్న ప్రధాని ప్రపంచ సప్లయ్ చైన్‌లో భారత్ కేంద్ర బిందువుగా మారాలని పిలుపునిచ్చారు. సప్తధారలో రెండో ధారగా వ్యవసాయం, ఆహార శుద్ధి రంగాన్ని ప్రధాని మోడీ అభివర్ణించారు. ఈ దిశలో మనం ముందుకెళ్లాలన్న ప్రధాని ఇప్పుడు ప్రపంచ మార్కెట్లు మన రైతులకు తెరిచి ఉన్నాయన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల అతిపెద్ద మార్కెట్లు సైతం మనకు అందుబాటులోకి వస్తున్నాయని మనం వాటిని చేరుకోవాలన్నారు. పొలం నుంచి ఎగుమతి మార్కెట్‌కు మన ఉత్పత్తులను మళ్లించాలన్నారు. మన సంప్రదాయ ఆహారం, మిల్లెట్స్, సుంగధ ద్రవ్యాలు, పండ్లు, కూరగాయలు అంతర్జాతీయ బ్రాండ్లుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. మూడో సప్తధారగా టెక్నాలజీ, ఆవిష్కరణలు అని పేర్కొన్న మోడీ డేటా సెంటర్లు, రోబోటిక్స్, సరికొత్త టెక్నాలజీల యుగం నడుస్తోందన్నారు. ఈ టెక్నాలజీల హబ్‌గా భారత్ మారాలని పిలుపునిచ్చారు. యుపిఐని ప్రవేశపెట్టడం ద్వారా మన సామర్థ్యం ఏంటో మనకు తెలిసిందన్నారు. మేడిన్ ఇండియా 6జీ దేశమంతటా చేరాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. యుపిఐ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాతోపాటు నెక్స్ట్ జనరేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీలో మనం మరో పెద్ద అడుగు వేయాలన్నారు. దేశవ్యాప్తంగా వేగవంతమైన కనెక్టవిటీని పెంపొందించాలన్న ప్రధాని వ్యాపార రంగానికి ఊతం ఇవ్వడం కోసం కొత్త రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. సప్తధారల్లో రక్షణ కూడా భాగమన్న ప్రధాని రక్షణ ఉత్పత్తుల తయారీ, రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించాలన్నారు. డ్రోన్ టెక్నాలజీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన ప్రధాని డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ టెక్నాలజీ భారత్ మరింత పెట్టుబడులు పెడుతుందన్నారు. గ్రీన్ ఎనర్జీని ఆరో ధారగా పేర్కొన్న ప్రధాని దేశంలో కాలుష్యం తగ్గించడం కోసం గ్రీన్ టెక్నాలజీ రంగంలో పెద్ద ఆవిష్కరణలకు పిలుపు నిచ్చారు. భారత సాఫ్ట్ పవర్‌ను ఏడో ధారగా ప్రకటించిన ప్రధాని యోగా, చేతివృత్తులు, సినిమా, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, సృజనాత్మక రంగాన్ని సాఫ్ట్ పవర్‌కు ఉదాహరణగా పేర్కొన్నారు. పెద్ద స్థాయిలో అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించే సామర్థం భారత్‌కు ఉందన్న ప్రధాని దేశంలో అనేక జాతీయ పార్కులు, మ్యూజిక్ కన్సెర్ట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ, ఇతర ఆకర్షణీయ ప్రదేశాలు ఉన్నాయన్నారు.

## దిమాగీ నక్సల్స్‌తో జాగ్రత్త...

### యువతకు ప్రధాని మోడీ హెచ్చరిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీజాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ దిమాగీ నక్సల్స్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అడవుల్లో ఆయుధాలు పట్టిన నక్సలిజాన్ని విజయవంతంగా నిర్మూలించామని, సాయుధ నక్సల్స్ కనుమరుగైనా దిమాగీ నక్సల్స్ మిగిలి ఉన్నారని ప్రధాని అన్నారు. దిమాగీ నక్సల్స్ ఒక అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని, సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారని ప్రధాని మోడీ తెలిపారు. మనం వారిని గుర్తించి ఏకాకిని చేయాలని మోడీ సూచించారు.
3,500 మందికి పైగా భద్రతా సిబ్బంది నక్సలిజం పోరాటంలో అమరులయ్యారని, ఇది యుద్ధాల్లో ప్రాణాలు కోల్పోయిన వారికంటే ఎక్కువని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యువత చురుగ్గా పాల్గొనాలని మోడీ పిలుపునిచ్చారు. నేను అందరినీ ఒక సాయం చేయాలని అడుగుతున్నాను. జనగణన విషయంలో ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో మీరు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి.
దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం అని మోడీ పేర్కొన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోడీ యువతకు తీపి కబురు చెప్పారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ సదుపాయాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు. గడిచిన కొన్నేళ్లలో దేశంలో 650కి పైగా కొత్త విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. జాతీయ విద్యా విధానం ద్వారా విదేశీ విశ్వవిద్యాలయాలు కూడా భారత్‌లోకి వస్తున్నాయని, మన యువత స్వదేశంలోనే విదేశీ డిగ్రీలు పొందే అవకాశం లభించిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు.



## యుద్ధ నౌకలతో హార్ముజ్‌ను స్వాధీనం చేసుకోలేరు

### ట్రంప్‌కు ఇరాన్ కౌంటర్

**టెహ్రాన్, ఆగస్టు 15:** హార్ముజ్ జలసంధిపై పూర్తి నియంత్రణ అమెరికాదేనని ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ ఖండించింది. జలసంధి ఎప్పటికీ తమ నియంత్రణలోనే ఉంటుందని.. దానిని ఎవరూ ఆక్రమించుకోలేరని పేర్కొంది. హార్ముజ్‌ను మూసి ఉంచాలా? తెరవాలా? అనేది తమ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ తెలిపారు. యుద్ధ నౌకల మోహరింపు ద్వారా జలసంధిని స్వాధీనం చేసుకోలేరని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. అగ్రరాజ్యం తన భ్రమలను విడిచిపెట్టి.. ఓటమిని అంగీకరించే వరకు హార్ముజ్‌పై ఇరాన్ దిగ్బంధనాన్ని అమలు చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. తాము బెదరింపులకు భయపడబోమని.. సైనిక ప్రదర్శనలకు లొంగబోమని స్పష్టం చేశారు. హార్ముజ్ ద్వారా నౌకలు స్వేచ్ఛగా ప్రయాణిస్తున్నాయని అమెరికా చెబుతున్న మాటల్లో నిజంలేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే.. జలసంధి పూర్తిగా తమ నియంత్రణలోనే ఉందన్నారు. తమ సాయుధ దళాల అనుమతి లేకుండా ఏ వాణిజ్య నౌక కూడా ఈ మార్గంలో ప్రయాణించబోదని స్పష్టం చేశారు. హార్ముజ్ విషయంలో అమెరికా తప్పుడు అంచనాలు వేస్తోందన్నారు.

**డొనాల్డ్ ట్రంప్ ఏమన్నారంటే..?**

యుద్ధంలో ఇరాన్‌ను ఓడిస్తామని.. ఆ దేశం ఓటమిని చవిచూసినతర్వాత హార్ముజ్‌ను అమెరికా భూభాగంగా ప్రకటిస్తామని శనివారం జరిగిన మీడియా సమావేశంలో ట్రంప్ పేర్కొన్నారు. ఆ దేశంవద్ద అణ్వాయుధ సామర్థ్యం ఉండడం ఎప్పటికైనా ప్రమాదమేనని.. దానిని నాశనం చేయాలనే లక్ష్యంతో యుద్ధానికిదిగినట్లు వెల్లడించారు.

## భారత్-అమెరికా సంబంధాలు మరింత బలోపేతం

### యుఎస్ విదేశాంగమంత్రి మార్కో రూబియో



**వాషింగ్టన్, ఆగస్టు 15:** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుభాకాంక్షలు తెలిపారు. భారత్-అమెరికా సంబంధాలు మునుపెన్నడూ లేనంత బలంగాఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యమే ఇందుకు కారణమని చెప్పారు. రక్షణ, ఇంధన భద్రత, కీలక ఖనిజాలు, కృత్రిమ మేధ, అంతరిక్షం, వాణిజ్య రంగాల్లో ఇరు దేశాల సహకారం మరింత విస్తరిస్తోందని తెలిపారు. భారత్, అమెరికా ప్రజల మధ్య ఉన్న స్నేహం ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాదిగా నిలుస్తోందని రూబియో పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం కేవలం రెండు దేశాల ప్రయోజనాలకే పరిమితం కాదని, అంతకు మించి విస్తరించి ఉందని స్పష్టం చేశారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఢిల్లీతో పరస్పర సహకారానికి వాషింగ్టన్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. భవిష్యత్తులోనూ భారత్‌తో కలిసి పనిచేసేందుకు అమెరికా ఎదురుచూస్తోందని తెలిపారు. ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్.. భారత్‌కు, ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇరు దేశాల మధ్య స్నేహ బంధం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సింగపూర్ ప్రభుత్వం భారత్‌తో తమకున్న వ్యూహాత్మక, ఆర్థిక బంధాన్ని గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా ప్రత్యేక సందేశాన్ని విడుదల చేస్తూ.. ఇరు దేశాల మధ్య డిజిటల్ కనెక్టివిటీ, గ్రీన్ ఎనర్జీ, రక్షణ రంగాల్లో భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించింది.

## పోటీ పరీక్షార్థులకు ఆన్‌లైన్ ఉచిత కోచింగ్

### జనగణనలో అందరూ భాగస్వాములు కావాలి: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వేదికగా ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ యువతకు కీలక ప్రకటన చేశారు. దేశంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రకటించారు. కోచింగ్ సెంటర్లకు వెళ్లేందుకు మధ్యతరగతి, పేద కుటుంబాలు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందని పేర్కొన్న ప్రధాని మోడీ వారిపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పలు పోటీ పరీక్షల కోచింగ్ కోసం కుటుంబాలు రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆ భారాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. చదువుల కోసం యువత వారి కుటుంబాలకు దూరంగా వెళ్లాల్సిన పరిస్థితి కూడా తగ్గాలని అభిప్రాయపడ్డారు. దేశంలో ఇప్పటికే ఉన్న డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించుకుని ఫ్రీ ఆన్‌లైన్ కోచింగ్ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, విద్యావేత్తల సేవలను ఈ ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ కోసం ఉపయోగించుకో నున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు నాణ్యమైన విద్యా వనరులను అందుబాటులోకి తీసుకురావడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశంగా ఆయన ప్రసంగంలో వివరించారు. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో యువత చురుకుగా భాగస్వాములు కావాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు.

## సిజెపి చీఫ్ ఇన్‌స్టాకు అంతరాయం.. ఎగసిన దుమారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** కాక్రోచ్ జనతా పార్టీకి చెందిన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ శనివారం కొద్దిసేపు నిలిచిపోయింది. ఈ విషయాన్ని సిజెపి ఫౌండర్ అభిజీత్ దీప్కే తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా వెల్లడించారు. సిజెపి ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ నిలిపివేయడాన్ని పిరికిపంద చర్యగా అభిజీత్ దీప్కే వర్ణించారు. అయితే, కొంతసేపటి తర్వాత అకౌంట్ తిరిగి ప్రారంభమైంది. ఈ అంశంపై దీప్కే స్పందించారు. సిజెపి అకౌంట్ నిలిచిపోవడానికి సంబంధించిన స్క్రీన్ షాట్లను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నారు. ఆయనతో పాటు సిజెపి తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం 6.16 గంటలకు సిజెపి ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ నిలిచిపోయింది. దీనిపై ఫిర్యాదు చేయడంతో 6.45 గంటలకు ఖాతా తిరిగి పునరుద్ధరించారు. భారత స్వాతంత్ర్య దినం రోజున తమ గొంతు నొక్కే ప్రయత్నం జరిగిందని, ఇలాంటి చర్యలకు తాము భయపడబోమని దీప్కే ప్రకటించారు. ఇది పిరికిపందలు చేసిన చర్యగా అభివర్ణించారు.

## మహిళను హత్యచేసి వన్యమృగాలకు ఆహారం

### ఏడువేల కిలోమీటర్లు ఛేదించి అరెస్టుచేసిన పోలీసులు

**జైపూర్, ఆగస్టు 15:** రాజస్థాన్‌లో షాబాజ్ అనే వ్యక్తి ముస్కాన్ అనే మహిళను హత్య చేసి ఆధారాలు దొరక్కుండా ఉండేందుకు ఆమె మృతదేహాన్ని అడవి మృగాలకు ఆహారంగా వేశాడు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగాఉన్న షాబాజ్ ఖాన్‌ను రాజస్థాన్ పోలీసులు సుమారు ఏడు వేల కిలోమీటర్లు వెంబడించి బీహార్‌లో అరెస్ట్ చేశారు. జూన్ 22న ముస్కాన్ దారుణహత్యకు గురైంది. షాబాజ్ ఖాన్,అతని సహచరుడుకలిసి ముస్కాన్‌ను రాంపుర కొండప్రాంతంలో హత్య చేశారు. అక్కడ ఆమె తలపై రాళ్లతో కొట్టి చంపారు. అనంతరం మృతదేహాన్ని క్రూర మృగాలు తినివేస్తే ఆనవాళ్లు కూడా మిగలవనే దురాలోచనతో సమీపంలోని ఒక జంతువుల గుహవద్ద పడేశారు. అయితే మృతదేహం పూర్తిగాధ్వంసం కాకముందే పోలీసులుదానిని స్వాధీనంచేసుకున్నారు. అప్పటికే మిస్సింగ్‌కేసు పెట్టిన కుటుంబసభ్యులు అది ముస్కాన్ మృతదేహంగా నిర్ధారించారు.

## ఎర్రకోటవద్ద వందేమాతరం ఆలాపన చరిత్రాత్మకం



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** చరిత్రాత్మక ఘటన చోటుచేసుకున్నది. వందేమాతరం గేయాన్ని ఎర్రకోట వద్ద ఆలపించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారంపూర్తి స్థాయిలో ఆ గీతాన్ని పాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆ గేయాన్ని పాడడం ఇదే మొదటిసారి. వందేమాతరం గీతాన్ని రాసి 150 యేళ్లు పూర్తి అవుతోంది. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ గేయం కీలక పాత్ర పోషించింది. దేశ ప్రజల్లో ఆ పాట జాగృతి నింపింది. ప్రధాని మోడీ జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తర్వాత ఎర్రకోటపై వందేమాతర గీతం ప్రతిధ్వనించింది. తొలుత 21 గన్ సెల్యూట్ చేశారు. 1721 ఫీల్డ్ బ్యాటరీ సెర్మోనియల్ గ్రూపు ఈ సెల్యూట్ నిర్వహించారు. 105 ఎంఎం లైట్ ఫీల్డ్ గన్స్ వాడారు. ఆర్మీ బ్యాండ్ ద్వారా వందేమాతరాన్ని ఆలపించారు. ఎర్రకోట వేదికపై రెండు ఎంఐ17 హెలికాప్టర్లు పూలవర్షం కురిపించాయి. ఓ హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని మోసుకెళ్లింది. మరో హెలికాప్టర్ వందేమాతరం గీతం రాసిన జెండాను తీసుకెళ్లింది. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటిసారి వందేమాతరం గీతాన్ని ఎర్రకోట వద్ద ఆలపించారు.

## మోడీ హాగ్ సెటైర్లకు బిజెపి కౌంటర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** రాహుల్ గాంధీ బిజెపి ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని విమర్శించే క్రమంలో, ప్రధాని నరేంద్రమోడీ విదేశాధినేతల్ని ఆలింగనం చేసుకోవడంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. విదేశీ నేతల్ని కౌగిలించుకోవడం ఎలాంటి విదేశాంగ విధానం అని ప్రశ్నించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్‌ను కౌగిలించుకుని, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనిని ప్రస్తావిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల వ్యవహారం తిరిగి కాంగ్రెస్‌కే ఎదురుదెబ్బగా మారింది. బిజెపి నేతలు ఇందిరాగాంధీ గతంలో విదేశీ నేతల్ని ఆలింగనం చేసుకున్న ఫోటోలను షేర్ చేస్తున్నారు. తాజాగా బిజెపి ఎంపీ నిషికాంత్ దూబే తన ఎక్స్ అకౌంట్లో నెహ్రూకు సంబంధించిన పలు పాత ఫోటోలను పోస్ట్‌చేశారు. నా లైబ్రరీలోని నెహ్రూగాంధీ కుటుంబానికి సంబంధించిన ఓ పుస్తకంలోని కొన్ని అయితే, దూబే వీటిని నెహ్రూ కిస్ ఫోటోలని నేరుగా పేర్కొననప్పటికీ, నెహ్రూ మహిళలతో సన్నిహితంగా ఉన్నట్లు చూపించే ఉద్దేశంతోనే వాటిని పోస్ట్ చేసినట్లు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. దీనిపై కాంగ్రెస్ ప్రతినిధి సుప్రియా శ్రీనేత్ స్పందిస్తూ నెహ్రూ ఫోటోలు అసలు సందర్భం నుంచి విడదీసి తప్పుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక ఫొటోలో నెహ్రూ సోదరి విజయలక్ష్మి పండిట్ ఆయన చెంపపై ముద్దు పెడుతున్నారని, మరో ఫొటోలో ఆయన మేనకోడలు నయనతార సహగల్ ఉన్నారని ఆమె వివరించారు. 1962 మార్చిలో తీసిన మరో ఫొటోలో హోలీ సందర్భంగా జాక్వెలిన్ కెన్నెడీకి నెహ్రూ రంగులు పూస్తున్నట్లు ఉందని సుప్రియా శ్రీనేత్ తెలిపారు. క్రియేటివ్ కాంగ్రెస్ కార్య క్రమంలో రాహుల్ గాంధీ, సందీప్ దీక్షిత్‌లు ఆలింగనం చేసుకుని ప్రధాని మోడీపై వ్యంగ్యంగా స్పందించారు.
ఈ సమయంలోనే సందీప్ దీక్షిత్, రాహుల్ గాంధీతో నన్ను మెలోనీ అనుకోలేదుగా? అని ప్రశ్నించగా, రాహుల్‌గాంధీ నేను ఇంకా ఆ స్థాయికి చేరుకోలేదని బదులిచ్చారు. దీని తర్వాత బిజెపి ఇందిరా గాంధీఫిడెల్ కాస్ట్రో, ఇందిరా గాంధీయాసర్ అరాఫత్ ఫొటోలను కూడా షేర్ చేసింది. నెహ్రూ తన సోదరి విజయలక్ష్మి పండిట్, మేనకోడలు నయనతార సహగల్, అమెరికా మాజీ ప్రథమ మహిళ జాక్వెలిన్ కెన్నెడీతో ఉన్న చిత్రాలు ఉన్నాయి.

## ప్రధానిమోడీ ఐర్లాండ్ పతాకం ధరించారంటూ కాంగ్రెస్ సెటైర్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ధరించిన దుస్తులు ఇప్పుడు రాజకీయ దుమారానికి దారితీశాయి. ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే సమయంలో ఆయన ధరించే ప్రత్యేక శైలితో కూడుకున్న దుస్తులు, వైవిధ్యంగా కనిపించే తలపాగాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమోతుంటాయి. ఈసారి మాత్రం దీనికి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రధాని మోడీ ధరించిన జాకెట్‌పై అలంకరించిన పాకెట్ స్క్వేర్స్‌లో కనిపించిన జాతీయ పతాకం అమరిక ఇప్పుడు తీవ్ర వివాదానికి కేంద్రబిందువు అయింది. ప్రధాని మోడీ జాతీయజెండాను తలకిందులుగా అమర్చుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ ఘాటు విమర్శలు గుప్పించింది. ఈ విమర్శలకు మరింత ఆజ్యం పోసింది. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలుపు రంగు కుర్తాపైజామాతో పాటు చాక్లెట్ బ్రౌన్ కలర్ స్లీవ్‌లెస్ జాకెట్, సాంప్రదాయ తలపాగాలను ధరించారు. ఈ జాకెట్‌పై ఆకుపచ్చ, తెలుపు, కాషాయం రంగులలో ఉన్న మూడు జేబు రుమాళ్లను అమర్చారు. సాధారణంగా భారత జాతీయ జెండా పైభాగంలో కాషాయం, మధ్యలో తెలుపు, దిగువన ఆకుపచ్చ రంగులు ఉంటాయి. దీనికి భిన్నంగా మొదట ఆకుపచ్చ రంగు, ఆ తర్వాత తెలుపు, చివర్లో కాషాయ రంగుతో తలకిందులుగా కనిపించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, రాజ్యసభ సభ్యుడు పవన్‌ఖేరా. ఆయన వేసుకున్న పాకెట్ స్క్వేర్ రంగులు, దాని అమరికను తప్పుపట్టారు. ప్రధాని మోడీ మన దేశ మువ్వన్నెల పతాకాన్నికాకుండా ఐర్లాండ్ జాతీయ పతాకాన్ని ధరించారని ఆరోపించారు. ప్రధాని మోడీధరించిన జాతీయ పతాకం కూడా కుడి నుంచి ఎడమవైపుగా అమర్చినట్లు ఉందని పవన్ ఖేరా సెటైర్లు వేశారు. పైగా అది ఐర్లాండ్ జాతీయ పతాకాన్ని పోలిఉందని, ప్రధాని మోడీ ఆ దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంటున్నట్లుగా అనిపిస్తోందని తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో సెటైర్లు వేశారు.



## భారీ వర్షాలకు ఈశాన్య అరుణాచల్ అతలాకుతలం

**ఇటానగర్, ఆగస్టు 15:** అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన వరదల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. వేర్వేరుగా జరిగిన ఈ ఘటనల్లో నలుగురు చనిపోగా, ఐదుగురు సైనికులు గల్లంతయ్యారు. ఆ రాష్ట్రంలోని అప్పర్‌సుబన్‌సిరి జిల్లాలోని కియోజరింగ్‌బయాచింగ్ రోడ్డు మలుపు ప్రాంతం, దిబంగ్ లోయ జిల్లాలో ఈ ఘటనలు జరిగాయి. పసుపానీ ఆర్మీ క్యాంపులోని రెండు షెల్టర్లు కొట్టుకుపోయాయి. ఐదో గ్రెనేడియర్‌కు చెందిన ఏడుగురు జవాన్లు కొట్టుకుపోయారు. ఇద్దరిని రక్షించగా, ఐదుగురు గల్లంతయ్యారు. గల్లంతైనవారిని హవల్దార్ ఉపేందర్, ఆర్మీ సిబ్బంది కుందన్, వినోద్, ఆదిత్య, సముందగా గుర్తించారు. ఐదో గ్రెనేడియర్, ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ 58వ బెటాలియన్, జనరల్ రిజర్వ్ ఇంజినీర్ ఫోర్స్‌కు చెందిన ఆర్‌సిసి, అరుణాచల్‌ప్రదేశ్ పోలీసులు, వలంటీర్లు సహాయక చర్యలు చేపట్టారు. అప్పర్‌సుబన్‌సిరి ప్రాంతంలో విరిగిపడిన కొండచరియల శిథిలాల కింద పలువురు కూరుకుపోయారు. టాడు బాకి, తాజి రాయ్, మర్కోష్ బసుమతారి, బాబుల్ అలీ మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు.

## సంక్షిప్త వార్తలు

### నేడు ప్రత్యేక పూజలకోసం తెరుచుకోనున్న శబరిమలై



**పతనంతిట్ట, ఆగస్టు 15:** శబరిమల అయ్యప్ప ఆలయం ఆదివారంనుంచి తెరుచుకోనుంది. చింగం మాసం పూజల కోసం ఈ ఆలయాన్ని తెరుస్తున్నట్లు ట్రావన్‌కోర్‌దేవస్వోమ్ బోర్డు వెల్లడించింది. సాయంత్రం ఐదు గంటలకు ఆలయ ప్రధాని పూజారి ఆలయ తలుపులను తెరుస్తారు. తరువాత ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 17వ తేదీ ఉదయం ఐదు గంటల నుంచి భక్తులకు దర్శనం అవకాశం కల్పించనున్నారు. ప్రసిద్ధి చెందిన శబరిమల ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయం ఆదివారం సాయంత్రం సరిగ్గా 5 గంటలకు తెరుచుకోనుంది.

### ఉగ్ర సంస్థలతో లింకులు: బెంగళూరులో ఒకరి అరెస్టు

**బెంగళూరు, ఆగస్టు 15:** అఫ్ఘానిస్థాన్ కేంద్రంగా నడుస్తోన్న ఉగ్రమూఠాతో సంబంధం ఉన్న అసఫూల్ మాలిక్ అనే యువకుడిని బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) సభ్యుడితో కలిసి, ఆ సంస్థలో చేరడానికి ప్రయత్నిస్తున్నట్లు గుర్తించారు. అనుమానాస్పద ఆన్‌లైన్ కార్యకలాపాలపై సమాచారం అందడంతో అతడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన అసఫూల్ మాలిక్ బెంగళూరులో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా ఉగ్రవాద సంస్థలతో లింకులు బయటపడ్డాయి.

### విద్యుత్ తీగ తగిలి కరెంట్‌షాక్, టీచర్ మృతి

**భువనేశ్వర్, ఆగస్టు 15:** ఒక స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల సమయంలో విషాద సంఘటన జరిగింది. జెండా ఆవిష్కరణకు సంబంధించిన ఐరన్ పోల్‌కు విద్యుత్ వైర్ తగిలింది. దీంతో కరెంట్ షాక్‌తో టీచర్ మరణించగా, ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జెండా ఆవిష్కరణ స్టాండ్‌కు ఐరన్ పైపు అమర్చడానికి వారు ప్రయత్నిస్తున్నప్పుడు అనుకోకుండా పైనుంచి వెళ్తున్న విద్యుత్ లైన్‌కు అది తగిలింది. ఈ నేపథ్యంలో ఆ టీచర్, ముగ్గురు విద్యార్థులు విద్యుతాఘాతానికి గురయ్యారు.

### విద్యావ్యవస్థ లోపాలే నిరసనలకు కారణం: బాబారామ్‌దేవ్

**హారిద్వార్, ఆగస్టు 15:** విద్యార్థుల నిరసనలు, ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియపై యోగా గురువు రామ్‌దేవ్ బాబా సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతోన్న నిరసనలు, గందరగోళం లాంటివి విద్య, ఉపాధి వ్యవస్థల్లో ఉన్న తీవ్రమైన లోపాలను సూచిస్తున్నాయని అన్నారు. పతంజలి యోగపీఠంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా రామ్‌దేవ్ మాట్లాడారు. పాఠశాలలు, కళాశాలల్లో ఇప్పటికీ కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు వీధుల్లోకి వస్తున్నారని బాబా రాందేవ్ అన్నారు.

### మద్యం కొన్నా, అమ్మినా 5 వేలు ఫైన్

**చెన్నై, ఆగస్టు 15:** దేశవ్యాప్తంగా యువతను యుతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్,మద్యం అలవాట్లను కట్టడిచేసేందుకు తమిళనాడులోని ఓ గ్రామం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. విజుంతమావడి గ్రామం తీసుకున్న నిర్ణయం దేశ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. తమిళనాడులోని విజుంత మావడి గ్రామంలో పెళ్లి కాని యువకులకు మద్యం విక్రయించడాన్ని నిషేధించారు అక్కడి పెద్దలు. ఈ రూల్స్‌ను అతిక్రమిస్తే రూ.ఐదువేల జరిమానా విధించనున్నట్లు తెలిపారు.

### కాశ్మీర్ ప్రజలు తిరుగాబుటు చేసేవారు: సిఎం ఒమర్

**శ్రీనగర్, ఆగస్టు15:** జమ్ముకశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ప్రత్యేక హోదాను రద్దు చేయకపోవడం, రాష్ట్ర హోదాను కేంద్రం తొలగించకపోయి ఉంటే పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పిఒకె) ప్రజలు జమ్ముకశ్మీర్‌లో విలీనం కావడానికి తిరుగుబాటు చేసేవారని అన్నారు. శనివారం శ్రీనగర్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఒమర్ అబ్దుల్లా మాట్లాడారు. 1947లో పాకిస్థాన్ నుంచి దండెత్తి వచ్చిన గిరిజన దుండగులకు వ్యతిరేకంగా పోరాడి, భారతదేశంలో భాగం కావాలని ఎంచుకున్న కశ్మీర్ ప్రజల నిర్ణయాన్ని పిఒకెలోని ప్రస్తుత పరిస్థితులు సమర్థిస్తున్నాయని తెలిపారు.

16-8Pg6exHMNWJQE.qxd:16-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:19 AM Page 1



## తిరుమల సమాచారం




# తిరుమలలో అనూహ్య రద్దీ

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం వరుససెలవులతో తిరుమలకు భారీగా భక్తులు తరలివచ్చారు. శనివారం కావడంతో ఉదయానికే తిరుమలలో లక్షమంది భక్తులు చేరారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి చైర్మన్ బిఆర్నాయుడు తెలిపారు. సర్వదర్శనానికి సుమారు 24గంటల సమయం నిరీక్షణ తప్పడంలేదు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు నిండి శిలాతోరణం వరకు వెలుపల క్యూలైన్లు చేరాయి. శుక్రవారం 4.03 కోట్ల రూపాయలు హుండీ ఆదాయం చేకూరింది. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడి అన్ని ఏర్పాట్లు చేస్తోందని చైర్మన్ బిఆర్ నాయుడు స్పష్టం చేశారు. తిరుమలలో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగిన నేపథ్యంలో ఆయన ప్రకటన చేశారు. భక్తులు తిరుమల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తమ యాత్రను ముందుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. దర్శన సమయంలో సంయమనం పాటిస్తూ, టిటిడి సిబ్బందికి సహకరించాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాత్రి వరకు 73,699 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 39,884 మంది తలనీలాలు సమర్పించారు. భారీ రద్దీ ఉన్నప్పటికీ భక్తులకు అవసరమైన అన్నప్రసాదం, తాగునీరు, వైద్య సేవలు వంటి సౌకర్యాలను టిటిడి అధికారులు నిరంతరాయంగా అందిస్తున్నారు.



# అంకితభావ సేవలకు గుర్తింపు
## టిటిడిలో 38 మంది అధికారులు, 287 మంది ఉద్యోగులకు సన్మానం

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ టిటిడిలో భక్తులకు విశేషంగా అంకితభావసేవలందిస్తున్న టిటిడి అధికారులు, ఉద్యోగులను శనివారం స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఘనంగా గౌరవించారు. విధుల్లో ఉత్తమసేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 38 మంది అధికారులు, 281మంది ఉద్యోగులకు, స్విమ్స్‌లో ఆరుగురు,ఎస్వీబిసిలో ఆరుగురు ఉద్యోగులకు ఐదుగ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రం అందజేశారు. అలాగే ఉద్యోగుల పిల్లలకు సంబంధించి ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన 33మంది విద్యార్థులకు 4,116రూపాయలు, 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన 29మంది విద్యార్థులకు 2,116 రూపాయలు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఎస్వీసంగీత,నృత్య కళాశాల విద్యార్థినులు దేశభక్తి గీతాలతో చక్కటి నృత్యం ప్రదర్శించారు.




# బర్డ్ డైరెక్టర్ డాక్టర్ జగదీశ్‌కు ప్రశంసాపత్రం

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో బర్డ్ ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలందించడంలో సాటిగా ఉన్న డైరెక్టర్ డాక్టర్ జి.జగదీశ్‌కు టిటిడి అదికారులు ప్రశంసాపత్రం అందజేశారు. పుట్టుకతో వచ్చే అంగవైకల్యం, పోలియో ఎముకల సంబంధిత వ్యాధులకు పూర్తిగా బర్డ్‌లో ఉచితంగా,నామమాత్రపు ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలు, శస్త్రచికిత్సలు అందించడంలో డాక్టర్ జగదీశ్ సేవలు అమోఘంగా ఉన్నాయి. కృత్రిమ అవయవాలను కూడా అందిస్తున్న సేవలు మరింతగా రోగులకు సేవాభావంతో చేయడంపట్ల డైరెక్టర్‌ను శనివారం స్వాతంత్ర్యదినోత్సవాన టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర అభినందించారు.



# టిటిడి ట్రస్ట్‌లకు రూ.కోటి విరాళం

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు,పథకాలకు దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. శనివారం తెలంగాణ హైదరాబాద్ కు చెందిన రక్షి త్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ సి.హెచ్.ఏ.పి.రామేశ్వరరావు, సాయిచందన ఏపిఐ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ ఉద్దగిరి తాతారావులు కోటిరూపాయలు విరాళమిచ్చారు. టిటిడి వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు ఒక్కొక్కరు 50 లక్షలు రూపాయలు చొప్పున విరాళంగా అందించారు. దాతలు తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బి.ఆర్.నాయుడుకు విరాళం డిడిలను అందజేశారు.ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, రంగశ్రీ పాల్గొన్నారు.



# తిరంగా ర్యాలీతో నగర సంకీర్తన

**తిరుపతి,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** శనివారం వేకువజామున పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరం భక్తి పారవశ్యంతో మేల్కొంది. వేంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు నగర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ భజన మండలి ఆధ్వర్యంలో శనివారం నగర సంకీర్తన నిర్వహించారు. ఈ వారం ప్రత్యేకంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో కలిసి జరిగింది. బ్రహ్మ ముహూర్తంలో సంప్రదాయ వస్త్రధారణలో, నుదుట గోవింద నామాలతో భక్తులు గోవిందరాజస్వామి ఆలయం తూర్పు మాడవీధిలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు చేరుకుని మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీహరి నామస్మరణతో నగర సంకీర్తన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి కళాకారులు ప్రవచనకర్త చంద్రమౌళి, గుండాల గోపీనాథ్‌రెడ్డి,వాసు దేవ రెడ్డి, మునినాధ రెడ్డి, అన్నూరు మునిరత్నమాచారి, తిరుపాలాచారి, వాసు, కృష్ణంరాజు, కృష్ణయ్య, మధు, నాగేశ్వర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, మోహన్ రెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు వేడుకల్లో ఆకర్షణగా 'డాగ్ షో'
## ప్రశంసలు కురిపించిన మంత్రి అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** ఆర్ట్స్ కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ డాగ్ షో మైదానంలోని ప్రేక్షకులను విశేషంగా అలరించింది. తమ ధైర్యసాహసాలు, ప్రాణశక్తి, అత్యుత్తమ క్రమశిక్షణతో పోలీస్ డాగ్స్ ప్రదర్శించిన విన్యాసాలు ప్రతి ఒక్కరినీ సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాయి. ఈ అద్భుత ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకించిన రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి మంత్రముగ్ధులయ్యారు. నేరాల దర్యాప్తు, మాదకద్రవ్యాల, పేలుడు పదార్థాల గుర్తింపులో డాగ్ స్క్వాడ్ సేవలు అత్యంత కీలకమని కొనియాడిన మంత్రి, ప్రతిభ కనబరిచిన హ్యాండ్లర్లు, శిక్షకులను ప్రత్యేకంగా అభినందించారు. వేడుకల ప్రారంభంలో



'మున్నా' అనే గోల్డెన్ రిట్రీవర్ డాగ్ మంత్రి అచ్చెన్నాయుడుకి నోటితో పూలగుత్తి అందించి స్వాగతం పలకగా, 'ద్రోణ' అనే బెల్జియన్ మాలినోయిస్ డాగ్ ఫ్లెక్సీని ఓపెన్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించింది. అనంతరం హ్యాండ్లర్లు ఇచ్చిన ప్రతి ఆదేశాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ 'మున్నా', 'బ్యూటీ' డాగ్స్ తమ క్రమశిక్షణను నిరూపించగా.. జిల్లాలో గంజాయి నిరోధానికి చేపట్టిన చర్యల్లో భాగంగా 'రాణి' అనే లాబ్రడార్ డాగ్ వాహన తనిఖీల్లో దాచి ఉంచిన మత్తు పదార్థాలను పసిగట్టే తీరును ప్రత్యక్షంగా ప్రదర్శించి ఆకట్టుకుంది.

# జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి
## స్వాతంత్ర్య వేడుకల్లో పతాకావిష్కరణ చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 80వ స్వాతంత్ర్య వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన, ఎన్.ఆర్.ఐ. సాధికారత సంబంధాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాయుధ దళాలనుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఏఆర్ దామోదర్ వెంట రాగా ప్రత్యేక వాహనంలో పెరేడ్ పరిశీలన చేశారు. జిల్లా ప్రజలనుద్దేశించి తమ సందేశాన్ని వినిపిస్తూ, మన జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలబెడదామని పిలుపునిచ్చారు. జిల్లాను అన్ని రంగాల్లో అభి వృద్ధి దిశగా నడిపిస్తున్నామని చెప్పారు. భోగా పురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్ర ముఖ చిత్రం మారుతుందని పేర్కొన్నారు. ప్రతీ నియోజక వర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయడం ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి కల్పిం చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎన్నో పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యా చరణను అమలు చేస్తున్నామని అన్నారు. ఉదయం 8:59 గంటలకు జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి వేదిక వద్దకు చేరుకోగా, 9:03 గంటలకు ముఖ్య అతిథి కొండపల్లి శ్రీనివాస్ సభా ప్రాంగణానికి




స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విచ్చేశారు. 9:04 గంటలకు వందేమాతరం గీతాలాపనతో కార్యక్రమాలు ప్రారం భమయ్యాయి. అనంతరం మంత్రిచే జాతీయ పతాకావిష్కరణ, పోలీసు బలగాల నుంచి గౌరవ వందన స్వీకరణ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం మంత్రి జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ సందేశం వినిపించారు. డాగ్ షో తిలకించి, శిక్షకులు ప్రత్యేకంగా మంత్రి అభినందించారు. ప్రముఖులు, అధికారులు అతిధుల వద్దకు వెళ్ళి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమంలో భాగంగా ఉదయం 10:20 గంటలకు వివిధ ప్రభుత్వ శాఖల ప్రగతిని ప్రతిబింబించే శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ముందుగా వివిధ సేవా పతకాలను సాధించిన జిల్లా పోలీసు అధికారులకు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఏఆర్ దామోదర్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీలు కావాలి గ్రీష్మ, గాదె శ్రీనివాసుల నాయుడు, డాక్టర్ సురేష్ బాబు, మార్క్ఫెడ్ చైర్మెన్ కర్రోతు బంగార్రాజు, జేసి సేధు మాధవన్, ఏఎస్పీ సౌమ్యలత, డియార్వో సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికార యంత్రాంగం, ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

# ఎంఎసిలో జాతీయ స్థాయి ఉదరకోశ కార్యశాల
## వర్క్‌షాప్‌ను ప్రారంభించిన ప్రముఖ ఉదరకోశ వైద్య నిపుణులు డాక్టర్ పెదవీర్రాజు

**విశాఖపట్నం, ఆగస్టు15 ప్రభాత వార్త:** వైద్య విద్య, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం,ప్రజాసేవలను సమన్వయం చేస్తూ ఆంధ్రా వైద్య కళాశాల కెజీహెచ్‌లో నిర్వహిస్తున్నరెండు రోజుల జాతీయ స్థాయి ఈయూఎస్ కార్యశాల 2026 ఉదారకోశ యువ వైద్యులు, నిరు పెద రోగులకు ఎంతగానో ఉపయోగ పడుతోందని నగరానికి చెందిన ప్రముఖ సీనియర్ ఉదరకోశ వైద్య నిపుణులు కెజీహెచ్ గ్యాస్ట్రోంట్రాలజీ విశ్రాంత విభాగా ధిపతి డాక్టర్ ఈధర పెద వీర్రాజు అన్నారు. విశాఖ పట్నంలోని ఆంధ్ర వైద్య కళాశాల మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం ఆధ్వర్యంలో "వైజాగ్ ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ (ఈయూఎస్ )2026: ఏ టూ జడ్ " పేరుతో రెండు రోజుల జాతీయ స్థాయి ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ కార్యశాల ను శనివారం కెజీహెచ్ ఉదరకోశా విభాగంఅధిపతి



డాక్టర్ ఎల్ ఆర్ ఎస్ గిరినాథ్, ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ ఐ వాణి తో కలసి డాక్టర్ పెద వీర్రాజు ప్రారంభించారు.ఆగస్టు 16 ఆదివారం సాయంత్రం వరకూ నిర్వహించనున్న ఈ జాతీయ స్థాయి వర్క్ షాప్‌లో దేశంలోని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజీ, అడ్వాన్స్‌డ్ ఎండోస్కోపీ నిపుణులు పాల్గొని ఆధునిక ఈయూఎస్ విధానాలపై ఉపన్యాసాలు, ప్రత్యక్ష లైవ్ కేసుల ప్రదర్శనలు, హ్యాండ్స్ ఆన్ శిక్షణ, సాంకేతిక చర్చలు నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ . కె.వి.ఎస్.ఎం. సంధ్యా దేవి,ఏఐజీ హాస్పి టల్స్‌కు చెందిన డాక్టర్ సందీప్ లఖ్టా కియా, డాక్టర్ జహంగీర్ బాషా, విశాఖ పట్నం సీనియర్గ్యాస్ట్రోఎం టరాలజిస్టులు , డాక్టర్ ఎ.వి. శివ ప్రసాద్ ఆంధ్ర మెడికల్ కళాశాల మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రలజిస్టులు డాక్టర్ టి. మోహన్ వంశీ, డాక్టర్ . ఎస్. శ్రీదేవి, డాక్టర్ డి. వంశీ యాదవ్, తది తర అధ్యాపకులు వైద్యులు వర్క్ షాప్ ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాకినాడలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
## ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి.సిఎం పవన్ కళ్యాణ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,ఆగస్టు 15 ప్రభాతవార్త :** కాకినాడ భానుగుడి పోలీస్ పరేడ్ గ్రౌండ్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్,ఎస్పీ బిందు మాధవ్, జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ట్రైనీ కలెక్టర్ ప్రియా తదితరులు స్వాగతం పలికారు. వేదికకు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణగావించినానంతరం జిల్లా ప్రగతిపై ప్రజలకు సందేశం ఇచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లా డుతూ దేశ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి అని, దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు తనవంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. పోలీసు జాగిలాలచే ప్రదర్శన అనంతరం ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల సంబంధించిన శకటాల



సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సతీమణి అన్నా లెజినోవా,లోక్ సభ,రాజ్యసభ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖరం,కర్రి పద్మ శ్రీ, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తలాటం నాగ వెంకట సత్య,జగ్గం పేట టిటిడి పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ,పెద్దాపురంశాసన సభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప, కాకినాడ పట్టణ , గ్రామీణ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వర రావు,పంతం నానాజీ, ప్రత్తిపాడు శాసన సభ్యులు సత్య ప్రభలతో పాటు రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్,డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామ స్వామి, డిఆర్ఓ డాక్టర్ పి తిప్పే నాయక్ కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు వివిధశాఖల జిల్లా అధికారులు,ప్రజా ప్రతి నిధులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శకటాల ప్రదర్శనలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వారికి, సాంస్కృతికకార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎస్పీ బిందు మాధవ్‌ల చేతుల మీదుగా అందజేశారు. తదుపరి జిల్లాలో ఉత్తమ సేవలను అందించిన 242 మంది అధికారులు,సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

# పేదరిక నిర్మూలనకు చర్యలు: మంత్రి పార్థసారధి

**ఏలూరు, ఆగస్టు 15:** వికసిత్ భారత్-స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగు ణంగా పేదరిక నిర్మూలన, రైతు సంక్షేమం, సాగునీటి అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిం



చుకుంటూ వారి ఆశయాల మేరకు అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని పిలుపు నిచ్చారు. జిల్లాలో 71,910 కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించి, 44,114కుటుంబాలను 4,853 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారని తెలిపారు. రైతులకు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కింద రూ.106.29 కోట్ల పెట్టుబడి సాయం అందిం చామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ట్రైనీ కలెక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, డీఎఫ్ఓ సందీప్ రెడ్డి, డీఆర్వో ఎం. శ్రీదేవి, ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సోలార్ విద్యుత్తుకు ప్రాధాన్యం
## ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ ద్వారా 610 మెగావాట్లు: సిఎండి శివశంకర్ లోతేటి

**తిరుపతి,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎపిఎస్పిడిసిఎల్)లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకా విష్కరణ అనంతరం సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ భారతదేశం కోసం అసువులు బాసిన మహనీయుల అడుగుజాడల్లో నడుచుకుంటూ వారి ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. సంస్థ పరిధిలో 415 మెగావాట్ల సామర్థంతో 2.07 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల గృహాలపై రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటులో భాగంగా, ఇప్పటివరకు 214 మెగావాట్ల సామర్థంతో 1.06 లక్షల గృహాలపై సోలార్ వ్యవస్థలను అమర్చామన్నారు. ఈ పనుల్లో భాగంగా నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ(ఎంఎన్ఆర్ఇ) గణాంకాల మేరకు రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ సంస్థల్లో 50 వేల సర్వీసులను గ్రిడ్ కు అనుసంధానం చేసిన తొలివిద్యుత్ పంపిణీ సంస్థగా ఎపిఎస్పిడిసిఎల్ నిలవడం గొప్ప విషయమన్నారు. సంస్థ పరిధిలో ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ ద్వారా 610 మెగావాట్ల సామర్థంతో 1.35 లక్షల పంపుసెట్లకు. సౌర విద్యుత్తు సరఫరా పనులు త్వరితగతిన జరుగుతున్నాయని, అలాగే కుప్పం నియోజకవర్గంలో ఈ పథకంలో భాగంగా 32,106 పంపుసెట్లకు సోలార్ ప్లాంట్ల పనులను పూర్తి చేయడంతో 141 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు కె. గురవయ్య, పి. అయూబ్ ఖాన్, కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు సిహెచ్ రామచంద్ర రావు, జె. రమణాదేవి, ఎం. మురళీ కుమార్, ఎన్. శోభా వాలెంటీనా, కె. సంపత్ కుమార్, ఎస్.రమణ, జాయింట్ సెక్రటరీ యం. గోపాలకృష్ణ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. జనార్ధన్ నాయుడు, సిజిఆర్ఎఫ్ చైర్పర్సన్ ఎ. శ్రీనివాస అంజనేయమూర్తి, పిఆర్ఒ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

**విజయవాడ,ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.కౌసర్ బానో జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, సిబ్బందికి మరియు ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు, యోధులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈడీ కౌసర్ బానో మాట్లాడుతూ మనమందరం ఈనాడు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఎందరో మహానుభావుల, స్వాతంత్ర్య సమరయోధుల నిస్వార్థ త్యాగాల ఫలితమేనని గుర్తుచేశారు. విపత్తుల నిర్వహణ సంస్థ ద్వారా నిరంతరం ప్రజలకు సేవలందించడం ఎంతో సంతృప్తిని, ఆనందాన్ని ఇస్తుందని ఆమె పేర్కొన్నారు. నిరంతరం సేవా దృక్పథంతో బాధ్యతాయుతంగా పనిచేస్తున్న విపత్తుల నిర్వహణ సంస్థ ఉద్యోగులను, సిబ్బందిని ఈ సందర్భంగా ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

# లలితా జ్యువెలరీ ఐపిఒకు రంగం సిద్ధం
## రూ.1,700 కోట్ల సమీకరణ లక్ష్యం




**విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాత వార్త:** లలితా జ్యువెలరీ మార్ట్ లిమిటెడ్ ఇనీషి యల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు రంగం సిద్ధమైంది. ఆగస్టు 17న ప్రారం భమయ్యే ఐపీఓ ఆగస్టు 19న ముగియనుంది. ఒక్కో రూ.5 ముఖ విలువ గల ఈక్విటీ షేరుకు రూ.190 నుంచి రూ.201 వరకు ధరల శ్రేణిని కంపెనీ ఖరారు చేసింది. కనీసం 74 షేర్లకు, ఆ తర్వాత 74 షేర్ల గుణిజాల్లో బిడ్ చేయవచ్చు.ఐపీఓ ద్వారా కంపెనీ రూ.1,200 కోట్ల వరకు తాజా షేర్లను జారీ చేయనుండగా, ప్రమోటర్ ఎం. కిరణ్ కుమార్ జైన్ రూ.500 కోట్ల వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. మొత్తంగా రూ.1,700 కోట్ల వరకు సమీకరించే అవకాశం ఉంది.'లలిత' బ్రాండ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థకు దక్షిణ భారతదేశంలోని తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరి ప్రాంతాల్లో 51 నగరాల్లో 61 స్టోర్లు ఉన్నాయి. వీటిలో 45 స్టోర్లు టైర్2, టైర్3 నగరాల్లోనే ఉండటం విశేషం. బంగారం, వెండి, వజ్రాల ఆభరణాలను పోటీ ధరలకు అందిస్తూ సంస్థ దక్షిణ భారత మార్కెట్‌లో విస్తరణపై దృష్టి సారిస్తోంది.2026 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ కార్యకలాపాల ద్వారా రూ.25,023.93 కోట్ల ఆదాయం ఆర్జించగా, నికర లాభం రూ.1,009.82 కోట్లుగా నమోదైంది. 2024 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయం, లాభాల్లో గణనీయమైన వృద్ధిని సాధించింది. చెన్నైలోని తిరుముడివాక్కం, కాంచీపురంలోని మరై మలైలో కంపెనీకి రెండు తయారీ కేంద్రాలు ఉన్నాయి. నాణ్యత, డిజైన్, పోటీ ధరలతో వినియోగదారులను ఆకర్షించడంతో పాటు కొత్త మార్కెట్లలో స్టోర్ల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తోంది.ఐపీఓలో నికర ఆఫర్‌లో 50 శాతానికి మించకుండా అర్హతగల సంస్థాగత పెట్టుబడిదారులకు, కనీసం 15 శాతం సంస్థాగతేతర బిడ్డర్లకు,కనీసం 35శాతం రిటైల్ పెట్టుబడిదారులకు కేటాయింపు ఉంటుంది. ఆగస్టు 9, 2026న రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను కంపెనీ దాఖలు చేసింది.



# బొబ్బిలిలో 'క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్'
## ప్రారంభించిన ఎమ్మెల్యే బేబీనాయన

**విజయనగరం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'బొబ్బిలి వీణ' తయారీకి కావలసిన ముడిసరుకు(పనస కలప) కొరతను గురించి రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) తీసుకువెళ్లిన సంగతి మనందరికీ విదితమే. కళలు, కళాకారులపట్ల ఎంతో గౌరవం కలిగిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తక్షణమే స్పందించి, అటవీ శాఖ అధికారులతో చర్చించి 'బొబ్బిలి వీణ'ల తయారీకి కావలసిన ముడిసరుకును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీశాఖ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉన్న పనసకలపను సేకరించి వీణల తయారీ కేంద్రాలకి సరఫరా చేయనున్నారు. అందులో భాగంగా, శనివారం బొబ్బిలి పట్టణం, గొల్లపల్లి గ్రామంలో ఉన్న వీణల తయారీ కేంద్రంలో 'క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్' ఏర్పాటు చేసి కొంత ముడిసరుకును సరఫరా చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గిరడ అప్పలస్వామి, బీజేపీ జిల్లా కార్యదర్శి వేమకోటి గిరిబాబు, టీడీపీనాయకులు, కార్యకర్తలు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.



భీమిలి ఆర్డీఓ కార్యాలయంలో

# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పతాకావిష్కరణ చేసిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త : భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మరియు యువ నాయకులు గంటా రవితేజా ఈరోజు 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భీమిలి ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ స్వాతంత్రం అనేది ఎన్నో ప్రాణత్యాగాలు, మరెన్నో నిరాహార దీక్షలు, ఆందోళనలు వలన వచ్చిన ప్రతిఫలం అని ఈ యొక్క స్వాతంత్ర్యం గురించి నేటి తరం పిల్లలకు పూర్తిగా వివరించాల్సిన బాధ్యత అధికారులు మరియు ఉపాధ్యాయుల మీద ఎక్కువగా ఉన్నదని, మన స్వాతంత్రానికి ముఖ్య కారణమైన జాతిపిత మహాత్మా గాంధీజీ మరియు ఇతర స్వాతంత్ర సమరయోధుల గురించి (తరువాయి 8వ పేజీలో)

అందరి సహకారంతో

# జిల్లా సమగ్ర అభివృద్ధి పేదరిక నిర్మూలనకు కృషి

**80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో అల్లూరి జిల్లా కలెక్టర్ టి.నిశాంతి**





పాడేరు, ఆగస్టు 15, ప్రభాతవార్త: అల్లూరిసీతారామరాజు జిల్లా సమగ్ర అభివృద్ధి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తూ జిల్లాను అందరి సహకారంతో ప్రగతి పథంలో ముందుంచుతున్నామని భవిష్యత్తో జిల్లాను మరింత ప్రగతి పథంలో నడిపించేందుకు అందరినీ భాగస్వామ్యం చేస్తూ ముందుకు వెళుతున్నామని అల్లూరి జిల్లా కలెక్టర్ టి.నిశాంతి అన్నారు. 80వ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు తలారిసింగి ఆశ్రమ పాఠశాల మైదానంలో స్వాతంత్య దినోత్సవం ఘనంగా జిల్లా యంత్రాంగం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ టి.నిశాంతి హాజరయ్యారు. ముందుగా ఓపెన్ టాప్ వాహనంలో జిల్లా కలెక్టర్ నిశాంతి తదితరులు పోలీస్ బలగాలు పెరేడ్ చేస్తుండగా



సభా వేదిక వద్దకు ఆహ్వానించారు. కలెక్టర్ నిశాంతి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అక్కడ బలగాలు కలెక్టర్‌కు గౌరవ వందనం చేశారు. అనంతరం వివిధ పాఠశాలలు విద్యార్థులచే కలెక్టర్ నిశాంతి, జేసి శ్రీ పూజ, పీఓ ఆదిత్య వర్మ, డీఎస్పీ మహేంద్ర రెడ్డి, ఎఎస్పీ శృతి తదితరులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్య దినోత్సవం వేడుకలను ఉద్దేశించి కలెక్టర్ నిశాంతి ప్రసంగిస్తూ అల్లూరి జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ జిల్లా అందరి సహకారంతో ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. తల్లికి వందనం పథకం, ద్వారా 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతూ అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి రూ.15,000/- చొప్పున 1,33,984 విద్యార్థుల తల్లులు లేదా సంరక్షకులైన అయిన 77,552 మంది ఖాతాలలో రూ174.17 కోట్లు నగదును నేరుగా జమ చేయబడిందన్నారు. ముఖ్య మంత్రి హామీలలో భాగంగా మన జిల్లాలో 225 స్కూళ్లకు 28 కోట్ల 22 లక్షల తో మౌలిక సదుపాయాల కల్పన కొరకు నిర్మాణాలకు సమాయత్తం అవుతున్నాం. ఇందులో భాగంగా సుమారు 1 కోటి 9 లక్షల రూపాయలతో 73 స్కూళ్లకు విద్యుదీకరణ, 29 స్కూళ్లకు బాలికల (తరువాయి 8వ పేజీలో)



# మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

**ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

అనకాపల్లి, ఆగస్టు 15 (ప్రభాత వార్త): అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అనకాపల్లి కేవలం జిల్లా కాదని, పోరాటాల గడ్డ అని పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి, గురజాడ అప్పారావు సామాజిక చైతన్యం ఈ ప్రాంతానికి ప్రత్యేకతను తీసుకువచ్చాయని అన్నారు. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని, ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. వేడుకల్లో విద్యార్థులు, మహిళలు, పురుషులు పాల్గొని వివిధ దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. తానాం పాఠశాల విద్యార్థుల యోగా ప్రదర్శనకు ప్రథమ బహుమతి, నక్కపల్లి మినీ గురుకులం 'పాడవోయి భారతీయుడా' ప్రదర్శనకు ద్వితీయ బహుమతి, కశింకోట ఐసీడీఎస్ 'వందేమాతరం' ప్రదర్శనకు తృతీయ బహుమతి లభించాయి. సర్గుడు గ్రామానికి చెందిన వారి కోలాటం, ధింసా



ప్రదర్శనకు ప్రత్యేక బహుమతి అందజేశారు.

ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా 16 శకటాలను ప్రదర్శించారు. ఏపీఐఐసీ, మహిళా అభివృద్ధి-శిశు సంక్షేమ శాఖ శకటాలకు ప్రథమ బహుమతి, స్వయం ఏపీ, కార్మిక శాఖల శకటాలకు ద్వితీయ బహుమతి, జిల్లా వ్యవసాయ శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించాయి.

జిల్లాలో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులు, ఉద్యోగులు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కలిపి మొత్తం 560 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ (తరువాయి 8వ పేజీలో)

అట్టహాసంగా విశాఖలో

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఎగురవేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, సీపీ శంఖబ్రత బాగ్చి, జేసీ విద్యాధరి
- భాగస్వామ్యమైన ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ, గణబాబు
- రూ.397.33 కోట్ల విలువైన ఆస్తులు, ఆర్థిక సహాయం పంపిణీ
- ఆకట్టుకున్న వివిధ శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు







విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాత వార్త : విశాఖపట్నం పోలీస్ పరేడ్ మైదానంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ అవార్డుల విజేతలు, రాజకీయ ప్రముఖులు, న్యాయ, పరిపాలనా అధికారులు వేడుకల్లో భాగస్వామ్యం కాగా. రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, సీపీ శంఖబ్రత బాగ్చీతో కలిసి మంత్రి ఓపెన్ టాప్ వాహనంపై మైదానాన్ని సందర్శించారు. అనంతరం పరేడ్ కమాండర్ సారథ్యంలో మార్చ్ ఫాస్ట్ మొదలు కాగా పోలీస్ సిబ్బంది, ఎన్.సి.సి. క్యాడెట్లు కవాతు నిర్వహించారు. వారి నుంచి మంత్రి, వేదికపై ఆశీనులైన ఇతర అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. శాంతికి చిహ్నం, జాతి సమైక్యతను చాటి చెబుతూ అతిథులంతా జాతీయ జెండా రంగులతో కూడిన బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. అనంతరం జిల్లా ప్రగతి విశేషాలను వివరిస్తూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అభివృద్ధి నివేదికను చదివి వినిపించారు. జిల్లాను మరింత పురోగతి దిశలో పయనింపజేసేందుకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి అవగాని వివరించారు.

**ప్రగతిని ప్రతిబింబిస్తూ కదిలిన శకటాలు...**

వేడుకల్లో భాగంగా జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా ప్రభుత్వ శాఖల (తరువాయి 8వ పేజీలో)

తెలుగు ప్రాంతీయత కంటే

# భారతీయతే ముఖ్యం : ఎంపీ శ్రీభరత్

**టీడీపీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త : విశాఖ టీడీపీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ.. తెలుగు భాష, సంస్కృతి, ప్రాంతీయ అస్తిత్వం ఎంత ముఖ్యమో, అంతకంటే ముఖ్యమైనది తామంతా భారతీయులమనే భావన అని అన్నారు. కులం, ప్రాంతం, వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా దేశ ప్రయోజనాల కోసం ఆలోచించడమే నిజమైన భారతీయ స్ఫూర్తి అన్నారు. కష్టకాలంలో పొరుగు (తరువాయి 8వ పేజీలో)

# చంద్రంపాలెం సంఘటనపై గంటా ఆగ్రహం

**విచారణకు ఆదేశం**



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త : చంద్రంపాలెం హైస్కూల్‌లో తల్లకిందులుగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన సంఘటనపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సహా ప్రముఖులు ఎవరినీ ఆహ్వానించకుండా స్వాతంత్య దినోత్సవ వేడుకలను నిర్వహించడమేమిటని (తరువాయి 8వ పేజీలో)

# ఎయిర్‌పోర్ట్‌కు రెండు ఎలక్ట్రికల్ బస్సులు

**ఎంపీ శ్రీభారత్‌తో కలసి ప్రారంభించిన మంత్రి అవగాని**



విశాఖపట్నం, ఆగస్టు 15 ప్రభాత వార్త : విశాఖ జిల్లా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి నూతనంగా వచ్చిన రెండు ఎలక్ట్రిక్ బస్సులను రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విశాఖ ఎంపీ శ్రీభరత్‌తో కలిసి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, సీపీ (తరువాయి 8వ పేజీలో)

స్వాతంత్ర్య దినోత్సవం వేళ

# 944 కుటుంబాలకు భూ హక్కుల పత్రాలు



విశాఖపట్నం, ఆగస్టు 15:ప్రభాత వార్త : 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా పీఎం పాలెం ఏపీ హౌసింగ్ బోర్డు కాలనీలోని 944 కుటుంబాలకు భూ హక్కుల పత్రాలు అందజేశారు (తరువాయి 8వ పేజీలో)

ఏఎంఏఎల్ కళాశాల విద్యార్థి హర్షిత

# సీఎం చంద్రబాబుతో బస్సు ప్రయాణం



అనకాపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త : స్త్రీ శక్తి పథకం ఏడాది గడిచిన సందర్భంగా శనివారం స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా ఉచిత బస్సు పథకం గురించి వివరించడానికి అనకాపల్లి ఆర్టీసీ అధికారులతో కలిసి ఏఎంఏఎల్ కళాశాల విద్యార్థిని పి.హర్షిత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వివరించింది. విద్యార్థిని హర్షిత విజయవాడలో ముఖ్యమంత్రి సమక్షంలో పాల్గొనడం మన కళాశాలకు గర్వకారణం అని కాలేజీ ప్రెసిడెంట్ శ్రీధరాల పేర్రాజు, కరెస్పాండెంట్ పెంట కోట రామారావు, ప్రిన్సిపాల్ బి.స్.సాగర్, వైస్ ప్రిన్సిపాల్ పి. నిరంజన్ కుమార్, పర్యవేక్షకురాలు పి.అనురాధ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థి హర్షితను అభినందించారు.

పట్టణంలో ఘనంగా

# 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం**



ఎలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎలమం చిలి నియోజకవర్గ కేంద్రంలో భారీ హర్ ఘర్ తిరంగా" ర్యాలీ నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఎలమంచిలి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యా ర్థులు భారీ ఎత్తున ఈ ర్యాలీలో (తరువాయి 8వ పేజీలో)

కేజీహెచ్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట

# జూడాల మౌన నిరాహార దీక్ష



- ఐదో రోజు ఉధృతంగా జూనియర్ డాక్టర్ల శాంతియుత సమ్మె
- ఎంసీ అనుబంధ ఆసుపత్రుల్లో వైద్య సేవలకు తీవ్ర అంతరాయం

8లో

# 100 మిలియన్ టన్నుల కార్గో లక్ష్యంపై విశాఖ పోర్టు గురి

**80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వీపీఏ చైర్‌పర్సన్ జె.ఎస్. బింద్రా ప్రకటన**



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త : విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోర్ట్ గోల్డెన్ జూబ్లీ స్టేడియంలో ఘనంగా జరిగాయి. వీపీఏ చైర్‌పర్సన్ జె.ఎస్. బింద్రా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సీఐఎస్ఎఫ్ గౌరవ వందనం స్వీకరించారు. 2025-26లో రికార్డు స్థాయిలో 91.17 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో నిర్వహించామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ వృద్ధి కొనసాగుతోందని బింద్రా తెలిపారు. ఏప్రిల్-- జూలై మధ్య 32.10 ఎంఎంటీల (తరువాయి 8వ పేజీలో)

# వీఎంఆర్‌డీఏలో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవం



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త : వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం సిరిపురం దరి వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ పాల్గొని ముందుగా మహనీయులు మహాత్మాగాంధీ, నెహ్రూ, అంబేద్కర్‌ల చిత్రపటాలకు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఈ రోజు ఇంత సురక్షిత జీవనం సాగిస్తున్నాం అంటే, ఎందరో మహనీయుల ప్రాణత్యాగాలు, పోరాటాలు, దేశభక్తి మరియు అంకితభావం ఫలితమే అని, వారి త్యాగాలను స్మరించుకోవడం, వారి ఆశయాలకు అనుగుణంగా దేశాభివృద్ధికి మన వంతు కృషి చేయడం భారతీయులుగా మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నిర్దేశకత్వంలో విశాఖపట్నం మహానగరం సమగ్రంగా, సుస్థిరంగా, పర్యావరణహితంగా అభివృద్ధి చెందేలా వీఎంఆర్‌డీఏ నిరంతరం కృషి చేస్తోందని, అలానే గ్రామీణ ప్రాంతాలను పట్టణాలుగా తీర్చిదిద్దేందుకు (తరువాయి 8వ పేజీలో)

# ఏపీఈపీడీసీఎల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్, ఐఏఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో మాట్లాడుతూ, సంస్థ పరిధిలోని 12 జిల్లాల్లో సుమారు 75 లక్షల మంది గృహ, వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో నిరంతరాయ విద్యుత్ సేవలను అందిస్తున్నామని తెలిపారు. విద్యుత్ పంపిణీ నష్టాలను కేవలం 5.61 శాతానికి తగ్గిస్తూ సంస్థ చరిత్రలోనే అత్యల్ప స్థాయిని నమోదు చేసి దేశవ్యాప్తంగా ఉత్తమ స్థానంలో నిలిచామని పేర్కొన్నారు.

ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద 92 వేల గృహాలపై 290 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థలను ఏర్పాటు చేసి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థల ఏర్పాటులో భాగంగా ఇప్పటివరకు 70 వేల ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు (తరువాయి 8వ పేజీలో)

# అట్టహాసంగా విశాఖలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





(7వ పేజీ తరువాయి)
ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పరిశ్రమలు, ఏపీఐఐసీ, పాఠశాల విద్య, వైద్యారోగ్యం, పర్యాటకం, రెవెన్యూ, పౌరసరఫరాలు, ఏపీఎస్ఆర్టీసీ తదితర శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, విద్యా సంస్కరణలు, ఆరోగ్య సేవలు, పర్యాటకాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను ప్రతిబింబించాయి.

**30,366 మంది లబ్ధిదారులకు రూ.397.33 కోట్ల ఆస్తుల పంపిణీ**

వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ పథకాల కింద 30,366 మంది లబ్ధిదారులకు రూ.397.33 కోట్ల విలువైన ఆస్తులు, ఆర్థిక సహాయాన్ని మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. డీఆర్డీఏ, జీవీఎంసీ యూసీడీ, ట్రైకార్ తదితర విభాగాల ద్వారా బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి, సీఐఎఫ్, ఉన్నతి తదితర పథకాల కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు, మత్స్యకారులకు కూడా వివిధ రకాల సహాయాన్ని అందజేశారు. అవార్డుల అందజేసిన అనంతరం స్టాళ్లను సందర్శించిన మంత్రి అక్కడ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

**అలరించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తిని, దేశ సమగ్రతను చాటి చెప్పాయి. దేశభక్తి గీతాలతో.. గేయాలతో.. నృత్యాలతో విద్యార్థినీ, విద్యార్థులు అందరినీ అలరించారు. స్వతంత్ర భారతమా అంటూ నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనతో ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆసాంతం అలరింపజేశాయి. నమో.. నమో.. భారతాంబే అంటూ మధురువాడ సన్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు, జయహో.. నా భారతం అంటూ పద్మనాభం కేజీబీవీ స్కూల్ విద్యార్థులు, తల్లి భారతి వందనం.. అనే పాటతో తగరపువలస కేథరిన్ ఇంటర్నేషన్ స్కూల్ పిల్లలు, సంఘటనం ఒక యజ్ఞం.. అంటూ కొమ్మాది సోషల్ వెల్ఫేర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు, అప్నా హీ దిల్ యే అంటూ విశాఖ వ్యాలీ పాఠశాల విద్యార్థులు, మా తుఝే సలామ్ అంటూ జ్ఞానాపురం సేక్రెడ్ హార్ట్స్ పాఠశాల విద్యార్థులు, దేశ్ కీ రంగీలా అంటూ పెందుర్తి సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహ విద్యార్థులు నృత్యాలు చేశారు. వేడుకకు హాజరైన అధికారులు, ప్రముఖులు కరచాల ధ్వనులతో విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులను అభినందిస్తూ మంత్రి, కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. వారితో బృంద చిత్రాలు దిగారు.

**శకటాల ప్రదర్శనలో విజేతలు..**

సంక్షేమానికి, అభివృద్ధికి అద్దంపడుతూ సాగిన శకటాల ప్రదర్శనలో వైద్యారోగ్య శాఖ ఏర్పాటు చేసిన శకటం ప్రథమం స్థానం దక్కించుకుంది. రెండో స్థానంలో సమగ్ర శిక్షా, విద్యాశాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన శకటం నిలిచింది. మూడో స్థానంలో రెవెన్యూ, సివిల్ సప్లైస్ విభాగాలు ఏర్పాటు చేసిన శకటం నిలవగా, జీవీఎంసీ శకటం ప్రోత్సాహక బహుమతి గెలుచుకుంది. ఆయా శాఖల అధికారులను అభినందిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు

**568 మందికి ప్రతిభా పురస్కారాలు**

ఉత్తమ సేవలందించిన అధికారులకు, సంస్థలకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఎఫ్వో రవీందర్ ధామా, ఆర్డీవోలు సంగీత్ మాథుర్, దిలీప్ చక్రవర్తి, సంహాచలం దేవస్థానం ఈవో జె. వెంకటరావు, డిప్యూటీ కలెక్టర్లు పి. శేషశైలజ, ఎ. సింహాచలం, జె. మాధవి, టి. గోవిందు, బి. దయానిధి, దాట్ల కీర్తి మంత్రి నుంచి ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన 16 మంది జిల్లా స్థాయి అధికారులు, మిగిలిన కింది స్థాయి అధికారులు, సిబ్బంది పురస్కారాలు స్వీకరించారు.

మొత్తం వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన 568 మందికి అవార్డులు ప్రదానం చేశారు. అవార్డులు పొందిన వాటిలో సీడ్ న్యూ లైఫ్ ఇర్కా, అక్షయ పాత్ర, హరే కృష్ణ, శ్రీ వేంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్, దళిత్ బహుజన రిసోర్స్ సెంటర్, జీకే ఫౌండేషన్ వంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ఉన్నాయి.

ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీలు మేరీ ప్రశాంతి, లతా మాధురి, మణికంఠ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డీఎఫ్వో రవీందర్ ధామా, స్థానిక ఎంపీ ఎం. శ్రీ భరత్, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, గణబాబు, ఏపీ ఆయిల్స్ అండ్ సీడ్స్ గ్రోవర్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జీ, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, పద్మశ్రీ అవార్డు గ్రహీత కూటికుప్పల సూర్యారావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త :

శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహిం చారు. ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఎం.ఆర్.బి.కె. అగర్వాల్, ఆంధ్రజ్యోతి డిప్యూటీ చీఫ్ ఫోటోగ్రాఫర్ వై.రామకృష్ణ, ప్యాషనేట్ ఫోటోగ్రాఫర్ అనితా మైసూర్ ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ పతా కాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, ఆ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. “దేశం మనకేమిచ్చిందని కాకుండా, దేశానికి మనం ఏమి చేశామనే విషయాన్ని ఆలోచించాలి” అని పిలుపునిచ్చారు. విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను, అమరవీరుల త్యాగాలను వివరిస్తూ ప్రసంగించారు. దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ముఖ్యంగా విద్యార్థినులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. గాంధీజీ, జవహర్‌లాల్ నెహ్రూ, పొట్టి శ్రీరాములు, దుర్గాబాయి దేశ్‌ముఖ్ తదితర ప్రముఖుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. అతిథులు విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి అభినందించారు.

## భీమిలి ఆర్డీఓ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

(7వ పేజీ తరువాయి)
నేటి తరం పిల్లలకు కేవలం వాళ్ళ రూపురేఖలు గూర్చే కాక వారి యొక్క క్రమశిక్షణ, పట్టుదల, దేశం పై పట్ల గల భక్తి భావాలను అనుకరించి వాటిని అలవర్చుకునే విధంగా నేటి తరం పిల్లలకి నేర్పితే రేపటి సమర్థ పౌరులుగా తీర్చిదిద్దుతారని ఈ సందర్భంగా తెలియజేసారు. అనంతరం భీమిలి పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం తగరపువలస ఫుట్బాల్ గ్రౌండ్లో మాజీ సైనిక ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగిన 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎమ్మార్వో, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, గాడు చిన్ని కుమారి, కొప్పల రమేష్, తమ్మిన సూరిబాబు, దండి వెంకటేశు, జీరు వెంకట సత్యనారాయణ, బర్ల రామసూరి రాయులు, పాసి త్రినాథ్, గరికిన కింగ్, గాడు సన్యాసినాయుడు, చురకల రమణ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన భవనం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ పంచకర్ల సందీప్, జనసేన నియోజకవర్గ నాయకులు శాఖరి శ్రీనుబాబు, కృష్ణయ్య బిజెపి నాయకురాలు కంటుభుక్త సునీత, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు సెక్రెటరీ లక్ష్మీ చైతన్య మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

(7వ పేజీ తరువాయి)
పాల్గొన్నారు. సుమారు 400 మంది కూటమి శ్రేణులు, విద్యార్థులు కలిసి 300 మీటర్ల జాతీయ జెండాతో బైక్ ర్యాలీ నిర్వహించి “భారతమాతకు జై” అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ పాల్గొని ర్యాలీని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, విద్యార్థులు, నాయకులు కూడా భారతమాత రక్షణ గురించి ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మాట్లాడుతూ, “2024లో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్వచ్ఛమైన, సమర్థవంతమైన పాలన అందించడం సంకల్పంగా పెట్టుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రానికి భోగాపురం విమానాశ్రయం సహా వందలాది కంపెనీలు, పెట్టుబడులు వచ్చి యువతకు ఉపాధి కల్పిస్తున్నాం. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉంది. మన పూర్వీకులు సాధించిన స్వాతంత్ర ఫలాలను భవితరాలకు జాగ్రత్తగా అందించడమే మన లక్ష్యం” అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి భారతీయుడిలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి నింపడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.300 మీటర్ల భారీ జాతీయ జెండాతో బైక్ ర్యాలీ 400ల కూటమి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు

## మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

(7వ పేజీ తరువాయి)
శౌర్య మాన్ పటేల్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ, బత్తుల తాతబాబు, మళ్ల సురేంద్ర, కొట్ని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టర్ బంగ్లాలోనూ వేడుకలు :**

కలెక్టర్ బంగ్లాలోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, డిఆర్వో వై. సత్యనారాయణరావు, సీపీఓ రామారావు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ విజయకృష్ణన్ తన సిబ్బందికి, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంపిణీ చేశారు.

## 100 మిలియన్ టన్నుల కార్గో లక్ష్యంపై విశాఖ పోర్టు

(7వ పేజీ తరువాయి)
కార్గో నిర్వహించి, గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు 13 శాతం వృద్ధి సాధించామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో మైలురాయిని అధిగమిస్తామని ధీమా వ్యక్తం చేశారు. జూన్ 5న 292 మీటర్ల పొడవైన కేప్‌సైజ్ నౌకను విజయవంతంగా బెర్తింగ్ చేయడం, 24 గంటల్లో 24 నౌకల రాకపోకలను నిర్వహించడం, ఒకే రోజులో 5.5 లక్షల టన్నుల కార్గోను నిర్వహించడం వంటి ఘనతలను ఆయన ప్రస్తావించారు. సముద్ర ఆహార ఎగుమతుల్లో పోర్టు కీలక పాత్ర పోషిస్తోందన్నారు. వేడుకల్లో సీఐఎస్ఎఫ్ భద్రతా ప్రదర్శనలు, మార్కెట్రీల్స్, స్నిఫింగ్ డాగ్స్ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, పోర్టు అభివృద్ధికి సహకరించిన వాటాదారులకు ప్రశంసాపత్రాలు, అవార్డులు అందజేశారు.

## చంద్రంపాలెం సంఘటనపై గంటా ఆగ్రహం

(7వ పేజీ తరువాయి)
హెడ్ మాస్టర్ వెంకట్రావు వైఖరి పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ చేసి నివేదిక సమర్పించాలని ఆర్జేడీ విజయ్ భాస్కర్, డీఈఓ ప్రేమ్ కుమార్ లను శనివారం ఆదేశించారు. హెడ్ మాస్టర్ తమను వేధింపులకు గురిచేస్తున్నారని చంద్రంపాలెం హైస్కూల్ టీచర్లు పలుమార్లు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. సెలవుపై వెళ్లిన వెంకట్రావు ఇటీవల విధుల్లో చేరిన తర్వాత అదే విధంగా వ్యవహరిస్తున్నారని టీచర్లు ఆవేదన చెందుతున్నారు. ఇదే పంథా కొనసాగితే హైస్కూల్‌లో మరిన్ని సమస్యలు తలెత్తుతాయని గంటా పేర్కొన్నారు. ఆయన స్థానంలో ముగ్గురు హెడ్ మాస్టర్ల పేర్లతో ఒక జాబితా తయారు చేయాలని సూచించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి ముగ్గురిలో ఒకరిని హెడ్ మాస్టర్ గా ఎంపిక చేద్దామని చెప్పారు.

## ఎయిర్‌పోర్ట్‌కు రెండు ఎలక్ట్రిక్ బస్సులు

(7వ పేజీ తరువాయి)
శంఖబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ బి. విద్యాధర, జిల్లా, పోలీస్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. విమానాశ్రయానికి ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చిన ఆర్టీసీ అధికారులను మంత్రి అభినందించారు. విశాఖ జిల్లాలో శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.230 కోట్ల విలువైన ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలకు అందించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధిక సంఖ్యలో మహిళలు విశాఖ జిల్లాలో ఆర్టీసీ సేవలను వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. విమానాశ్రయానికి మొత్తం 20 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని అధికారులు తెలిపారు. గాజువాక, ఎన్ఏడీ, మద్దిలపాలెం, రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, ఐటీ పార్క్ తదితర ప్రాంతాల నుంచి సర్వీసులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి విమానాశ్రయానికి రూ.300, గాజువాక నుంచి రూ.400 ఛార్జీగా నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం మంత్రి, ఎంపీ, కలెక్టర్, సీపీ తదితర అధికారులు ఎలక్ట్రిక్ బస్సులో పోలీస్ గ్రౌండ్ నుంచి ఆర్కే బీచ్ వరకు ప్రయాణించారు. పర్యావరణహితమైన ఈ బస్సులు నగర ప్రజలకు, విమానాశ్రయ ప్రయాణికులకు చౌకైన, సౌకర్యవంతమైన ప్రజా రవాణా అందించనున్నాయని అధికారులు తెలిపారు.

# పోరాటాల గడ్డ అనకాపల్లి

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.. కొనియాడిన హోంమంత్రి అనిత

అనకాపల్లి, ఆగస్టు 15 (ప్రభాత వార్త):




అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అనకాపల్లి కేవలం జిల్లా కాదని, పోరాటాల గడ్డ అని పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి, గురజాడ అప్పారావు సామాజిక చైతన్యం అనకాపల్లి ప్రత్యేకతలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు కలలుగన్న స్వేచ్ఛాయుత, సమృద్ధి, శాంతియుత భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

వేడుకల్లో విద్యార్థులు, మహిళలు, పురుషులు వివిధ దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. తానాం పాఠశాల విద్యార్థుల యోగా ప్రదర్శనకు ప్రథమ బహుమతి, నక్కపల్లి మినీ గురుకులం 'పాడవోయి భారతీయుడా' ప్రదర్శనకు ద్వితీయ బహుమతి, కశింకోట ఐసీడీఎస్ విద్యార్థుల 'వందేమాతరం' ప్రదర్శనకు తృతీయ బహుమతి లభించాయి. సర్గుడు గ్రామానికి చెందిన పురుషులు, మహిళలు ప్రదర్శించిన కోలాటం, ధింసాకు ప్రత్యేక అభినందన బహుమతులు అందజేశారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా 16 శకటాలను ప్రదర్శించారు. ఏపీఐఐసీ, జిల్లా మహిళా అభివృద్ధి--శిశు సంక్షేమ శాఖ శకటాలకు ప్రథమ బహుమతి, స్వయం ఏపీ, కార్మిక శాఖల శకటాలకు ద్వితీయ బహుమతి, జిల్లా వ్యవసాయ శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించాయి. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులు, ఉద్యోగులు, ఈ విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కలిపి మొత్తం 560 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ, బత్తుల తాతబాబు, మళ్ల సురేంద్ర, కొట్ని బాలాజీ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అందరి సహకారంతో జిల్లా సమగ్ర అభివృద్ధి పేదరిక నిర్మూలనకు కృషి

(7వ పేజీ తరువాయి)
మరుగుదొడ్ల నిర్మాణం ముగింపు దశలో ఉందన్నారు. గిరిజన విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ, కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్‌లలో సీట్లు సాధించేలా 'సూపర్ 50' ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని పాడేరు మరియు చింతపల్లి మండలాలలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ వందన యోజన” పథకం ద్వారా ఈ సంవత్సరానికై 5103 మంది గర్భిణీ స్త్రీలకు స్కానింగ్లు మరియు ఇతర ఆరోగ్య తనిఖీలు నిర్వహించామన్నారు. పాడేరులో సెంట్రల్లి స్పాన్సర్డ్ స్కీం (సి.ఎస్.ఎస్) పథకం ద్వారా ప్రభుత్వ మెడికల్ కాలేజీ కొరకు రూ.500 కోట్లతో పని పురోగతిలో ఉందన్నారు. అన్నదాత సుఖీభవ - పిఎం- కిసాన్ పథకం కింద గత ఏడాది 1,03,864 రైతు కుటుంబాలకు నేరుగా డిబిటి ద్వారా 207.71 కోట్లు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగింది మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, మొదటి విడతగా 72.70 కోట్లను ఇప్పటికే రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా విడుదల చేసామన్నారు. 2026 -27 ఆర్థిక సంవత్సరంలో విస్తరణ పథకం ద్వారా మొత్తం 1436.8 హెక్టార్ల విస్తీర్ణంలో రూ. 274.16 లక్షల ఆర్థిక వ్యయంతో వివిద ఉద్యాన పంటల విస్తరణ, 2వ సంవత్సర నిర్వహణ, జీడి మామిడి పునరుద్ధీకరణ చేపడుతున్నామన్నారు. 2026-27 నుండి 2030-31 వరకు 1.00 లక్ష ఎకరాల్లో కాఫీ తోటల విస్తరణ మరియు ఇప్పటికే ఉన్న కాఫీ తోటలను 75,000 ఎకరాల్లో పునరుజ్జీవనం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త కాఫీ ప్రాజెక్టును మంజూరు చేసిందన్నారు. ఎన్.టి.ఆర్ భరోసా సామజిక భద్రత పింఛనలు ద్వారా 73549 పింఛన దారులకు గాను రూ. 31.39 కోట్లు జూలై-2026 నెలకు అందజేసామన్నారు.

ఈ ఆర్థిక సంవ త్సరంలో 145 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.1.72 కోట్ల రుణాలు మంజూరు చేయడం ద్వారా వారిని మహిళా వ్యాపార వేత్తలుగా తయారు చేసామన్నారు. ఇలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా చేపడు తున్న పథకాలపై వాటి ప్రగతిపై జిల్లా కలెక్టర్ నిశాంతి వివరించారు. ఈ వేడుకల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమానీ శ్రీ పూజ,పీఓ ఆదిత్య వర్మ,డీఎస్పీ మహేంద్రా రెడ్డి, ఎఎస్పీశృతి, డిఆర్ లోకేశ్వం ర్రావు, డ్వామా పిడి విద్యాసాగర్ రావు, డిఆర్డిఎ పిడి జయకృష్ణ, డి.డి పరిమళ, ఆర్డీఓ భుజంగరావు, హౌషిన్ పీ డి బాబు, గురుకులం జిల్లా కో-ఆర్డినేటర్ మూర్తి వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యా యులు, విద్యార్దులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీఈపీడీసీఎల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

(7వ పేజీ తరువాయి)
పీఎం-కుసుమ్ పథకం కింద 252 వ్యవసాయ ఫీడర్ల ద్వారా 49,533 పంపుసెట్లకు పగటిపూట విద్యుత్ సరఫరా అందించేందుకు 220 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటును చేపట్టామని, ఈ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న 9 గంటల పగటిపూట వ్యవసాయ విద్యుత్ సరఫరా ద్వారా 3.44 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. పీఎం జన్‌మన్, డీఏ-జెజీయూఏ పథకాల కింద పీవీటీజీ, గిరిజన ఆవాసాల్లో సుమారు 40 వేల గృహాలకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించామని తెలిపారు. సంస్థ పరిధిలో ఇప్పటివరకు 1,063 సబ్‌స్టేషన్లను నిర్మించామని, విశాఖనగరంలోని 67 సబ్‌స్టేషన్లను స్కాడా వ్యవస్థతో అనుసంధానం చేసి, వాటిలో 54 సబ్‌స్టేషన్లను అన్‌మెన్డ్ ఆటో స్విచింగ్ సబ్‌స్టేషన్లుగా మార్చామని వెల్లడించారు. ఆర్డీఎస్ఎస్ పథకం కింద రూ.4,145 కోట్లతో 738 వ్యవసాయ ఫీడర్లను వేరు చేయడం, 443 అధిక లోడ్ ఫీడర్లను విభజించడం, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, విశాఖ నగరంలో 33 కేవీ, 11 కేవీ భూగర్భ కేబుల్ల ఏర్పాటుతో పాటు కవర్డ్ కండక్టర్ల పనులు చేపట్టి విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేశామని తెలిపారు. 1912 కాల్ సెంటర్ మరియు వాట్సాప్ సేవల ద్వారా వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో 96 శాతం సంతృప్తి సాధించామని పేర్కొన్నారు. 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంతో పాటు శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టి వినియోగదారుల విశ్వాసాన్ని మరింత పెంపొందించామని తెలిపారు. 135 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుల భర్తీ ప్రక్రియను చేపట్టామని, 82 మందికి కారుణ్య నియామకాలు కల్పించామని తెలిపారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 100 మంది ఉద్యోగులకు ఈ సందర్భంగా ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎం. జాహ్నవి ఐఏఎస్, సంస్థ డైరెక్టర్లు టి.వి. సూర్యప్రకాష్, టి. వనజ, ఎస్. హరిబాబు, సీజీఎంలు డి. సుమన్ కళ్యాణి, వి. విజయలలిత, పి. సోల్మన్ రాజు, బి. అశోక్ కుమార్, ఎల్. మహేంద్రనాథ్, ఎస్. విజయ ప్రతాప్, ఎల్. దైవ ప్రసాద్, కార్పొరేట్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎంసీ లో జాతీయ స్థాయి ఈయూఎస్ ఉదరకోశ కార్యశాల ప్రారంభం

**'వైజాగ్ ఈయూఎస్- 2026 ఏ టూ జడ్" పేరిట రెండు రోజుల వర్క్ షాప్‌ను ప్రారంభించిన ప్రముఖ ఉదరకోశ వైద్య నిపుణులు డాక్టర్ పెదవీర్రాజు**

విశాఖపట్నం, ఆగస్టు15, ప్రభాత వార్త :

ఆంధ్ర వైద్య కళాశాల, కేజీహెచ్‌లో మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం ఆధ్వర్యంలో “వైజాగ్ ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ (ఈయూఎస్)--2026: ఏ టు జెడ్” పేరుతో రెండు రోజుల జాతీయ స్థాయి ఈయూఎస్ కార్యశాలను శనివారం ప్రారంభించారు. ప్రముఖ సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు, కేజీహెచ్ విశ్రాంత విభాగాధిపతి డాక్టర్ ఈధర పెదవీర్రాజు, కేజీహెచ్ ఉదరకోశ వ్యాధుల విభాగాధిపతి డాక్టర్ ఎల్.ఆర్.ఎస్. గిరినాథ్, సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణితో కలిసి కార్యశాలను ప్రారంభించారు.



ఈ సందర్భంగా డాక్టర్ పెదవీర్రాజు మాట్లాడుతూ, ఈ కార్యశాల యువ గ్యాస్ట్రోఎంటరాలజిస్టులకు అత్యాధునిక ఈయూఎస్ సాంకేతికతపై ప్రాయోగిక పరిజ్ఞానం పెంపొందించడంతో పాటు నిరుపేద రోగులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. రెండు రోజుల కార్యశాలలో దేశంలోని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజీ, అడ్వాన్స్‌డ్ ఎండోస్కోపీ నిపుణులు పాల్గొని ఉపన్యాసాలు, లైవ్ కేసుల ప్రదర్శనలు, హ్యాండ్స్-ఆన్ శిక్షణ, సాంకేతిక చర్చలు నిర్వహిస్తున్నారు. ఈయూఎస్ ఆధారిత అత్యాధునిక చికిత్సలు, అడ్వాన్స్‌డ్ ఎండోస్కోపీ ప్రక్రియలను ఎంపిక చేసిన పేద రోగులకు ఉచితంగా అందిస్తున్నట్లు డాక్టర్ గిరినాథ్ తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ఎస్.ఎం. సంధ్యాదేవి, ఏఐజీ హాస్పిటల్స్‌కు చెందిన డాక్టర్ సందీప్ లఖ్టాకియా, డాక్టర్ జహంగీర్ బాషా, డాక్టర్ ఎ.వి. శివప్రసాద్, డాక్టర్ టి. మోహన్ వంశీ, డాక్టర్ ఎస్. శ్రీదేవి, డాక్టర్ డి. వంశీ యాదవ్ తదితర వైద్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జూడాల మౌన నిరాహార దీక్ష

విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాత వార్త:

స్టైఫండ్ పెంపుతో పాటు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ డాక్టర్లు చేపట్టిన సమ్మె ఐదో రోజైన శనివారం ఉధృతంగా కొనసాగింది. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల అనంతరం జూనియర్ డాక్టర్లు కేజీహెచ్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట బైఠాయించి శాంతియుత మౌన నిరాహార దీక్ష చేపట్టారు. ఐదో రోజు సుమారు వెయ్యి మంది జూనియర్ డాక్టర్లు మౌన నిరసనలో పాల్గొని తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. అంతకుముందు ఆంధ్ర మెడికల్ కళాశాల, కేజీహెచ్ ప్రాంగణంలో భారీ మౌన నిరసన ప్రదర్శన నిర్వహించారు.

**వైద్య సేవలకు అంతరాయం :** జూనియర్ డాక్టర్ల సమ్మె కారణంగా ఆంధ్ర మెడికల్ కళాశాల పరిధిలోని కేజీహెచ్‌తో పాటు అనుబంధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐదో రోజూ వైద్య సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఓపీలు, వార్డులు, శస్త్రచికిత్సలపై సమ్మె ప్రభావం కొనసాగింది. కేజీహెచ్‌లోని 26 ఓపీల్లో జూనియర్ డాక్టర్లు సాధారణ వైద్య సేవలకు దూరంగా ఉండటంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు వైద్యం కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. పలు ఓటీల్లో శస్త్రచికిత్సలు వాయిదా పడ్డాయి. వార్డుల్లో చికిత్స, రోగుల పర్యవేక్షణపై కూడా సమ్మె ప్రభావం కనిపించింది. దీంతో కొందరు రోగులు మెరుగైన వైద్యం కోసం డిశ్చార్జ్ తీసుకుని ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించినట్లు తెలిసింది. జూనియర్ డాక్టర్లు సమ్మెలో ఉండటంతో మూడు షిఫ్టుల్లో రోగుల పర్యవేక్షణపై భారం పెరిగింది. ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సర్వీస్ పీజీలు అత్యవసర వైద్య సేవలపై ప్రధానంగా దృష్టి సారించడంతో ఎఎంసీ అనుబంధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమ్మె ప్రభావం స్పష్టంగా కనిపించింది.

## వీఎంఆర్డీఏలో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవం

(7వ పేజీ తరువాయి)
నిధులు కేటాయించటం జరుగుతుందన్నారు. ఈ లక్ష్య సాధనలో సంస్థ అధికారులు, ఉద్యోగులు మరియు సిబ్బంది అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సౌకర్యాలు మరియు పారదర్శకమైన సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. వీఎంఆర్డీఏ ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలను అనుకున్న సమయంలో పూర్తి చేసి విశాఖ అభివృద్ధి పట్ల నిబద్ధతను చాటామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టబోతున్నామని పేర్కొన్నారు. మన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం అత్యంత కీలకమని, స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, సమర్థవంతమైన వనరుల వినియోగం మరియు బాధ్యతాయుతమైన పౌర జీవనం ద్వారా మన నగరం మరింత సుందరంగా, సురక్షితంగా, అభివృద్ధి చెందిన ప్రాంతంగా రూపుదిద్దుకునేలా ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని కోరారు. మన దేశ ఐక్యత, సమగ్రత, శాంతి, సౌభ్రాతృత్వం మరియు అభివృద్ధి కోసం అంతా కలిసికట్టుగా ముందుకు సాగుదామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ దాట్ల కీర్తి, కార్యదర్శి మురళీకృష్ణ, ఒ.ఎస్.డి. కృష్ణానాయక్, ఎస్టేట్ అధికారి దయానిధి, ప్రధాన గణాంకధికారి ఋషిబాబు, పర్యవేక్షక ఇంజనీర్లు మధుసూదన రావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రాంతీయత కంటే భారతీయతే ముఖ్యం : ఎంపీ శ్రీభరత్

(7వ పేజీ తరువాయి)
రాష్ట్రాలకు అండగా నిలవడం భారతీయ సంస్కృతిలోని గొప్పతనమని పేర్కొన్నారు. కృష్ణా నదిలో నీటి లభ్యత తగ్గినప్పటికీ చెన్నై తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం తన వాటా కంటే అధికంగా నీటిని విడుదల చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని శ్రీభరత్ అభినందించారు. ఇటువంటి నిర్ణయాలు రాష్ట్రాల మధ్య సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. దేశ సమగ్రత, ఐక్యత, పరస్పర సహకారమే భారతదేశ బలమని పేర్కొంటూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు చోడే పట్టాభిరామ్, కార్యదర్శి లొడగల కృష్ణ, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## 944 కుటుంబాలకు భూ హక్కుల పత్రాలు

(7వ పేజీ తరువాయి)
ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం.444 ద్వారా పీఎం పాలెం హౌసింగ్ బోర్డు భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించి, నాలుగు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపింది. దీంతో 40 ఏళ్లుగా భూములపై పూర్తి హక్కులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న 944 కుటుంబాలకు ఊరట లభించింది. 22-ఏ జాబితా నుంచి విముక్తి పొందిన అనంతరం లబ్ధిదారులు తమ ఆస్తులపై రిజిస్ట్రేషన్లు, విక్రయాలు, బదిలీలు తదితర లావాదేవీలను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించుకునే అవకాశం కలిగిందని మంత్రి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేళ వేలాది మందికి సొంత ఆస్తులపై పూర్తి హక్కులు కల్పించడం ప్రభుత్వ ప్రజా సంక్షేమానికి నిదర్శనమన్నారు. జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, రెవెన్యూ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా విజయవంతంగా 'వనం-మనం' మెగా ప్లాంటేషన్ డ్రైవ్

**విశాఖ జిల్లా కోర్టులో మొక్కలు నాటిన ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు**

విశాఖపట్నం, ఆగస్టు 15 (ప్రభాత వార్త-లీగల్):




జాతీయ మానవ హక్కుల పరిరక్షణ ఫోరం (ఎన్‌హెచ్‌ఆర్‌పీఎఫ్) ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన 'వనం-మనం' మెగా ప్లాంటేషన్ డ్రైవ్ విజయవంతంగా ముగిసింది. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ సమతుల్యత సాధించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఎన్‌హెచ్‌ఆర్‌పీఎఫ్ వ్యవస్థాపకులు, చైర్మన్, సీఈఓ టి.ఎస్. రామచంద్ర నాయుడు పర్యవేక్షణలో దేశంలోని వివిధ జిల్లాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం జిల్లా కోర్టులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన, సెషన్స్ న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు ముఖ్య అతిథిగా హాజరై మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీఎల్ఎస్ఏ న్యాయమూర్తులు, ఇతర న్యాయమూర్తులు, బార్ సభ్యులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని న్యాయమూర్తులు పిలుపునిచ్చారు. ఎన్‌హెచ్‌ఆర్‌పీఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. మాధవీలత కార్యక్రమాన్ని పర్యవేక్షించి విజయవంతంగా నిర్వహించారు.




## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పాడేరు,ఆగస్టు15,ప్రభాతవార్త:

దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరిం చుకొని పాడేరుపట్టణం లోచలపుట్టు అంగన్వాడీ సెంటర్, పాడేరు పంచాయతీ కార్యాలయం, సినిమా హాల్ సెంటర్ బాడీ కేర్ జిమ్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్ర మంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి విశాఖ వెస్ట్ నియోజకవర్గం అబ్జర్వర్ కొట్ట గుల్లి సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో సుబ్బారావు మాట్లాడుతూ స్వతంత్రం కోసం పోరాడిన యోధులని స్మరించుకుంటూ భావితరాల్లో పిల్లలందరూ మంచి భవిష్యత్తు ఉండాలని సుబ్బారావు స్కాంక్షించారు. కార్యక్రమంలో జనపరెడ్డి రమేష్, అతిధి రాము, ఇక్బాల్, జిమ్ కోచ్ సూర్య,అంగన్వాడి టీచర్ విజయ, ఆశా వర్కర్ చిన్న తల్లి, విజయ, సుబ్బలక్ష్మి, రవి, బాలన్న, భూషణ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ

### ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాల అందజేత

పాడేరు,ఆగస్టు15,ప్రభాతవార్త:



స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పాడేరు ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమానికి ముందుగా ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ మన్యం వీరులు స్వాతంత్ర్య సమరయోధులైన అల్లూరి సీతారా మరాజు, గాంగంతం దొర, బిర్సముండా గార్ల విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.వివిధ శాఖల్లోప్రతిభ కనబరిచి, సేవలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఐటీడీఏ అధికారులు, సిబ్బందికి ప్రాజెక్ట్ అధికారి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాలను అందజేశారు. అధికారులు మరిన్ని సేవలు అందించి, శాఖకు ఈ ప్రాంతానికి మంచి పేరు తేవలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓలు , పరిపాలన అధికారి, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, స్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

పాడేరు,ఆగస్టు15,ప్రభాతవార్త:



80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు శాసన సభ్యులు తెలియజేశారు. ఈ వేడుకల్లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తడబారికి సురేష్ కుమార్,వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు కిల్లో ఊర్వశి రాణి, ఐటీ విభాగం జిల్లా అధ్యక్షులు కూడా సుబ్రమణ్యం, మాజీ సర్పంచులు పాంగి నాగరాజు, మినుముల కన్నపాత్రుడు, మాజీ జుఖిఎం అధ్యక్షురాలు లకే రామ సత్యవతి, పార్టీ నాయకులు బూర మహేష్, దుద్దు లక్ష్మీజీ, కొండబాబు, తుబురు బాలు, కిళ్ల శంకర్, అరికట్ల అంజి, నాయుడు , శరత్, దీన్ కుమార్,మోదమాంబ హై స్కూల్ విద్యార్థులు, వైఎస్ఆర్సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జెండాను ఆవిష్కరించిన అసిస్టెంట్ సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింగరావు

పాడేరు,ఆగస్టు15,ప్రభాతవార్త:



పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. వైద్యులు వైద్య సిబ్బందితో కలిసి ఈ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆసుపత్రి అసిస్టెంట్ సూపరింటెండెంట్ డాక్టర్ తమర్బ నర్సింగ రావు జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలను అందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను డా.నరసింగరావు అందజేశారు. సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు , ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఎర్రయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పాడేరు,ఆగస్టు15,ప్రభాతవార్త:



అనంతగిరి మండలం పినకోట ప్రభుత్వ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కమిటీ చైర్మన్ వంతాల రవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రవికుమార్ మాట్లాడుతూ ఆగస్టు 15 దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. జాతిపిత మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, అల్లూరి సీతారామరాజు, గంటందొర తదితరులు బ్రిటిష్ వారిపై సాగించిన పోరాటాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు విద్యాకమిటి చైర్మన్ వంతాల రవి, ఉపాధ్యాయురాలు జి. ధర్మవతి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు. అనంతరం 5వ తరగతి విద్యార్థినులు భవ్యశ్రీ, రూతు, మేఘన, శ్రావణిశ్రీ, నాగమణి ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కళ, తల్లిదండ్రులు కె. గీత, మోద, సిబ్బంది ఉమా, పార్వతమ్మ, శ్రీదేవి, జలజాక్షి, తదితరులు పాల్గొన్నారు.

## జీసీసీ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,ఆగస్టు15,ప్రభాతవార్త:



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నంలోని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ప్రధాన కార్యాలయంలో ఎండీ శోభిక ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం జీసీసీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు "బెస్ట్ ఎంప్లాయీ" మెడల్‌తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. జీసీసీ ఏర్పాటైన అనంతరం ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులకు ఈ విధంగా బెస్ట్ ఎంప్లాయీ అవార్డులు అందించడం ఇదే తొలిసారి అని ఉద్యోగులు పేర్కొన్నారు. ఉద్యోగుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఎండీ శోభికలకు ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగుల్లో మరింత ఉత్సాహం, బాధ్యత పెంచేలా ప్రతిభను గుర్తించి అవార్డులు అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాల ప్రదర్శన

పాడేరు,ఆగస్టు15,ప్రభాతవార్త



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించిన వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రదర్శన అన్ని వర్గాల ప్రజలను ఆకట్టు కున్నాయి.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పంద్రాగస్టు వేడుకలు

పాడేరు,ఆగస్టు15,ప్రభాతవార్త:



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వచ్ఛభారత్,, విక్షిత్ భారత్‌కు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు. విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శ్రీనివాస్ పాత్రుడు మాట్లాడుతూ.... గిరిజన ప్రాంతంలో ఉన్న స్వాతంత్ర సమరయోధులను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియజేశారు. ఐక్యు ఏసి కోఆర్డినేటర్ పి కోటేశ్వర రావు మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, మన్య ప్రాంతానికి చేసిన కృషిని కొనియాడారు. స్వతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు ప్రిన్సిపాల్ ద్వారా బహుమతులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ జానకిరామ్, డాక్టర్ సునీత, జిల్లా నోడల్ ఆఫీసర్ జి గౌరీ శంకర్, ఇవి జయలక్ష్మి, రాధా కుమారి శంకర్రావు ధర్మారావు బాలరాజు అశోక్, పి కామేశ్వరరావు, మత్స్య.రాజు మణికుమార్ అప్పలనాయుడు నగేష్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు స్వాతంత్ర్య ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ముంచంగిపుట్టు, ఆగస్టు 15, (ప్రభాతవార్త):



నిరుపేద కుటుంబాలకు స్వాతంత్ర ఫలాలు అందించడమే కోటమ్మ ప్రభుత్వ లక్ష్యమని పాడేరు డివిజన్ నాయకులు దారెల మాజీ సర్పంచ్ పాంగి పాండురంగస్వామి అన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామపంచాయతీలో మాజీ సర్పంచ్ పాంగి పాండురంగస్వామి ఆధ్వర్యంలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు .దారెల సచివాలయంలో గన్నేడ స్కూల్ మరియు దారెల స్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. 80వ,స్వాతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథిగా దారెల పంచాయితీ మాజీ సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి పాల్గొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది మాజీ ఎంపీటీసీ పాంగి మల్లికార్జున్,శ్రీదేవి,రామ సిద్ధార్థ గ్రామ నాయుడు పాంగి వైకుంఠం,గ్రామ పెద్దలు పాంగి దేవేంద్రుడు,గడుతుల బుజ్జి,తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### మహనీయుల త్యాగాలను స్మరించుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు




అరకులోయ, ఆగస్టు 15, ప్రభాతవార్త :

అరకులోయ మండలం లో శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం తో పాటు, మండలంలోని మాదల పంచాయతీ కేంద్రంలోనూ , బట్టివలసలోని పాఠశాలలో టిఆర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కరప్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనూ, సిపిఎం, గిరిజన సంఘం కార్యాలయం, బి వి కె లోనూ, నవజీవన్ నిరాశ్రిత పిల్లల సేవా కేంద్రంలోనూ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోనూ వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు , అధికారులు, సిబ్బంది, ప్రజలు దేశభక్తి భావంతో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయా కార్యక్రమాల్లో తహసిల్దార్ రాజా శ్రీధర్, ఎంపీడీవో వీసం ప్రసాద్ , సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ కోటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు, సిపిఎం, గిరిజన సంఘం నాయకులు మగ్గన్న, రామారావు, టి ఆర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కరప్షన్ అసోసియేషన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రెటరీ, మండల చైర్మన్ వంతల ప్రసాద్ , ఎంపీపీ రంజపల్లి ఉషారాణి , వైస్ ఎంపీపీ కిలో రామన్న, ఆర్ఐ శంకర్రావు , వి ఆర్ ఓ కళ్యాణ్, బీవీకే ప్రిన్సిపల్ వెంకటరావు, కరెస్పాండెంట్ కాపుగంటి కృష్ణారావు, నవజీవన్ నిరాశ్రత పిల్లల సేవా కేంద్రం నిర్వాహకులు జలంధర్ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కి స్ఫూర్తిదాయక ప్రశంసాపత్రం

అరకులోయ, ఆగస్టు 15, ప్రభాతవార్త :



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. కుసుమ కుమారికి విద్యా రంగంలో చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ, మహిళలు విద్యను అభ్యసిస్తే ఏదైనా సాధించగలరనే ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థినుల్లో నింపుతున్నందుకు "స్ఫూర్తిదాయక ప్రశంసా పత్రం" లభించింది. అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు ప్రస్తుతం జిల్లా టూరిజం అధికారిగా పనిచేస్తున్న పి. చలపతిరావుకి విద్యారంగంతో పాటు పర్యాటక రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ "ఉత్తమ ప్రశంసా పత్రం" లభించింది. ఈ మేరకు శనివారం ప్రశంసా పత్రాలను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ టీ. నిశాంతి చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, విద్యార్థినులు అభినందనలు తెలిపారు.

## కొత్తభల్లుగుడ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అరకు రూరల్, ఆగస్టు 15, ప్రభాత వార్త :

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తభల్లుగుడ ప్రభుత్వ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరకు లోయ మండల విద్యాశాఖ అధికారిణి-2, కొత్తభల్లుగుడ పంచాయతీ ప్రత్యేక అధికారిణి పి. భారతీరత్నం హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ మొత్తాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. సుబ్బారావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. సందర్భంగా పాఠశాల తరఫున పి. భారతీరత్నంకు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి జె. సింహాచలం, యం. సింహాద్రి, ఎల్.బి. మాధవి, బి. కామేశ్వరరావు, రమేష్, ప్రమీల, ఎస్. ఏలేశ్వరరావు, రామచందోర్, కె. రమేష్, ఎస్. రవికుమార్, పెసా కమిటీ సభ్యులు, ఉపాధ్యక్షులు గిరి, జె. లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ముంచంగిపుట్టు, ఆగస్టు 15, (ప్రభాతవార్త):



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల మాతా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ కార్యాలయం ఆవరణలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో సిడిపిఓ యు. విమల కుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలువురు చిన్నారులకు బిస్కెట్లు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల కబంధహస్తాల నుండి భారతదేశాన్ని కాపాడేందుకు స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాలను త్యాగం చేసి మనకు స్వాతంత్రాన్ని మనకు అందించారని. అటువంటి త్యాగమూర్తులను మనం నిత్యం స్మరించుకోవాలి అని, వారి త్యాగాలు వృధా కాకుండా వారి అడుగుజాడల్లో నడవాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు సమరెడ్డి రాజేశ్వరి, ఎస్ కొండమ్మ, సిహెచ్ వరహాలమ్మ, సిహెచ్ వర్ణ, సీనియర్ అసిస్టెంట్ మత్తయ్య, లాక్ కోఆర్డినేటర్ వి. సురేష్, అంగన్వాడీ కార్యకర్తలు, డి. సూర్యలక్ష్మి (సుజాత), ఎస్ కాంతమ్మతో పాటు పలువురు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పాఠశాలల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



ముంచంగిపుట్టు , ఆగస్టు 15 ,(ప్రభాతవార్త):

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల మారుమూల గిరిజన గ్రామాల్లో పంద్రాగస్టు పురస్కరించుకొని మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అత్యంత మారుమూల బరడా పంచాయతీ వాంద్రంగుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏకోపాధ్యయుడు ఎల్. అవినాష్ ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామస్తులు విద్యా కమిటీ చైర్మన్ మరియు సభ్యులు గ్రామస్తులు పాఠశాల ఆవరణలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అవినాష్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి పొంది స్వాతంత్ర దినోత్సవం రావడం జరిగిందని. స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ,సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు,భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఝాన్సీ రాణి లక్ష్మీ బాయ్ వంటి ఎందరో మహనీయులు తమ జీవితాలను దేశం కోసంబి అర్పించారు. కార్యక్రమంలో ఎస్ ఎంసి చైర్మన్ జి.సిబో తోపాటు విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలు సంతోషమే కూటమి ప్రభుత్వానికి ముఖ్యం

అరకులోయ, ఆగస్టు 15, ప్రభాతవార్త :



ప్రజల ముఖాల్లో సంతోషం చూసేందుకు ప్రభుత్వం ఎంతవరకు అయినా శ్రమిస్తుందని, ఆ విషయంలో వెనకడుగు వేయబోమని తెలుగు దేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి , ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ డాక్టర్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. ప్రజల జీవనస్థితిగతులు మార్చేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని దానిలో భాగంగానే అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. అరకులోయ మండలం ఎండపల్లి వలస ఏపీఆర్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు చైర్మన్ దొన్ను దొర ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం స్వీకరించారు. అనంతరం పిల్లలతో కలిసి సాహ పంక్తి భోజనం చేసి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నిరంతరం శ్రమిస్తుందన్నారు. దానికోసం అన్ని విధాలుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని చెప్పారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు

ముంచంగిపుట్టు, ఆగస్టు 15, (ప్రభాతవార్త):



మండలంలో పలు శాఖలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని శనివారం పాడేరులో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అల్లూరి సీతారామరాజు కలెక్టర్ టి. నిశాంతి చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారాలు అందుకున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న గిరిడ మురళీకృష్ణ, కించాయి పుట్టు సచివాలయ పరిధిలో మహిళా పోలీసుగా విధులు నిర్వహిస్తున్న భార్గవి ప్రసన్న, విద్యుత్ శాఖలో పెద్దబయలు సెక్షన్, ముంచంగిపుట్టు సెక్షన్ల లైన్ ఇన్స్పెక్టర్ ఎల్ యు ఎస్ ఎం రావుకు వారు విధి నిర్వహణలో కనబరిచిన ప్రతిభ మరియు సేవలను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్స వం నాడు తాము ఉత్తమ సేవా పురస్కారాలు తీసుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని మరింత రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని వారు పేర్కొన్నారు.

## జిల్లాలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు








పాడేరు,ఆగస్టు15,ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ప్రశాంతమైన పండుగ వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమం తలారి సింగి స్కూల్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు బలగాల గౌరవ వందనం స్వీకరించిన జిల్లా కలెక్టర్ టి.నిషాంతి అనంతరం కలెక్టర్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, శాఖలవారీగా సాధించిన ప్రగతిని నివేదికను వివరంగా చదివి వినిపించారు.జిల్లా సంస్కృతి, ప్రగతి మరియు వివిధ ప్రభుత్వ శాఖల పనితీరును ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన అభివృద్ధి శకటాలు ఆకట్టుకున్నాయి. జిల్లాలో అభివృద్ధి పథంలో ముందుండి సేవలందించిన జిల్లా వైద్యారోగ్య శాఖ సకటాంకు మొదటి బహుమతీగా , రెండవ బహుమతిగా వ్యవసాయ శాఖ, మూడోవ బహుమతిగాఅటవీ శాఖ, నాలుగో బహుమతిగా గృహ నిర్మాణ శాఖ, ఐదో బహుమతిగా విద్యుత్ శాఖలు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను పొందాయి.

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి సాంస్కృతిక నృత్యాలు అందరినీ అలరించాయి. సంస్కృతి కార్యక్రమాలతో కనుల విందు గా ప్రదర్శించిన స్కూలు విద్యార్థులకు మొదటి బహుమతిగా జి టీ డబ్ల్యు ఏ స్కూల్ పెద్దగరువు, రెండవ బహుమతిగా జి టి డబ్ల్యూ ఏ హెచ్ గర్ల్స్ స్కూల్ లోచలిపుట్టు, మూడవ బహుమతిగా జి టి డబ్ల్యూ ఏ హెచ్ గర్ల్స్ స్కూల్ తలరసింగి, నాలుగో బహుమతిగా చిల్డ్రన్ హోమ్ పాడేరు చింతపల్లి విద్యార్థులకు, ఐదో బహుమతిగా గౌతం స్కూల్ పాడేరు వారికి జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

### డాగ్ స్క్వాడ్ ప్రతిభ

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ సునకం ప్రదర్శించిన విన్యాసాలు, శాంతిభద్రతల రక్షణలో వాటి ప్రతిభ, పూల బొకేతో ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ వారికి గౌరవ వందనం తెలిపిన విధానం, ప్రేక్షకులను అబ్బురపరిచింది.

### స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, జిల్లాలోని స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను కలెక్టర్ ఘనంగా శాలువా జ్ఞాపికలతో సన్మానించారు.

జిల్లాలో 190 మందికి ఉత్తమ అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలులి

జిల్లాలో తమ విధుల్లో అత్యుత్తమ పనితనం కనబరిచిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి 190 మంది కి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.

### శాఖల ప్రదర్శన స్టాళ్లు

జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు తమ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనా స్టాళ్లను కలెక్టర్ పరిశీలించి, స్టాల్స్ ఏర్పాటుచేసిన శాఖల అధికారులను జ్ఞాపికాలతో అభినందించారు. వేడుకల్లో స్వతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్కూల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అరకు రూరల్, ఆగస్టు 15, ప్రభాత వార్త :

అరకు లోయలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు లోయ సీఐ ఏ. కోటేశ్వరరావు సెయింట్ జోసెఫ్ స్కూల్ అండ్ కాలేజీలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ బిందు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అరకు లోయ పోలీస్ స్టేషన్ సీఐ ఏ. కోటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన అనంతరం విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, పోలీసు సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సీఐ ఏ. కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి పోరాటం, దేశభక్తి, త్యాగాల గురించి విద్యార్థులకు వివరించి, దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. అరకులోయ ఎస్సై టీ. మల్లేశ్వరరావు, పోలీసు సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

డుంబ్రిగుడ ,ఆగస్టు 15, ప్రభాతవార్త:



కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలను నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలల్లో సచివాలయలలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఉత్సహ భరితంగా నిర్వహించారు. ఆయా కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు నాయకులు మాట్లాడుతూ హాజరైన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర సమరయోధులు త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు దేశభక్తి క్రమశిక్షణ మానవత విలువలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ముందుగా విద్యార్థని విద్యార్థులు కలిసి దేశభక్తి గేయలతో ఉతేజపారిచా రు. పాఠశాలల్లో నిర్వహించిన ఆటలు పాటలు సంస్కృతిక కార్యక్రమాలు పలు రకాల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంపీపీ ఈశ్వరి, జడ్పిటిసి జానకమ్మ, ఎంపీడీవో లాలం సీతయ్య, స్థానిక ఎంపీటీసీ ఎం గీతా, అధికార యంత్రాంగం విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న డాగ్ షో..విద్యార్థుల నృత్య ప్రదర్శన



పాడేరు,ఆగస్టు15,ప్రభాతవార్త:

80వ స్వాతంత్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తలారిసింఅగి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మైదానంలో నిర్వహించిన డాగ్ షో ప్రదర్శన,కలెక్టర్ కు డాగ్ పూల బోకే అందించడం,డాగ్ రన్నింగి జంపింగ్ దృశ్యాలు,విద్యార్థినీ విద్యార్థుల గేయ నృత్య ప్రదర్శనలు, విద్యార్థుల నృత్య ప్రదర్శన,డ్రోన్ ద్వారా మారు మూల గిరిజన గ్రామాలకు చేరవేస్తున్న మందుల దృశ్య ప్రదర్శన..ఇలా అనేక ప్రదర్శనలు దినోత్సవ వేడుకల్లో అందర్నీ కట్టి పడేశాయి.




## అక్షర భారతం సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



రాంబిల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త: మండలంలో అక్షర భారతం సొసైటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న అన్ని పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అక్షర భారతం సొసైటీ చైర్మన్ మైలపల్లి రమణ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి యువత, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం జెండా ఆవిష్కరణకు మాత్రమే పరిమితం కాకుండా దేశం పట్ల ప్రతి ఒక్కరిలో బాధ్యత, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించే రోజుగా జరుపుకోవాలని పేర్కొన్నారు. సమాజంలో విద్య, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే అక్షర భారతం సొసైటీ లక్ష్యమని తెలిపారు. సొసైటీ సభ్యులు, స్థానిక ప్రజలు, యువత, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## పెదబోదుగల్లం హైస్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(నక్కపల్లి, ప్రభాతవార్త) మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్.ఎమ్ ఎస్.జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ మహబూబ్ నిషా చేతులమీదుగా పతాకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఉద్దేశాన్ని హెచ్ ఎమ్.జయశ్రీ, తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు విద్యార్థులకు వివరించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో గత సంవత్సరం పదవతరగతి లో స్కూల్ ఫస్ట్, సెకండ్ సాధించిన చిన్నారులకు విశ్రాంత ఉపాధ్యాయురాలు ఎ.వి.ఎల్.ఎన్.కుమారి నగదు పురస్కారం అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు గ్రామపెద్దలు చేతులమీదుగా బహుమతులను అందజేశారు. సమావేశంలో మాజీ సర్పంచ్ మనిషా బేగం, గ్రామపెద్దలు ఖాళీషా, బషీర్, ఈశ్వరరావుతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.పాల్గుణరావు, వి.పద్మావతి, నాగేశ్వరరావు,మాతా సత్యనారాయణ, పి.డి.ఎమ్.అమ్మాజీ పాల్గొన్నారు.

## సామలింగపాలెంలో ఘనంగా..



ఎలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని సామలింగపాలెం గ్రామంలో 80 స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనసేన మహిళా నాయకురాలు కర్రీ ఝాన్సీ పాల్గొని జెండా ఆవిష్కరించి జెండా వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కర్రీ ఝాన్సీ మాట్లాడుతూ ఈరోజు స్వాతంత్రం గా బతుకుతున్నాం అంటే స్వతంత్రం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుల త్యాగఫలమని అన్నారు. వారి పోరాట ఫలితంగానే స్వతంత్రం వచ్చిందని ఎప్పటికీ వారి ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు



(నక్కపల్లి, ప్రభాతవార్త) ప్రతి ఒక్కరం పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని ఉద్దేశంతో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగామండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం , నర్సీపట్నం డి ఎల్ డి వో. కిషోర్ కుమార్ , జిల్లా ఫిషరీస్ అధికారి విజయ ,టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్ , ఎంపిడిఓ చలపతి రావు , మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణ రావు , బిజెపి మండల అధ్యక్షులు పోలినాటి నానాజీ , వేంపాడు పిఏసిఎస్ అధ్యక్షులు వెలగా శ్రీనివాసరావు , బిజెపి జిల్లా నాయకులు కోసూరి శ్రీను , మండల పరిషత్ కార్యాలయ ఏవో దెందుకూరు సీతారామరాజు, శెట్టి సత్యనారాయణ, తదితరులు చేతుల మీదుగా మొక్కలు నాటారు.

## వేంపాడు పాఠశాలలో గ్రంథాలయం



(నక్కపల్లి ,ప్రభాతవార్త): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంపాడులో పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయురాలు మారమ్మ అధ్యక్షతన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కమిడి బాబూరావు నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. తెలుగు సహోపాధ్యాయుడు మోహన్‌రావు మాట్లాడుతూ నేటి విద్యార్థులు సోషల్ మీడియా చరవాణిలో బందీ అయి పోయారని వారిని పుస్తక పఠనంవైపు మళ్ళించాలనే ఉద్దేశంతో వేంపాడు ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.పాఠశాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు లో బ్యాంక్ సత్యం కుమారుడు వెంకటపతి రాజు గ్రంథాలయ పుస్తకాల ఏర్పాటు నిమిత్తం ఐదు వేల రూపాయల , గుడాల దావీదు కుమారుడు నవీన్ 5000, మాజీ ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు , 3000 ,పల్లా రాం బాబు 3000 పుస్తకాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.పాఠశాల అభివృద్ధిలో గ్రామ పెద్దల సహాయ సహకారాలు మరువలేనివి అని వారికి పాఠశాల బోధన సిబ్బంది తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## మొక్కలు నాటిన చిరు అభిమానులు




(నక్కపల్లి, ప్రభాతవార్త): మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవ వారోత్సవాలు సందర్భంగా నక్కపల్లి బాలిక ఉన్నత పాఠశాలలో మెగా ఫ్యాన్స్ ఉత్తరాంధ్ర నిర్వాహకులు మీగడ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, తోపాటు కూటమి నాయకులు కోసూరి శ్రీనివాసరావు, పోలినాటి నానాజీ, పెద్దిరెడ్డి రమేష్, అడ్దూరి శ్రీను, దేవవరపు లోవరాజు, అల్లాడ తాతారావు, నల్లల నరేష్ ,హనుమంతు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులు



(నక్కపల్లి, ప్రభాతవార్త) : రాజయ్యపేట ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులు అందజేశారు. గతంలో ప్రకటించిన విధంగానే కోడ భవాని మొదటి బహుమతిగా 5,000, కిల్లి దుర్గాప్రసాద్ రెండో బహుమతిగా 3,000, గరికిన శరణ్య మూడో బహుమతిగా 2,000 చొప్పున వారిని 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అందజేశారు. రాజయ్యపేట టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు స్వయంగా విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఎలిమెంటరీ పాఠశాలకు సహకరించిన గంగరాజును పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లక్ష్మీ, మాజీ సర్పంచ్ పిక్కి అప్పలనర్స, ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, యూనిట్ ఇంచార్జీ వాసుపల్లి శివాజీ, చోడిపల్లి అప్పలరాజు, చిన్నారి, కిరణ్, గుర్రన్న ,కామేష్, కోటి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు



(నక్కపల్లి, ప్రభాతవార్త): ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పలువురు రాజకీయ ప్రముఖులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఎంపీడీవో కే. చలపతిరావు, తాసిల్దార్ చిన్ని కృష్ణ, ఎంఈఓ నరేష్, ఏవో దెందుకూరు సీతారామరాజు, ఏపీవో భాగ్యలక్ష్మి, ఈవో పీవీపీ రాజశేఖర్, మాజీ వార్డు సభ్యులు దేవవరపు సత్తయ్య, తదితరులు ఉన్నారు.

## ఎలమంచిలి నియోజకవర్గంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

### ఎమ్మెల్యే విజయకుమార్ జెండా ఆవిష్కరణ, ఉద్యోగస్తులకు అవార్డుల ప్రదానం



ఎలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త: పట్టణంలోని 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం, కొత్తపేట జడ్పీ హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నియోజకవర్గ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎలమంచిలి నియోజకవర్గంలోని విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ఎమ్మెల్యే చేతులమీదుగా ఉత్తమ సేవా అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఏఈ గణపతి సుబ్బారావును ప్రత్యేకంగా అభినందిస్తూ మీలాంటి అధికారి ఉండటం ఎలమంచిలి మున్సిపాలిటీ ప్రజలు చేసుకున్న అదృష్టమని మంచినీటికి ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపది మీద ఆ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. తాసిల్దార్ కార్యాలయంలోనూ కొత్తపేట జడ్పీ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తపేట జడ్పీ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలోని విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, తాసిల్దార్ వరహాలరావు, మున్సిపల్ ఏఈ లు గణపతి సుబ్బారావు, నానాజీ, సెండ్ చేసిన అధికారి పల్లా శ్రీనివాసరావు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం ప్లస్ ఇంచార్జ్ కరణం రవికుమార్, జనసేన నాయకులు గుర్రాల శేఖర్ ,కోటారు శ్రీనివాసరావు, లంక ఉదయ్, బీశెట్టి శివ, గంధం శివ, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం



ఎలమంచిలి,ఆగస్టు 15, ప్రభాతవార్త: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎలమంచిలి నియోజకవర్గ కేంద్రంలో భారీ హర్ ఘర్ తిరంగా" ర్యాలీ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఎలమంచిలి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు భారీ ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు. సుమారు 400 మంది కూటమి శ్రేణులు, విద్యార్థులు కలిసి 300 మీటర్ల జాతీయ జెండాతో బైక్ ర్యాలీ నిర్వహించి "భారతమాతకు జై" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. 300 మీటర్ల భారీ జాతీయ జెండాతో బైక్ ర్యాలీ 400 మంది కూటమి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సైనిక ఉద్యోగుల ఆధ్వర్యంలో..



ఎలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని కొత్త ఎర్రవరం పలుమేరమ్మ గుడి సమీపంలోని శ్రీ గణేష్ మాజీ సైనికు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ ధనుంజయరావు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ మాజీ సైనికుల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న చాలా ఆనందంగా ఉందన్నారు. భారతదేశాన్ని రక్షించడం కోసం బోర్డర్ వద్ద ఎంతో కష్టాలతో తమ ఉద్యోగాన్ని విధులు నిర్వహించిన సైనికు ఉద్యోగస్తులు పదవీ విరమణ పొందిన తర్వాత కూడా అదే తరహాలో ఉండడం సైనికు ఉద్యోగులకి చెందిందన్నారు. ప్రతి ఒక్కరూ సమాజం పట్ల కృతజ్ఞతా భావంతో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో గణేష్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ అధ్యక్షులు కే బుచ్చిరాజు సభ్యులు మాజీ సైనిక ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు



(నక్కపల్లి, ప్రభాతవార్త): నక్కపల్లి పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఎగురవేశారు. ఈ సందర్భంగా 80 సంవత్సరాల స్వాతంత్ర ఫలాలపై మాట్లాడారు. జడ్పిటిసి గోసాల కాసులమ్మ, ఎల్లేటి సత్యనారాయణ,పార్టీ నాయకులు అల్లాడ కొండబాబు, నవర నూకరాజు శర్మ, దేవరపు వెంకట సత్తయ్య, మత్స్యకారుడు నూకరాజు, టైలర్ బుజ్జి, నూడిల్స్ శ్రీను, మీసాల సత్తిబాబు, తదితరులు ఉన్నారు.

## ఎంపీడీవో చలపతిరావుకు ఘన సత్కారం



(నక్కపల్లి, ప్రభాతవార్త): నక్కపల్లి సచివాలయం వద్ద ఈవో పీవీపీ రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ అధికారిగా ప్రశంసలు అందుకున్న ఎంపీడీవో కే. చలపతిరావును గ్రామానికి చెందిన పెద్దలు వీసం రామకృష్ణ, కొప్పిశెట్టి వెంకటేష్ నా చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నవర నూకరాజు శర్మ, కొల్నాటి అప్పారావును సత్కరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి గోసల కాసులమ్మ, కోసూరి శ్రీనివాసరావు, పోలినాటి నానాజీ, అల్లాడ కొండబాబు, దేవరపు వెంకట సత్తయ్య, కర్రీ వెంకట సత్యనారాయణ ( కేవీ) మీసాల సత్తిబాబుతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## వాడవాడలా రెపరెపలాడిన జాతీయ జెండా



కసింకోట, ఆగస్టు 15, ప్రభాతవార్త; స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శనివారం మండలంలోని వాడవాడలా ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. పాఠశాలల్లోని విద్యార్థులతో పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేడుకలలో అధికారులు ఉపాధ్యాయులు స్వాతంత్ర దినోత్సవ వేడుకల విశిష్టతను తెలియజేశారు. విద్యార్థులతో జాతీయ గీతాలు ఆలపించారు. జాతీయ జెండాను ఉత్సాహంతో ఎగరవేశారు. అనంతరం మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాలల్లోని పాఠశాలల అభివృద్ధి కమిటీ చైర్మన్లు పతాకావిష్కరణ చేశారు. కసింకోడు పోలీస్ స్టేషన్లో సీఐ అల్లు స్వామి నాయుడు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కలగలక్ష్మి గుణ నాయుడు, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అప్పారావు జాతీయ జెండాను ఎగరవేశారు.

## ఆర్డీవో కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

(నక్కపల్లి, ప్రభాతవార్త): నూతనంగా ఏర్పడిన ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు రెవిన్యూ డివిజన్ కార్యాలయం వద్ద 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆర్డీవో రామలక్ష్మి ఎగురవేశారు. అనంతరం 80 వ స్వాతంత్ర దినోత్సవానికి సంబంధించి సాధించిన అనేకమైన విషయాలను తెలియజేశారు. విధి నిర్వహణలో ఉత్తమ అధికారులుగా గుర్తింపు పొందిన వారికి సత్కరించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఎస్ .రాయవరం మండలంలోని తాసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాలతో పాటు ప్రభుత్వం ఉన్నత, ఎలిమెంటరీ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు



రాంబిల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త: మండలంలోని వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, ఎలమంచిలి నియోజకవర్గ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్మరించుకున్నారు. వారి త్యాగాలు, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్ర అభివృద్ధికి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ కోర్టులో 186 మంది రైతుల పరిహారం డిపాజిట్

### రూ6.45 కోట్ల పరిహారం జమ - ఎకరాకు రూ 14.17 లక్షలు చొప్పున..



రాంబిల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త: ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్ఈజెడ్) రెండో విడత భూసేకరణలో భాగంగా గొరపూడి పంచాయతీ పరిధిలో భూములు కోల్పోతున్న 186 మంది రైతులకు చెల్లించాల్సిన పరిహారం మొత్తాన్ని ఆర్అండ్ఆర్ కోర్టులో డిపాజిట్ చేసినట్లు ఇన్‌చార్జి తహసిల్దార్ పీవీ రత్నం తెలిపారు. మొత్తం 45.50 ఎకరాల భూమికి సంబంధించి సుమారు రూ.6.45 కోట్లను ఈ నెల 13న కోర్టులో జమ చేసినట్లు పేర్కొన్నారు.భూసేకరణకు సంబంధించి పరిహారం పెంపు కోరుతూ కొంతమంది రైతులు భూములు ఇచ్చేందుకు నిరాకరించి హైకోర్టును ఆశ్రయించారని తహసిల్దార్ తెలిపారు. ఈ కేసులో పరిహారం పెంపు అంశంపై ఆర్అండ్ఆర్ కోర్టును ఆశ్రయించాలని హైకోర్టు సూచించినట్లు చెప్పారు. అయితే సంబంధిత రైతులు ఆర్అండ్ఆర్ కోర్టును ఆశ్రయించకపోవడంతో వారికి ముందుగా నోటీసులు జారీ చేసి, అనంతరం నిబంధనల ప్రకారం పరిహారం మొత్తాన్ని కోర్టులో డిపాజిట్ చేసినట్లు వివరించారు. రైతులు పరిహారం స్వీకరించేందుకు ముందుకు వస్తే, ఏపీఐఐసీ భూసేకరణ విభాగం ద్వారా ఎకరాకు రూ.23 లక్షల చొప్పున పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని పీవీ రత్నం తెలిపారు. గొరపూడి ప్రాంతంలో మొత్తం 415 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉండగా, ఇప్పటివరకు పది ఎకరాలకు మాత్రమే రైతులకు పరిహారం చెల్లించినట్లు చెప్పారు.మిగిలిన భూముల రైతులు పరిహారం స్వీకరించేందుకు ముందుకు వస్తే వారికి కూడా నిబంధనల మేరకు త్వరితగతిన పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తహసిల్దార్ తెలిపారు. భూసేకరణ ప్రక్రియను సమన్వయంతో పూర్తి చేసేందుకు రెవెన్యూ, ఏపీఐఐసీ అధికారులు చర్యలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.

## హోంమంత్రి చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్న పలువురు అధికారులు







(నక్కపల్లి, ప్రభాతవార్త) : జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శనివారం జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలానికి చెందిన పలువురు అధికారులు ఉత్తమ అధికారులుగా వారి సేవలను గుర్తించి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆధ్వర్యంలో ప్రశంసలు అందజేశారు. తాసిల్దార్ చిన్ని కృష్ణ, సీఐ జూ రెడ్డి మురళి, మండల పరిషత్ ఏవో దెందుకూరి సీతారామరాజు, ఆర్డబ్ల్యుఎస్ జేఈ శివప్రసాద్, నియోజకవర్గ పరిపాలన విభాగం నకు చెందిన మారంపూడి జయరాం, పంచాయతీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్, సత్యం, చిన్నమనాయుడు, అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణితోపాటు పలువురు భాగాలకు చెందిన వారు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వీరిని మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అట్టహాసంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### పలుచోట్ల విద్యార్థుల వినూత్న కార్యక్రమాలు



(నక్కపల్లి, ప్రభాతవార్త): మండలంలోని 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పలుచోట్ల అట్టహాసంగా శనివారం నిర్వహించారు. కొంతసేపు వర్షం కొంత ఇబ్బందులు కలిగించినప్పటికీ ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకొని జెండా తడవకుండా ఉండేటట్లు ప్రయత్నించి వర్షం తగ్గిన వెంటనే జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని ఎలిమెంటరీ, ఉన్నత పాఠశాలలో ఆయా పాఠశాలల చైర్మన్లు, పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారులు చేతుల మీదుగా జాతీయ పతాకాలను ఎగురవేశారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ చిన్ని కృష్ణ ఆధ్వర్యంలో జడ్పిటిసి గోసల కాసులమ్మ, ఎంపీడీవో కే. చలపతిరావు ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం జాతీయ పతాకాలను ఎగురవేశారు ఎగురవేశారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ జూరెడ్డి మురళి, నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి వద్ద టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్టర్ గోపికృష్ణ, ఆర్డబ్ల్యుఎస్ కార్యాలయం వద్ద డిఈ, స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి కే .చలపతిరావు, కాగిత సచివాలయం వద్ద ఏవో దెందుకూరు సీతారామరాజు, అంబేద్కర్ గురుకుల పాఠశాల, కేజీబీవీ పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సలీం, ఉషారాణి, శ్రీదేవి, రత్తయ్య ఆధ్వర్యంలో చైర్మన్లు చేతుల మీదుగా ఎగురవేశారు. హెట్టిరో సంస్థ వద్ద సంస్థ ప్రతినిధులు చేతుల మీదుగా 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నక్కపల్లి పిఏసిఎస్ వద్ద చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఫైర్ స్టేషన్ , పశుసంవర్ధక తో పాటు బ్యాంకింగ్ రంగ సంస్థల వద్ద నిర్వాహకులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కార్యాలయం వద్ద 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎస్ రాయవరం మండలం అడ్డు రోడ్డు సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ లడ్డు రామకృష్ణ చేతులమీదుగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరేష్, రీ .సర్వేడిటి గఫర్, మండల సర్వేలు రమేష్, ఆర్ ఐ రవి , పలువురు వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పివిపి రాజశేఖర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, కూటమి నాయకులు కోసూరి శ్రీనివాసరావు, పోలినాటి నానాజీ, కర్రీ వెంకట సత్యనారాయణ (కే.వి ) ,మీగడ సత్యనారాయణమూర్తి, పెద్దిరెడ్డి రమేష్, అడ్దూరి లోవరాజు, మీసాల ఉమామహేశ్వరరావు, దేవవరపు లోవరాజు, అల్లాడ తాతారావు, బద్రి, కొత్త శ్రీను, నగిరెడ్డి వెంకటరమణ, అడ్దూరి పెద్ద, శ్రీను, కక్కిరాల సురేష్, పచ్చిపులుసు నాగేశ్వరావు, నల్లల నరేష్‌తో పాటు మాజీ వార్డు సభ్యులు దేవరపు వెంకట సత్తయ్య, అల్లాడ కొండబాబు, నానిబాబు, హనుమంతు, తదితరులు ఉన్నారు.

## హోంమంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా అధికారులకు అవార్డులు



మాకవరపాలెం, ఆగస్టు 15, ప్రభాతవార్త : మాకవరపాలెం మండలానికి చెందిన ముగ్గురు అధికారులకు రాష్ట్ర హోంమంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ అవార్డులను అందుకున్నారు. ఈమేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని బూరుగుపాలెం గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న జి.ప్రసాద్, కొండలఅగ్రహారం సచివాలయ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న దుర్గాప్రసాద్, పైడిపాల సచివాలయ సర్వేయర్ రాజేశ్వరి లకు హోంమంత్రి చేతుల మీదుగా అవార్డును అందజేశారు. మాకవరపాలెం మండలంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, సర్వేయర్ శాఖల నుంచి ముగ్గురు అధికారులకు అవార్డులు అందుకోవడం పట్ల మండల స్థాయి అధికారులు, తోటి సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అవార్డు స్వీకరించిన విఆర్వో ప్రసాద్ మాట్లాడుతూ 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.స్వాతంత్ర దినోత్సవ అవార్డు తీసుకున్న తనకు విధి నిర్వహణలో మరింత బాధ్యతను పెంచే విధంగా ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. అవార్డు రావడానికి సహకరించిన అధికారులకు తోటి సిబ్బందికి ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొండలఅగ్రహారం సచివాలయ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న దుర్గాప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డు స్వీకరణతో తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. మాకవరపాలెం తాసిల్దార్ కాకర నూకరాజు అవార్డులపై స్పందిస్తూ బూరుగుపాలెం గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న ప్రసాద్ విధి నిర్వహణలో క్రమశిక్షణతో పనిచేస్తాడన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థులు పెరేడ్



(నక్కపల్లి, ప్రభాతవార్త) : జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శనివారం జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అనకాపల్లి ఎన్టీఆర్



స్టేడియంలో పెరేడ్ నృత్య ప్రదర్శన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం నక్కపల్లి విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రదర్శన ఇచ్చా రు. ప్రథమ బహుమతి సాధించి విద్యార్థులకు హోం మంత్రి వంగలపూడి అనిత అభినందిస్తూ చేతుల మీద ప్రశంసా పత్రము , షీల్డ్ ప్రిన్సిపల్ ఉషారాణి సమక్షంలో అందుకున్నారు. జిల్లా అధికారి డిసిఓ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం నక్కపల్లి ప్రిన్సిపల్ యు. ఉషారాణి తో పాటు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఉషారాణి హోంమంత్రి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

## జీవీఎంసి ఎదుట జూడాల భారీ రిలే దీక్ష

**నాలుగో రోజు ఉధృతంగా జూనియర్ డాక్టర్ల సమ్మె నిరసన : జీవీఎంసీ గాంధీ విగ్రహం ఎదుట 16 మంది జూనియర్ డాక్టర్లు నిరాహార దీక్షలు**



విశాఖపట్నం, ఆగస్టు 14,ప్రభాతవార్త

జూనియర్ డాక్టర్ల సమ్మె నాలుగో రోజు శుక్రవారం ఉధృతంగా కొనసాగింది.సమ్మె నిరసనలో భాగంగా జూనియర్ డాక్టర్లు స్టైఫండ్ పెంపు తదితర దీర్ఘకాలికా పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జీవీ ఎంసీ ఆవరణ లోని గాంధీ విగ్రహం ముందు బైఠాయిం చి పెద్ద ఎత్తున రిలే నిరవధిక నిరాహార దీక్షా శిబిరాన్ని నిర్వ హించారు. నాలుగో రోజు మొత్తం 16 మంది జూనియర్ డాక్టర్లు నిరాహార దీక్షలును చేపట్టారు ఈసందర్భంగా తమ న్యాయ మైన డిమాండ్లను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి పరిష్కరించాలని వారు నినాదాలు చేస్తూ పెద్దఎత్తున తమ నిరసనను కొనసాగించారు. జూనియర్ డాక్టర్లు ఆంధ్రా మెడికల్ కాలేజీ, కెజీహెచ్ అంతటా కలియ తిరుగుతూ భారీగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. జూనియర్ డాక్టర్ల సమ్మెలోకి వెళ్లడం వల్ల ఆంధ్రా వైద్య కళాశాల పరిధిలోని కెజీహెచ్‌తోపాటు అన్ని అనుబంధ ప్రభుత్వాసుపత్రుల్లోను నాలుగవ రోజు రోగుల వైద్య సేవలకు తీవ్ర అంతరాయము ఏర్పడింది. ఒపీలు, వార్డులు, శస్త్ర చికిత్సలపై ప్రభావం కొనసాగింది.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం

గాజువాక,ఆగస్టు 15,ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక ఇన్చార్జి తిప్పల దేవన రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెదగంట్యాడ జంక్షన్ వద్ద 80వ స్వాతంత్రదినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దేవన రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బ్రిటిష్ పాలనపై పోరాడిన మహానుభావులను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో వైకాపా నాయకులు మారిటిపూడి పరదేశి, గొందేశి మహేశ్వర్ రెడ్డి, గొందేశి పైడి రెడ్డి, పిట్టారెడ్డి, ములకలపల్లి వెంకటేష్, కాకినాడ పెంటారావు, గొందేశి అప్పల రెడ్డి, ఉరుకుటి సింహాద్రి, టేకటి శ్రీనివాసరావు, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం



విశాఖపట్నం, ఆగస్టు 15,ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ను శనివారం ఘనంగా నిర్వహించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రసంగిం చారు. ఎందరో మహానుభావుల త్యాగఫలితంగా లభించిన స్వాతంత్ర్యాన్ని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి బాధ్యతతో మరింత సమర్థంగా ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. గీతంలో ప్రతి అధ్యాపకుడు పరిశోధనలపై దృష్టి సారిస్తూ స్వయం సంవృద్ధి దిశగా విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దాడా నికి సహకరించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రోవిసి డా.బి.గీతాంజలి, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం ఎడ్వైజర్ జి.సూర్య నారాయణ, ఎన్‌సిసి అధికారులు, ఎనఎసఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు, వివిధ కళాశాలల డీన్‌లు, డైరెక్టర్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్వాతం త్ర్యదినోత్సవం సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి వాటి విజేతలకు బహుమతులను అందజేశారు.

## ప్రతీ ఒక్కరు దేశభక్తితో మెలగాలి

**అమ్మ సేవా సంకల్ప్ ఫౌండేషన్**



గాజువాక,ఆగస్టు 15,ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' వేడుకల్లో భాగంగా బీజేపీ గాజువాక అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ బొత్స దిలీప్ కుమార్, అమ్మ సేవా సంకల్ప్ ఫౌండేషన్ ట్రస్టీ బొత్స స్వర్ణలతతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ జెండా దేశ ఐక్యతకు, సార్వభౌమత్వానికి ప్రతీక అని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేయాలని కోరారు. సమాజ సంక్షేమానికి, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఎల్.వి.నగర్‌లో 80వ స్వాతంత్ర్య వేడుకలు



గాజువాక,ఆగస్టు 15,ప్రభాతవార్త

70వ వార్డు ఎల్.వి.నగర్ కూడలిలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. పాత గాజువాక మండల అధ్యక్షురాలు డి.పావని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భాజపా విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు డి.కృష్ణంరాజు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు జాతీయగీతం ఆలపించగా, వారికి నోట్‌బుక్‌లు, మిఠాయిలు పంపిణీ చేశారు. మానవతా జనరల్ సెక్రెటరీ జి.లక్ష్మణ్, నాయకులు ఎం.సంతోష్, జి.లక్ష్మీపతిరాజు, బి.గణపతిరాజు, వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## హెచ్‌ఎల్‌సి 2లో 80వ స్వాతంత్ర్యదినోత్సవం


విశాఖపట్నం, ఆగస్టు 15 ప్రభాతవార్త



స్టేట్ బ్యాంక్ హెచ్‌ఎల్‌సి 2లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎల్‌సి ఏజీఎం జె.శ్రీని వాసరావు జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రసంగించారు. బ్యాంకు అధికారులు ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ఉన్న అందజేశారు. బ్యాంకు ఉద్యోగులకు నిర్వహించిన క్రీడల్లో ప్రతీవ్ కనిపించే వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు బసవ శ్రీనివాసరావు, ఆర్ శ్రీనివాసరావుతో పాటు అధికారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తితో శ్రీ సత్యసాయి విద్యావిహార్

**170కి పైగా ఎగ్జిబిట్స్.. ఎంపీ శ్రీభరత్ చేతుల మీదుగా ప్రదర్శన ప్రారంభం**



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

80వ స్వాతంత్ర్య దినోత్సవం, శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను పురస్కరించుకుని శ్రీ సత్యసాయి విద్యావిహార్‌లో 'స్పిరిట్ ఆఫ్ ఇండిపెండెన్స్' ఇతివృత్తంతో రెండు రోజుల ప్రదర్శనను శనివారం ఎంపీ ఎం.శ్రీభరత్ ప్రారంభించారు. విద్యార్థులతో ముచ్చటించిన ఆయన విలువలతో కూడిన విద్యను జీవితంలో ఆచరిస్తూ



బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. 500 మందికి పైగా విద్యార్థులు 170కి పైగా ఎగ్జిబిట్స్‌ను ఏర్పాటు చేయగా, 300 మందికి పైగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, స్వదేశీ ఉద్యమం, జాతీయ చైతన్యం, ఆధ్యాత్మిక స్వేచ్ఛ, విలువల విద్య తదితర అంశాలను విద్యార్థులు ప్రదర్శనల్లో ఆవిష్కరించారు. మార్చ్‌పాస్ట్‌లో శాంతి హౌస్ విజేతగా నిలిచింది. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పాఠశాలల్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి జీవి రామచంద్రరావు**

విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

నగరంలోని ఈస్ట్ పాయింట్ కాలనీలో గల బ్లైండ్ స్కూల్ మరియు ఎంవిపి కాలనీలో గల లేబనిషిల్పీ మానసిక వికలాంగుల పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉభయ పాఠశాలల ప్రాంగణాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పర్యావరణ స్పృహను పెంపొందించేలా బ్లైండ్ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. జీవీ రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. టెంకి దుర్గ,సత్తి రాజు, లేబనిషిల్పీ డైరెక్టర్ అండ్ చైర్మన్ జి.లక్ష్మి సూర్య శ్రీ, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, యోగ మాస్టర్ రెడ్డి, ఫిజికల్ ట్రైనర్ కుమార్, ఉపాధ్యాయ బృందం, స్వచ్ఛంద కార్యకర్తలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పాతగాజువాకలో 80వ స్వాతంత్ర్య సంబరాలు



గాజువాక,ఆగస్టు 15,ప్రభాతవార్త

పాతగాజువాక కూడలిలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. బిజేపి నాయకులు, మహాత్మా గాంధీ మదర్ తెరీసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గాజువాక సీఐ హుస్సేన్, బిజేపి రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని నివాళులర్పించారు. బిజేపి జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, నాయకులు,ఎస్సై రాధాకృష్ణ, ఎన్సీసీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'డిజైర్ సొసైటీ'కి శ్వాస ఫౌండేషన్ ఆర్థిక చేయూత

గాజువాక,ఆగస్టు 15,ప్రభాతవార్త



స్థానిక డిజైర్ సొసైటీ హెచ్ఐవీ ఆశ్రమంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బిజేపి రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ డా.కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) జాతీయ జెండాను ఆవిష్కరించి, పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. గత పదేళ్లుగా ప్రతి ఏటా ఇక్కడితో జెండా పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా శ్వాస ఫౌండేషన్ (శ్వాస గ్రూప్) ప్రతినిధి త్రివేణి రూ 80,000 విరాళం చెక్కును ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. శ్వాస గ్రూప్ సేవా కార్యక్రమాలను కేఎన్ఆర్ అభినందించారు. కార్యక్రమంలో బిజేపి నాయకులు, ఆశ్రమ మేనేజర్ లక్ష్మణ్, యామిని, జగదీశ్వరి పాల్గొన్నారు.

## కోరోమండల్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



గాజువాక,ఆగస్టు 15,ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం కోరో మండల్ ఇంటర్నేషనల్ ఫర్టిలైజర్ సంస్థలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన యూనిట్ హెడ్ షణ్ముఖం జాతీయ జెండాను ఆవిష్కరించారు. 'కోరోమండల్ లేడీస్ క్లబ్ సొసైటీ' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవీపీ-హెచ్ఆర్ కె.వి.వి.వై.యస్. నారాయణ, సీఎస్ఓ నారాయణ పాత్రుడు, సంస్థ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మల్కాపురం నగరాల వీధిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు

గాజువాక,ఆగస్టు 15,ప్రభాతవార్త



జీవీఎంసీ 61వ వార్డు నగరాల వీధి రాముల వారి గుడి వద్ద శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో వైకాపా 61వ వార్డు అధ్యక్షుడు పిలక రాము హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైయస్సార్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైకాపా నాయకులు బొగవిల్లి రమేష్, మజ్జి కైలాష్, భోగవిల్లి నాని, చుక్క బద్రీనాథ్, ఎస్. తాతబాబు, మరుపిల్ల నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## 62వ వార్డులో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు



గాజువాక,ఆగస్టు 15,ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతమైన 62వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. గ్రామ కమిటీ, యూత్ సభ్యులు ప్రభుత్వ పాఠశాలల ప్రతినిధుల ఆహ్వానం మేరకు వార్డు టీడీపీ అధ్యక్షుడు మజ్జి మాలి నాయుడు హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

## 87వ వార్డులో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు

గాజువాక,ఆగస్టు 15, ప్రభాతవార్త



స్థానిక 87వ వార్డు దుర్గా జిమ్ సమీపంలోని వైకాపా కార్యాలయం వద్ద శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరి గాయి. వైకాపా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇల్లపు రాము జాతీయ పతా కాన్ని ఆవిష్కరించి జెండా వందనం సమర్పించారు. వైకాపా సీనియర్ నాయకులు ప్రగాఢ వేణుబాబు, ముద్దపు దామోదర్, ఆమోజుల వెంకట్రావు, ప్రగాఢ రాము, కణితి అప్పల రాజు, అప్పిని సన్యాసిరావు, రేగేటి కృష్ణ, గంగాధర్, గౌరీ, పైడిరాజు, పండు, వినయ్, దుగ్గపు రమణ పాల్గొన్నారు.

## నడుపూరులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



గాజువాక, ఆగస్టు 15,ప్రభాతవార్త

జీవీఎంసీ 76వ వార్డు నడుపూరు ప్రధాన కూడలి లోని గాంధీ విగ్రహం వద్ద శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ చైర్మన్లు మంత్రి శంకర్ నారాయణ, మునగపాక అచ్చినాయుడు ల ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి రాజ శేఖర్, గంధం శ్రీనివాసరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించారు. తాటికొండ జగదీష్, బత్తిన నాగభూషణం, పీత వెంకట రమణ, కులుకూరి మంగరాజు, గెడ్డం రమణ, నరవ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రక్తదాన స్ఫూర్తి

**మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లో రక్తదాన శిబిరం.. 135 మందికి పైగా రక్తదానం**

విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ద్వారకానగర్ బ్రాంచ్‌లో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ అలిస్టర్ రొసారియో శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం కేవలం వేడుకలకు పరిమితం కాకుండా, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, ఐక్యత, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక బాధ్యత వంటి విలువలను గుర్తుచేసుకోవాల్సిన సందర్భమన్నారు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ హెచ్ఆర్ మేనేజర్ దివ్యజ్యోతి మాట్లాడుతూ జాతీయ పర్వదినాల సందర్భంగా ప్రతి ఏడాది సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. విశాఖ లయన్స్ సెంటర్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో సంస్థకు చెందిన 135 మందికి పైగా ఉద్యోగులు, విద్యార్థులు రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారని తెలిపారు. రక్తదాతలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపి ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన బి.వి.ఏ. నాయుడు, లయన్స్ క్లబ్ టెక్నికల్ ఇన్‌చార్జ్, విశాఖ లయన్స్ సెంటర్ సిబ్బంది, సంస్థ సిబ్బందికి దివ్యజ్యోతి కృతజ్ఞతలు తెలిపారు.

## 39వ వార్డులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

సమిష్టి స్వచ్ఛంద సేవా సొసైటీ అధ్యక్షురాలు, జనసేన పార్టీ నాయకురాలు కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో శనివారం 39వ వార్డు లక్ష్మీటాకీస్ జంక్షన్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ఘనంగా జరిగాయి. విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, జనసేన పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ చేతులమీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కూటమి నాయకులు, స్వచ్ఛంద సేవ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ ప్లానింగ్ సెక్రటరీకి మెరిట్ అవార్డు

విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త



80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ప్లానింగ్ సెక్రటరీ ఎస్.బెన్ని శివకుమార్ మెరిట్ అవార్డు అందుకున్నారు. విధుల్లో ప్రతిభ, అంకితభావం, క్రమశిక్షణతో సేవలందించినందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. సహచరులు ఆయనను అభినందించారు.

## సింహాచలం దేవస్థానంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఈవో జల్లేపల్లి వెంకట్రావు**



సింహాచలం, ఆగస్టు 15, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థానం కార్య నిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ముందుగా సంస్కృతో న్నత పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం దేవస్థానం ఇఓ కార్యాల యం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఈవో జల్లేపల్లి వెంకట్రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి భారతమాత దాస్య సంకెళ్లను తెంచి దేశానికి స్వేచ్ఛను అందించారని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ మంత్రి చేతుల మీదుగా దేవస్థానానికి ప్రతిష్ఠాత్మక ప్రశంసా పత్రం అందజేయబడిందని తెలిపారు. ఈ ప్రశంసాపత్రాన్ని దేవస్థానం తరపున కార్యనిర్వహ ణాధికారి జల్లేపల్లి వెంకట్రావు, డిప్యూటీ ఇంజనీర్ ఇన్‌చార్జ్ రామ రాజు, పర్యవేక్షణాధికారి రాజ్యలక్ష్మి, రికార్డు అసిస్టెంట్ ఖాదర్ కృష్ణలకు అందజేశారు. ఉపాధ్యాయులు అందించిన విద్యాబుద్ధులు, క్రమశిక్షణ వల్లే తాను ఈ స్థాయిలో నిలబడగలిగానని ఈవో జల్లేపల్లి వెంకట్రావు తెలిపారు.

### సిబ్బంది కృషికి ప్రశంసలు

దేవస్థానానికి లభించిన ప్రశంసలు, అవార్డులు సిబ్బంది సమష్టి కృషికి నిదర్శనమని ఈవో అన్నారు. రాబోయే రోజుల్లో ఇదే ఉత్సాహంతో పనిచేసి భక్తులకు చక్కటి దర్శనం, మెరుగైన మౌలిక సదుపాయాలు, సౌకర్యవంతమైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ధర్మకర్త మండలి సభ్యులు కరకదేముడు, నీటిపల్లి మహేష్, మురళీమోహన్, ఉషశ్రీ, సహాయ కార్యనిర్వహణాధికా రులు, పర్య వేక్షణాధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, సంస్కృతోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## మదర్సాలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

గాజువాక,ఆగస్టు 15,ప్రభాతవార్త



జీవీఎంసీ 66వ వార్డ్ బీసీ రోడ్డులోని దారుల్ ఉలూమ్ ఇషాకియా నూరియా మదర్సా, ఇంగ్లీష్ మీడియం స్కూల్ సం యుక్త ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలు జరిగాయి. దారుల్ ఉలూమ్ కమిటీ ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. మదర్సా ప్రిన్సిపాల్ ముఫ్తీ ఎం.డి. జాఫర్ అలీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు రాయిస్, జహంగీర్, అష్రఫ్, రిజ్వాన్, ఏకే జిలానీ, అబ్దుల్ రజాక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తుంగ్లాంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



గాజువాక,ఆగస్టు 15,ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి స్థానిక గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కొల్లి అప్పల రెడ్డి, ఎస్. అచ్చిబాబు, గుండు రామారావు, పెట్లి అర్జున, ఎం.రామారావు, ఎ.వి.వి.సత్యనారాయణ, దూడ పాపారావు, రామిరెడ్డి, బల్లంకి అప్పారావు, శ్రీనివాస్ ఆచారి, భవానీ శంకర్, వై.ఎం.ఎల్.పి. రాజు, గంగిరెడ్డి, సిహెచ్. త్రినాథరావు, శంకర్, వేణు, గుడుతూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



ఆరిలోవ, ఆగస్టు 15, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు ఆరిలోవ కాలనీలో వైఎస్ఆర్సిపి వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరి గాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ నాయకులు అల్లంపల్లి రాజబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడపాటి విక్టరీ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యాలు సాగరిక, బూత్ వింగ్ అధ్యక్షులు ప్రసంగి వాసు, తూర్పు మహిళా అధ్యక్షురాలు శిరీష, బేతా దుర్గారావు, వానపల్లి మంగరాజు, సుకి సురేష్, కాకర గోవింద్, వంకర బాబురావు పాల్గొన్నారు.

## ఎన్ఏడీ కాలనీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త



కృష్ణరాయపురం ఎన్ఏడీ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కమ్యూనిటీ హాల్ వద్ద అసోసియేషన్ అధ్యక్షుడు బీటీ మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్యానికి ముందే జన్మించిన 86 ఏళ్ల కాలనీ వాసులు పీఆర్కే రావు, పి.గోపాలరావులను ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ కార్యదర్శి కోటేశ్వరరావు, బి.అప్పారావు, కాలనీ ప్రతినిధులు వీ.ఎస్.కృష్ణ, బి.రవికాంత్, నమ్మి శ్రీను, భాస్కర్, హుస్సేన్, మూర్తి,నీలకంఠం, రామ్ కుమార్, ప్రసాద్, ఇస్మాయిల్, సురేంద్ర, పాల్గొన్నారు.



## జీవీఎంసీలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త

జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ప్రత్యేక అధికారి ఎం.అభిషిక్త్ కిషోర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధతో పాటు ఏటా ఒక కొత్త నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, సంస్థలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

## విమ్స్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆరిలోవ, ఆగస్టు 15, ప్రభాతవార్త



విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనం గా జరిపారు. విమ్స్ డైరెక్టర్ డా.వి.మన్మధరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డా.మనోజ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ సుగీత స్వర్ణలత, ఆఫీస్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, ఆర్ఎంఓ డా.శిరీష, విభాగాధిపతులు, పాల్గొన్నారు.

## తప్పిపోయిన వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పగించిన ఆరిలోవ పోలీసులు

ఆరిలోవ, ఆగస్టు 15, ప్రభాతవార్త



ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కైలాసగిరి రోప్ వే వద్ద మాట్లాడలేని ఒక వృద్ధురాలు దిక్కుతోచని స్థితిలో ఉండడంతో విషయం తెలుసుకున్న సీఐ ఎస్. శ్రీనివాస్ వెంటనే స్పందించి సిబ్బంది అయినా హెచ్‌సి కన్నారావు, షరీఫ్‌ను పంపించి వృద్ధు రాలు వివరాలు తెలుసుకొని ఆమెది ఏఎస్ఆర్ నగర్ సీతమ్మధార లో నివాసముంటున్నాదని ఆచూకీ కనుక్కున్నారు. వృద్ధురాలు మనవలు అయినా బోని ఉదయ్ కుమార్, బోను దేవి సుదర్శన్ ను ఆరిలోవ పోలీస్ స్టేషన్కు పిలిపించి ఆమెను సురక్షితంగా వారికి సీఐ అప్పగించారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు సిఐ శ్రీనివాస్‌ను అభినందించి కృతజ్ఞతలు తెలియజేసి ఆనందం వ్యక్తం చేశారు.

## భక్తులతో కళకళలాడిన మద్దిసాగరదుర్గ ఆలయం



పద్మనాభం, ఆగస్టు14,ప్రభాతవార్త

మండలంలో మద్దిగ్రామంలో కొలువు దీరిన సాగరదుర్గ అమ్మవారి ఆలయం శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా భక్తులతో కళకళలాడింది. ఈ సందర్భంగా అర్చకులు సీతారాం అమ్మవారిని అలంకరించి పూజలు చేసారు. అనంతరం భక్తులు అమ్మవారికి పూజలు చేసారు. అలాగే రెండు, నాలుగు శు క్రవారాలలో వ్రతాలు, కుంకమ పూజలు నిర్వహిస్తారని ఆలయ ధర్మకర్త బుగత సత్యనారాయణ చెప్పారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించిన దక్షిణ కోస్తా రైల్వే

జ్ఞానాపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త

దక్షిణ కోస్తా రైల్వే తన తొలి స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. దక్షిణ కోస్తా జనరల్ సందీప్ మాతూర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దక్షిణ కోస్తా రైల్వే 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని విశాఖపట్నం రైల్వే క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ ఏడాది జూన్ 1 భారతీయ రైల్వేలో 18వ జోనల్ రైల్వేగా దక్షిణ కోస్తా రైల్వే కార్యకలాపాలు ప్రారంభించిన అనంతరం తొలి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విశాఖలో జరిగాయి. కార్యక్రమం వందేమాతరంతో ప్రారంభించారు. ఆర్‌పిఎఫ్, స్కౌట్స్, సివిల్ డిఫెన్స్ సభ్యులు నిర్వహించిన పేరడను ఆయన తిలకించారు. జనరల్ మేనేజర్ మాథూర్ మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవం సిద్ధించడంలో అనేకమంది త్యాగం చేయడం మనకు తెలిసింది అన్నారు. నేడు మనం ఆనందం గా జీవించడానికి మహనీయుల త్యాగమే నిదర్శనం అన్నారు.

## సీఎంతో ఏఎంఏఎల్ కళాశాల విద్యార్థిని హర్షిత బస్సు ప్రయాణం



**అనకాపల్లి, ఆగస్టు 15 (ప్రభాత వార్త):**

స్త్రీ శక్తి పథకం ఏడాది గడిచిన సందర్భంగా శనివారం స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా ఉచిత బస్సు పథకం గురించి వివరించడానికి అనకాపల్లి ఆర్టీసీ అధికారులతో కలిసి ఏఎంఏఎల్ కళాశాల విద్యార్థిని పి. హర్షిత సీఎం చంద్రబాబుకి వివరించింది. విద్యార్థిని హర్షిత విజయవాడలో ముఖ్యమంత్రి సమక్షంలో పాల్గొనడం మన కళాశాలకు గర్వకారణం అని కాలేజీ ప్రెసిడెంట్ శ్రీధరాల పేరాజు , కరెస్పాండెంట్ పెంటకోట రామారావు , ప్రిన్సిపాల్ బి.ఎస్.సాగర్ , వైస్ ప్రిన్సిపాల్ పి. నిరంజన్ కుమార్, పర్యవేక్షకురాలు పి. అనురాధ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## అగనంపూడిలో ఘనంగా 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అగనంపూడి, ప్రభాత వార్త :**

అగనంపూడి ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో 80 గణతంత్ర స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ గోపికృష్ణ, హాస్పిటల్ డైరెక్టర్లు దాసరి త్రినాథ్, దొక్కా రమేష్, కోసూరు తాతారావు, డాక్టర్లు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**జడ్పీ హైస్కూల్లో.....**

అగనంపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వతంత్ర వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఇళ్లపు వరలక్ష్మి ప్రసాదు, వార్డు అధ్యక్షుడు కర్రి దశంద్ర, ప్రధానోపాధ్యాయుడు మురళీకృష్ణ, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

**బీసీ ఎంపీపీ స్కూల్లో.....**

బీసీ కాలనీ ఎంపీపీ పాఠశాలలో 80 స్వతంత్ర వేడుక ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా టిఎన్టిసి ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జున రావు, మాట్లాడుతూ ఎంతోమంది త్యాగం వల్ల మనకి స్వతంత్రం వచ్చిందని కొనియాడారు. కార్యక్రమంలో మేడిశెట్టి వెంకటేశ్వరరావు, పూడి యుగంధర్, ముద్దు సతీష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు నుంచి అంతరిక్ష స్థాయిలో భరతభూమి

### ఆగస్టు 15 వేడుకల్లో పలువురు భావోద్వేగ ప్రసంగం



**గొలుగొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

కన్నతల్లి తన బిడ్డ తొలి అడుగు చూసి ఎంత మురిసిపోతుందో భరతమాత నేల నుండి నుండి అంతరిక్షానికి ఎదిగిన ఈ 80 ఏళ్ల స్వతంత్ర భారతంలో ప్రతి పౌరుడుని గర్వించా రెపరెపలాడే తన మనసును గగనతరంలో విహరించే విధంగా భరతమాత వందనం చెప్పే ఈరోజు ప్రపంచ దేశాలు మన వైపు చూసే విధంగా భారతదేశం వెలుగుందుతుందని పలువురు బావో ద్వేగంగా స్వతంత్ర వేడుకల్లో ప్రసంగించారు. ఆగస్టు 15 స్వతంత్ర వేడుకలు మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాని ఎగరవేసి ని గర్వంగా భరతమాతకు సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయం ఎదుట జాతీయ జెండా వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ మణికుమారి, ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు, తహసిల్దార్ వి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కే శ్రీనివాసరావు, మండల పరిషత్ ఏఓ మహేశ్వరరావు, ఏపిఎం కరుణానిధి, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఇతర ప్రజాప్రతినిధులు జాతీయ జెండా వేడుకల్లో పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఫలాలు అందరికీ సమానంగా అందించాలి



**మాకవరపాలెం, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

ప్రజలకు అవసరమైన సేవలు సకాలంలో అందించినప్పుడే సాధించిన స్వాతంత్ర్యానికి నిజమైన నిదర్శనమని మాకవరపాలెం తాసిల్దార్ కాకర నూకరాజు అన్నారు. ఈమేరకు శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ నూకరాజు, మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు(సర్వం) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు , శ్రీనివాస్,రియాజ్, సబ్ స్టేషన్ పరిధిలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ బి.బాలకృష్ణ,బూరుగుపాలెం పిహెచ్సిలో వైద్యాధికారులు కరిష్మా సాయిచరణ్, అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.మోహన్ రావు, ఇమాన్యుల్ మినిస్ట్రీస్ ఆవరణలో బిషప్ కె.జీవన్ రాయి, సచివాలయ పరిధిలోని ప్రజాప్రతినిధులు అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవంలో కార్యక్రమం భాగంగా తాసిల్దార్ నూకరాజు మాట్లాడారు.

## ఉత్తమ అధికారిగా ఏడిఈ కనకారావు



**అగనంపూడి, ప్రభాత వార్త :**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ చేతుల మీదుగా పరవాడ సబ్ డివిజన్ ఏడిఈ కనకరావు ఉత్తమ అధికారిగా అవార్డును అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ తోటి కార్మికుల సహకారం, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తామని తెలిపారు.

## దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు



**గొలుగొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

జోగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వాతంత్ర వేడుకలు సందర్భంగా 30 వరకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించడం దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను ప్రధానం చేశారు. ఫ్రాగ్ జంప్స్, షాట్ పుట్, జావిలిన్ త్రో మొదలగు ఆటలు పోటీలు ప్రధానోపాధ్యాయులు వి నాగభూషణం పర్యవేక్షణలో ప్రత్యేక ఉపాధ్యాయులు తమ్మిల మాణిక్యం, వ్యాయామ ఉపాధ్యాయులు బి.లోవరాజు, ఈశ్వర రావు, క్రాంతి కుమార్ ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించిన ఈ ఆటల పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ ఆటల పోటీలో దివ్యాంగ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పోటీల్లో గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు మెడల్స్ బహుకరించారు. ప్రత్యేక ఉపా ధ్యాయులు తమ్మిల మాణిక్యం దివ్యాంగ విద్యార్థులకు చక్కటి విద్యతో పాటు క్రీడల పట్ల మొక్కు పెంచు కునేలా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. తోటి విద్యార్థులు లాగే దివ్యాంగ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరేలా తోడ్పాటును స్ఫూర్తిని నింపుచు ప్రోత్సహిస్తున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ ప్రధానో పాధ్యాయులు వి నాగభూషణం చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. స్కూల్ కమిటీ చైర్మన్ గుడివాడ మురళి, జోగంపేట మాజీ సర్పంచ్ జువ్వల లక్ష్మి, మాజీ సర్పంచ్ సీతారామమూర్తి, మాజీ సర్పంచ్ చిటికెల వరహాలు బాబు, వైస్ సర్పంచ్ లాలం స్వామి నాయుడు, జోస కమిటీ అధ్యక్షులు ఆర్ చిట్టిబాబు, పూర్వపు విద్యార్థులు ఎం. రామకృష్ణ, కె శ్రీను,కమిటీ సభ్యులు, వార్డ్ మెంబర్స్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్పీ , కలెక్టర్ కార్యాలయాల్లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



**అనకాపల్లి, ఆగస్టు 15 (ప్రభాత వార్త):**

అనకాపల్లి జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాల్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ క్యాంపు కార్యాలయంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, వారి సతీమణి నిఖితా సెంగర్ (3వ అదనపు సివిల్ జడ్జి, 13వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్, అనకాపల్లి జాతీయ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం సమర్పించారు. కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను కలెక్టర్ విజయ కృష్ణన్ ఆవిష్కరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి పై సత్యనారాయణ రావు, సిపిఓ రామారావు, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, డీఎస్పీలు జీ.ఆర్.ఆర్.మోహన్, బి.మోహన్ రావు, ఇ.శ్రీనివాసులు, కె.రవికుమార్, ఇన్స్పెక్టర్లు బాల సూర్యరావు, లక్ష్మి, శ్రీనివాసరావు, వెంకటనారాయణ, ప్రేమ కుమార్, అశోక్ కుమార్, రమేష్, రమణయ్య, రామకృష్ణారావు, మన్మధరావు, రమణమూర్తితో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జీవీఎంసీ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు



**అనకాపల్లి, ఆగస్టు 15 (ప్రభాత వార్త) :**

స్థానిక జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జోనల్ కమిషనర్ కె చక్రవర్తి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. కార్యాలయం ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు లభించిన స్వేచ్ఛ ఎంతోమంది త్యాగధనుల పోరాట ఫలితం. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధులను గుర్తు చేసుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరం పనిచేయాలి. సమాజంలో దేశభక్తి భావాన్ని పెంపొందించి, భావితరాలను ఆ దిశగా నడిపేందుకు సమిష్టిగా కృషి చేయాలి అని పేర్కొంటూ సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అవంతిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మాకవరపాలెం, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు శనివారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.మోహన్ రావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అవంతి ఎన్ సి సి ఆధ్వర్యంలో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ మోహన్ రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అవంతి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న కార్యదర్శి గంగాధర్



**చోడవరం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

చోడవరం మండలం చోడవరం మేజర్ గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి జొన్నాడ గంగాధర్ ఉత్తమ ప్రతిభ అవార్డు హోమ్ మినిస్టర్ అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా ప్రతిభ అవార్డు అందుకున్నారు. ఈ మేరకు 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందజేశారు. అలాగే జూనియర్ అసిస్టెంట్ రాజాకు కూడా ఉత్తమ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ వృత్తి పట్ల మరింత బాధ్యతను పెంచే విధంగా ప్రోత్సాహకంగా ఉంటుందని తెలిపారు అవార్డు రావడానికి సహకరించిన అధికారులకు తోటి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చోడవరం ఎమ్మెల్యే కెఎస్ ఎన్ ఎస్ రాజు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ గూనురు వెంకట సత్యనారాయణ (పెదబాబు) అభినందనలు తెలియజేశారు. అలాగే మరింత కష్టపడి పనిచేసే రాష్ట్రస్థాయిలో ప్రతిభ అవార్డు అందుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉత్తమ అధికారిగా మున్సిపల్ కమిషనర్ బి.జె.ఎస్.రాజు






**ఎలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

పట్టణాభివృద్ధికి, పౌర సేవలకు అందించిన అపారమైన సేవలకు గాను పట్టణ మున్సిపల్ కమిషనర్ బి.జె.యస్. ప్రసాద్ రాజు ఉత్తమ అధికారిగా , రూరల్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వీర్ రెడ్డి అవార్డును అందుకున్నారు. శనివారం అనకాపల్లి జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేదికపై ఈ పురస్కారాన్ని అందజేశారు. జిల్లాలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రభుత్వ అధికారులకు, సిబ్బందికి అందించే జిల్లా స్థాయి అవార్డుల్లో భాగంగా హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా కమిషనర్ ప్రసాద్ రాజు ఈ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా మెరుగుపరచడం, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు సేవలను వేగవంతంగా అందించడంలో కనబరిచిన చొరవకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అంకితభావంతో అద్భుత సేవలు అందించిన మరో నలుగురు ఉద్యోగులకు కూడా ఈ వేడుకల్లో ఉత్తమ సేవా అవార్డులు అందజేసినట్లు తెలిపారు. ఈ అవార్డు తనపై బాధ్యతను మరింత పెంచిందని, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, పట్టణ ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. యలమంచిలి పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు మరింతగా శ్రమిస్తామని ఆయన ఆకాంక్షించారు. కమిషనర్‌కు అవార్డు రావడం పట్ల పలువురు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వీర రెడ్డి హోంమంత్రి అనిత చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

## చోడవరంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చోడవరం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

భారత 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం చోడవరంలో ఘనంగా జరిగాయి. పలుచోట్ల ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు జాతీయ జెండా ఆవిష్కరించి ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్స్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఎన్సిసి, నావెల్ విద్యార్థుల నుంచి సైనిక వందనం స్వీకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ నేను చదువుకున్న కళాశాలలో నాకు జెండా వందనం చేసే అవకాశం రావడం నా అదృష్టమని, ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఇలాంటి అవకాశాన్ని అందుపుచ్చుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగా దేశభక్తితో స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుని, దేశం కోసం పాటుపడాలని తెలియజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జరిగిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే పట్టణంలో గల రెవెన్యూ, మండల పరిషత్తు, గ్రామపంచాయతీ, కోర్టు, పోలీస్ స్టేషన్, కోపరేటివ్ కాలనీ ఇందిరాపార్క్, వివిధ విద్యాసంస్థల్లోనూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## పట్టణంలో యథేచ్ఛగా మాంసం విక్రయాలు

**ఎలమంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య దినోత్సవం రోజున కూడా పట్టణంలోని లిమాంసం విక్రయాలు యథావిధిగా జరుగుతున్నాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం జాతీయ పండుగల రోజున మాంసం, మద్యం దుకాణాలను మూసివేయాల్సి ఉండగా, పట్టణంలో మాత్రం ఎక్కడా నిబంధనలు పాటించలేదు.అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్క రోజు కూడా మాంసం, అమ్మకాలను నిలుపుదల చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.సరైన చర్యలు తీసుకోకుండా ఉండటం వల్లే బహిరంగంగా విక్రయాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ పండుగకు కూడా గౌరవం లేకుండా పోయిందని పలువురు విమర్శించారు.ప్రజలు కోరుకుంటున్నది ఒక్కటే చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలి కోరుకుంటున్నారు. దీనిపై ప్రజా ఆరోగ్య శాఖ అధికారి వివరణ కోరగా ఎన్నిసార్లు చెప్పినా ఆలకించడం లేదని అన్నారు.

## మండలం పంచాయతీ రాజ్‌లో ఉత్తమ పురస్కారాలు



**గొలుగొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త:**

80వ స్వతంత్ర వేడుకల్లో మండల ప్రజా పరిషత్ అధికారులకు ఉత్తమ పురస్కారాలు... జిల్లా వేదికగా జరిగిన స్వతంత్ర వేడుకల్లో హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా పంచాయతీరాజ్ అధికారి చేతుల మీదుగా మండల పరిషత్ సిబ్బంది ఉత్తమ పురస్కారం అందుకున్నారు. మండల పరిషత్ ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కొరప్రోలు శ్రీనివాసరావుతో పాటు కార్యదర్శులు కొమిర శ్రీలక్ష్మి, గొలుగొండ విజయ్, లింగందోరపాలెం శివ ఈ పురస్కారాలను అందుకోగా... ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ స్వామి ఈ పురస్కారాలను అందిపుచ్చుకున్నారు. మండల పరిషత్ ప్రభుత్వ సేవలకు అనుగుణంగా ప్రభుత్వ లక్ష్యాలను చేరువు చేసే క్రమంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేసినం దుకు గాని ప్రశంసలు... సందర్భంగా మండల అధికారులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థులకు ప్రోత్సాహ నగదు అందజేత

**అనకాపల్లి, ఆగస్టు 15 (ప్రభాత వార్త):**



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని సంకల్పంతో ఆ గ్రామ మాజీ సర్పంచ్ నంబారి నాగమణి శ్రీను దంపతులు శ్రీకారం చుట్టారు. అనకాపల్లి మండలం సంపతిపురం ఎంపీపీ స్కూల్ లో 80వ స్వతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా శనివారం వారు ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా జాయిన్ అయిన 15 మంది పిల్లలకు ఒక్కొక్కరికి మూడు వేలు చొప్పున మొత్తం 45000 నగదు పారితోషికాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని సంకల్పంతో బడిలో చేరిన ప్రతి పిల్లవాడికి 3000 నగదు బహుమతిని అందజేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. పాఠశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి ఆటల పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు పల్లపాటి ఆనందరావు, ఉపాధ్యాయులు బండ కమల, ఎస్ఎంసి చైర్మన్ బర్ణికాన పరమటయ్య , స్కూల్ కమిటీ సభ్యులు తల్లిదండ్రులు నాయకులు పల్లా శ్రీను , నంబారి రమణ, ఎంపీటీసీ గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంకిత సేవలకు అరుదైన గుర్తింపు

### డిప్యూటీ ఎంపీడీవో వై. రవికి ప్రశంస పత్రం



**బుచ్చయ్యపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

విధి నిర్వహణలో అంకితభావంతో విశిష్ట సేవలు అందిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతోపాటు మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిన బుచ్చయ్యపేట మండల డిప్యూటీ ఎంపీడీవో వై. రవికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంస పత్రం అందజేశారు.ప్రజా సేవల్లో చూపిన చొరవ, విధుల పట్ల నిబద్ధత, మండల అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రత్యేక శ్రద్ధ కనబరిచినందుకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఈ. సందీప్ సైతుల మీదుగా రవి ప్రశంస పత్రాన్ని స్వీకరించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా సమన్వయంతో పనిచేస్తూ, మండల స్థాయిలో తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు అధికారులు, సిబ్బంది రవిని అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సేవలను గుర్తించి ప్రశంస పత్రం అందజేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## అనకాపల్లి రూరల్ అశోక్ కుమార్‌కు ప్రతిభా పురస్కారం



**అనకాపల్లి, ఆగస్టు 15, (ప్రభాత వార్త):**

అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎన్టీఆర్ గ్రౌండ్లో శనివారం ఏర్పాటు అయిన కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో ఎస్పీ తుహిన్ సిన్హా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, మల్ల సురేంద్ర డిసిఎంఎస్ చైర్మన్ బాలాజీ ఉన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా డైరీలు, నోటు పుస్తకాల పంపిణీ

**గొలుగొండ ,ఆగస్టు 15, ప్రభాతవార్త :**

పాకలపాడు: హై స్కూల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ముందుగా జెండా వందనం నిర్వహించి జాతీయగీతం ఆలపించారు. స్వాతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి , సమాజం పట్ల సేవ అంకితభావం కలిగి ఉండాలని అన్నారు. అనంతరం శ్రీ ధర్మశాస్త్ర రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. వీటితోపాటు గ్రామ సూపర్ ఎంపీటీసీ నాయుడు, పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఆర్గనైజేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యతనిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, సామాజిక సేవలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఆర్ పబ్లిక్ స్కూల్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంపీ




**అరకులోయ, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

అరకులోయ అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్ లో శనివారం జరిగిన 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజరాణి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అంతకుముందు స్కౌట్స్ విద్యార్థిని, విద్యార్థులు స్కౌట్ మార్చ్‌తో ఎంపీ డా గుమ్మ తనూజారాణి కి ఘన స్వాగతం పలికి, సాదరంగా ఆహ్వానించారు. పతాక ఆవిష్కరణ అనంతరం ఏం పి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తన చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేసారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జ్ఞాపికను బహుకరించి ఎంపీ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ యువనేత ఎల్ బి కిరణ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ చంద్ర, ఎకౌంట్ సెక్షన్ డైరెక్టర్ వర్మ, పాఠశాల డైరెక్టర్ మణి నాయిర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గూడెం కొత్తవీధి, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక పోలీస్ స్టేషన్, మండల ప్రజా పరిషత్ (ఎంపిడిఓ) కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి, దేశ భక్తి చాటుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు దేశ స్వాతంత్ర్య సమరయోధుల వీరోచిత పోరాటాలను, వారి అమూల్యమైన త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఎస్ఐ సురేష్, స్థానిక పోలీస్ సిబ్బంది, ఎంపిడిఓ రామనబాబు , ఎంపీపీ బోయిన కుమారి, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, వైసీపీ మండల అధ్యక్షులు గిరిబాబు, టీడీపీ మండల అధ్యక్షులు కొండలరావు, బీజేపీ నాయ కులు కాకురు శేఖర్, మండల ప్రజా పరిషత్ అధికారులు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## దేశ సర్వతోముఖాభివృద్ధికి అందరి సహకారం అవసరం



**అరకు రూరల్, ఆగస్టు 15, ప్రభాత వార్త :**

దేశం సుభిక్షంగా, శాంతియుతంగా ఉండి సర్వతోముఖాభివృద్ధి సాధించాలని తాము నిరంతరం ప్రార్థిస్తున్నామని అరకులోయ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు ప్రసాద్ పాల్ అన్నారు. 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అరకులోయ, అనంతగిరి, డుంబ్రిగూడ మండలాల్లోని వివిధ చర్చిలకు చెందిన దైవ సేవకులు శనివారం జెండా వందన కార్యక్రమాలను నిర్వహించారు. అరకులోయ పాస్టర్ ఫెలోషిప్ కమిటీ సభ్యులతో పాటు వివిధ క్రైస్తవ డినామినేషన్లకు చెందిన పలువురు పాస్టర్లు, దైవ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.


## ఆదివాసుల హక్కులు, చట్టాల పరిరక్షణకు పోరాడుదాం



**అరకు రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ఆదివాసుల హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్లూరి జిల్లా అరకు లోయ మండలం సరభగుడ గ్రామంలో కె. మగ్గన్న, కె. జగన్నాథం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయినా అసమానతలు, పేదరికం ఇంకా కొనసాగుతూనే ఉన్నాయన్నారు.కార్యక్రమంలో సరభగుడ గ్రామ పెద్దలు పి. రాము, సహదేవ్, అర్జున్, మాదేవి, గౌరి, లక్ష్మీతో పాటు యువజన నాయకులు ఆనంద్, కళ్యాణ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో జెండాను ఆవిష్కరించిన జేసీ శ్రీపూజ



**పాడేరు,ఆగస్టు15,ప్రభాతవార్త:**

2026న అల్లూరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం ఉదయం జాతీయ పతాకావిష్కరణ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పతాక ఆవిష్కరణలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ ముఖ్య అతిథిగా హాజరై, జిల్లా రెవిన్యూ అధికారి, కలెక్టరేట్ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు.జెండా ఆవిష్కరణ అనంతరం జాయింట్ కలెక్టర్ పోలీసు దళాల నుండి గౌరవ వందనం స్వికరించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రజా సంక్షేమం, జిల్లా సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా రెవిన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా రెవిన్యూ అధికారి ఏం వి ఎస్ లోకేశ్వర రావు , కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ నీలకంఠరావు, సిపిఓ ప్రసాదరావు, డీఎస్ఓ సివిల్ సప్లై , కలెక్టర్ వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలనాధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది స్కూల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జెండాను ఆవిష్కరించి మాజీ మంత్రి బాలరాజు



**పాడేరు,ఆగస్టు15,ప్రభాతవార్త:**

దేశ 80వ స్వాతంత్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తలారిసింగి గౌతమి పాఠశాలలో దినోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు ఐక్య అతిథిగా హాజరై జెండాకు గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



శ్రీకాకుళం, ఆగస్టు 15, ప్రభాతవార్త

గూనపాలెం సెక్టార్, దమ్మల రెల్లి వీధి అంగన్వాడీ కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం జరిగింది. పిల్లలు, వారి తల్లిదండ్రులు జెండా వందనంలో పాల్గొని జెండా వందనం చేసారు. పిల్లలకి ఆటలు ఆడించి చాక్లెట్స్ పంచిపెట్టారు. పిల్లలు వివిధ వేషధారణలలో పాల్గొని అందరిని ఆకట్టుకు న్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రంకి సంబంధిం చిన టీచర్స్ కె.పార్వతి, ఎల్.జ్యోతి, ఆయా శశికళ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జెండా సాక్షిగా ఐక్యత, అభివృద్ధిలో రాజకీయాలు ఉండబోవు



కవిటి, ఆగస్టు 15, ప్రభాతవార్త:

జెండా సాక్షిగా ఐక్యత అభివృద్ధిలో రాజకీయాలు ఉండబోవని పలువురు వక్తలు, ప్రజాప్రతినిధులు నొక్కి వక్కాణించిన సంఘటన కవిటి మండలంలో చోటు చేసుకుంది. ఇందుకు తార్కాణం కవిటి మండల పరిషత్ కార్యాలయంలో ఆగస్టు 15 సందర్భంగా జెండా ఎగరవేత కార్యక్రమంలో ప్రస్ఫుటంగా కనిపించింది. కవిటి మండల పరిషత్ కార్యాలయంలో ఆగస్టు 15 పర్వదినం సందర్భంగా జాతీయ జెండాను స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్, ఎమ్మెల్సీ రామారావు, ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ సంయుక్తంగా ఎగరవేయడం విశేషం. రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, కవిటి పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో ఎల్.త్రినాథ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రవివర్మ, కవిటి ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల చైర్మన్ పోల్లాయి జోగారావు, ఉన్నత పాఠశాలలో తెప్పల మోహన్ రావు, ఉషోదయ యువజన సంఘం భవనంలో గౌరవ అధ్యక్షులు బెందాళం చిట్టిబాబు, కవిటి ఒరియా పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ దయ మురళి బెహరా జెండాను ఎగురవేశారు.

## బోరుభద్రలో ప్రతిభకు ప్రోత్సాహం నరసింహమూర్తి స్మారక టాలెంట్ అవార్డులు



సంతబొమ్మాళి, ఆగస్టు 15, ప్రభాతవార్త

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని మరింత ఉన్నత స్థాయికి ప్రోత్సహించాలనే లక్ష్యంతో బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నరసింహమూర్తి స్మారక టాలెంట్ అవార్డులను ఘనంగా ప్రదానం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. పాఠశాల వ్యవస్థాపక ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మణిపాత్రుని నరసింహమూర్తి పట్నాయక్ స్మారకంగా ఏర్పాటు చేసిన ఈ ప్రతిభా పురస్కారాలను విద్యార్థులకు అందజేశారు. పదో తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానం సాధించిన కె.విజయేంద్రకు రూ.5వేలు నగదు బహుమతితో పాటు మెమెంటో, మెడల్, ద్వితీయ స్థానం సాధించిన బి.మనీష్ కుమార్‌కు రూ.3 వేలు నగదు, మెమెంటో, మెడల్, తృతీయ స్థానం సాధించిన డి.చరణ్‌కు రూ.2 వేలు నగదు, మెమెంటో, మెడల్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం సోమిరెడ్డి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి సత్కరించడం ద్వారా వారిలో మరింత పట్టుదల, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అన్నారు. ఇలాంటి అవార్డులు ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తిగా నిలిచి, చదువులో రాణించేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే భవిష్యత్ తరాలకు అదే గొప్ప పెట్టుబడి అని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల విజయాలను కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మణిపాత్రుని శ్రీనివాస్, అప్పిని వెంకటేష్, చింతాడ చిన్నారావు, బుసకల లక్ష్మయ్య, వల్లభ వసంతరావు, ముద్దపు రమణమూర్తి, ఆరంగి రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐతంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు!



టెక్కలి, ఆగస్టు 15, ప్రభాతవార్త :

టెక్కలి సమీపంలోని ఐతం ఇంజినీరింగ్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ డా. కె.సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్లు జాతీయ పతాకానికి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి ఎల్.ఎల్. నాయుడు జాతినుద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమ ప్రతిభను దేశ ప్రగతికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్రూ హాండ్స్ సహాయం



కంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త :

నిరుపేద విద్యార్థులకు ట్రూ హాండ్స్ ఫౌండేషన్ సేవా సంస్థ సహాయం అందించింది. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కంచిలి మండలం పెద్ద అంపూరం గ్రామంలో ప్రభుత్వ బడిలో చదువుతున్న పేద, అనాధ, సింగిల్ పేరెంట్ నలుగురు విద్యార్థులకు నిత్యావసరమైన స్టేషనరీ సామాగ్రిని అందజేశారు. ప్రతి ఏటా సహాయం అందించడానికి ట్రూ హాండ్స్ సభ్యులందరికీ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్ట్స్ సంస్థ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



శ్రీకాకుళం, ఆగస్టు 15, ప్రభాతవార్త :

ఆర్ట్స్ సంస్థ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూక సన్యాసిరావు డైరెక్టర్ మాట్లా డుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలాలను గుర్తు చేసుకుంటూ దేశ అభివృద్ధిలో సంక్షేమ పథకాలు ప్రజల భాగస్వామ్యంతో అందించాలని రాజ్యాంగబద్ధంగా యువత చైతన్యం కలిగి హక్కులను అమలు జరిగే విధంగా కృషి చేయాలని అన్నారు. ఆర్ట్స్ సంస్థ ద్వారా ఈ ప్రాంతాల్లో పలు జీవనోపాధి కార్యక్రమాలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ నూక అనూప్, మన్యం సహజ ఉత్పత్తిదారుల కమిటీ సీఈఓ బి.శంకర్‌రావు, ఆర్ట్స్ కోఆర్డినేటర్ ఎల్.సందీప్, పాలకొండ ప్రధానోపాధ్యాయురాలు నిర్మల పాల్గొన్నారు.

## సీతంపేట ఐటిడిఏలో 39 మందికి ఉత్తమ సేవా అవార్డులు



సీతంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త :

ఐటిడిఏ పరిధిలో వివిధ శాఖల్లో పని చేస్తోన్న 39 మంది ఉద్యోగులకు ఉత్తమ సేవా అవార్డులను స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, ఐటీడీఏ పీవో పవర్ స్వప్నిల్ చేతుల మీదుగా అందజేశారు. శనివారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి 80వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వివిధ శాఖల్లో పని చేసిన ఉద్యోగులకు ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని అన్నారు. భవిష్యత్‌లో దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిడి అన్నదొర, డిప్యూటీ డీఈవో పి.నారాయడు, పీహెచఓ వెంకట గణేష్, ఏవో సునీల్, ఏఓ విజయరాణి, క్రీడల నిర్వహణ అధికారి జాకబ్ దయానంద్. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



హిరమండలం, ఆగస్టు 15, ప్రభాతవార్త

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా శనివారం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయ అవారణలో జాతీయ జెండాను తహసీల్దార్ కొప్పల బాలకృష్ణ రెవిన్యూ సిబ్బంది, టీడీపీ నాయకులతో కలసి ఆవిష్కరించి జాతీయ పతాకానికి వందనం సమర్పించారు. హిరమండలం మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ ప్రత్యేక అధికారి కే.బాలకృష్ణ ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ తూలుగు మేనకా జెండాను ఎగురవేశారు. ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో ఎం ఈ ఓ కిలారి రాంబాబు, ఎం ఆర్ సి సబ్బందితో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై యాదగిరి మధు సూదనరావు పోలీస్ సిబ్బందితో కలసి జెండాను ఎగురవేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు.

## పాఠశాలకు సౌండ్ స్పీకర్ అందజేత



సంతబొమ్మాళి, ఆగస్టు 15, ప్రభాతవార్త :

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మరువాడ పంచాయతీ దిబ్బల మరువాడ ఎంపీఈపీ పాఠశాలకు సూరాడ బాలకృష్ణ (నాయక్ బాయ్) సౌండ్ స్పీకర్‌ను అందజేశారు. పాఠశాల చైర్మన్ గంట లిఖిత, ప్రధానోపాధ్యాయురాలు మాలతి మేడం చేతుల మీదుగా ఈ సౌండ్ స్పీకర్‌ను పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, పెద్దలు బాలకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కొత్తూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త :

మండల ప్రజా పరిషత్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, పారాపురం హైస్కూల్ తదితర ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ, సీనియర్ తెదేపా నాయకులు లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యత, అభివృద్ధి లక్ష్యాలతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో లోతుగెడ్డ తాతబాబు, పడాల వెంకటకృష్ణ, లోతుగెడ్డ శంకరరావు, గండివలస ఆనందరావుతో పాటు మండల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడవాడలా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఇచ్ఛాపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త :

వాడవాడలా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్టేట్‌బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వద్ద చీఫ్ మేనేజర్ నీలకంఠ సాహు జాతీయ జెండా ఆవిష్కరించారు. మండపల్లి ఆంధ్రా బాపిస్ట్ చర్చిలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి ప్రత్తి అన్వేష్ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ దేవేంద్రరెడ్డి, రవీంద్రభారతిలో డాక్టర్ వివేక్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ బి.కృష్ణ, స్వర్ణభారతిలో చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈదుపురం శ్రీవిద్యానికేతన్‌లో కరస్పాండెంట్ మజ్జి మార్కండేయులు, శాంతినికేతన్ స్కూల్ దక్కత కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బాలబ్రహ్మానందసరస్వతి, నీలావుపుట్టుగలో మాజీ ఎంపీపీ నీలాపు ఢిల్లీరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ సూర్యారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ జాతీయ జెండా ఆవిష్కరించారు. జనసేన ఆధ్వర్యంలో దాసరి రాజు 80 అడుగుల భారీ జెండాతో ర్యాలీ నిర్వహించారు.



బాలకృష్ణాపురంలో బోరుభద్ర లోహిదాసు, జ్ఞానభారతి స్కూల్‌లో రూరల్ ఎస్సై జనార్ధనరావు, 22వ వార్డు అంగన్వాడీ కేంద్రం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఐసీడీఎస్ కార్యాలయంలో పీఓ రాజేశ్వరి, ఆటో యునియన్ వద్ద రాష్ట్ర రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ కొండ శంకర్‌రెడ్డి, రూరల్ ఎస్సై జనార్ధనరావు, గొల్లవీధిలో బిజెపి ఆధ్వర్యంలో ధనుష్ రంగా, ధర్మపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కొళిగాంలో స్కూల్ చైర్మన్ శ్రీకాంత్ మహంతి, పంజావీధి స్కూల్‌లో చైర్మన్ దొరబాబు జాతీయ జెండా ఆవిష్కరించారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న కమిషనర్ రామచంద్రరావు



రాజాం, ఆగస్టు 15, ప్రభాతవార్త :

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విభిన్న ప్రతిభావంతులు విభాగంలో ఉత్తమ అవార్డును పరిశ్రమలు శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా రాజాం మున్సిపల్ కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు అందుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనతి కాలంలో రాజాం మున్సిపాలిటీలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ అలాగే అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్న తరుణంలో ఈ అవార్డును ప్రధానం చేశారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవార్డు వచ్చినందుకు గాను మున్సిపల్ కమిషనర్ తీరుపై సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డులు ప్రధానం కార్యక్రమంలో విజయనగరం జిల్లా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా ఎస్.పి. దామోదర్ ఉన్నారు.

## వీరఘట్టంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



వీరఘట్టం, ఆగస్టు 15 ప్రభాతవార్త :

మండలంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నా రు. తహాశీల్దార్ కార్యాలయంలో వి.రాజేశ్వర రావు పతాకావిష్కరణ గావించగా ఆర్ఐ రవితేజ, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దమలపాటి వెంకట రమణ నాయుడు జెండాను ఎగురు వేయగా ఎంపీడీవో బి.వెంకటరమణ, సిబ్బంది పాల్గొ న్నారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎస్.షణ్ముఖరావు పతాకవిష్కరణ గావించగా ఏఎస్ఐలు సత్యనారాయణ, కృష్ణంనాయుడులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి డివి రమణ జెండాను ఎగురువేయగా ఈవో సిహెచ్‌వి కూర్మి నాయుడు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ త్రినాథ్ పతాకావిష్కరణ గావించగా సీనియర్ అధ్యాపకులు ఎం.కమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ గౌరు నాయుడుకు జిల్లా ఉత్తమ అవార్డు



వీరఘట్టం, ఆగస్టు 15 ప్రభాతవార్త :

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు స్థానిక జూనియర్ కళాశాల మైదాన ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. వీరఘట్టం మండల విద్యాశాఖ అధికారి 1గా పని చేస్తున్న దనుకొండ గౌరు నాయుడును ఉత్తమ ఎంఈఓగా ఎంపిక చేస్తూ జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేసారు. అలాగే స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న జి.కృష్ణారావు, నీలానగరం విఆర్ఓ పి.నగేష్‌లకు, అలాగే ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న గంటా రామకృష్ణలకు కూడా అవార్డులను అంజేసారు. అవార్డులు అందుకున్న వీరందరికీ తహాశీల్దారు వి.రాజేశ్వరరావు, ఎంపీడీవో బి.వెంకటరమణ, ఎంఈఓ2 ఆర్.ఆనందరావు, ఏపీవో జీ.సత్యము నాయుడు, ఆర్ఐ రవితేజ అభినందనలు తెలిపారు.

### త్యాగమూర్తుల కృషి ఫలితమే..

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు :ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, ఆగస్టు 15, ప్రభాతవార్త :

ఎందరో త్యాగమూర్తుల కృషి ఫలితమే నేడు 80 స్వతంత్ర వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలస పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్‌విఎస్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి, సంక్షేమంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలు గన్న సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. ఎస్‌వి ఎస్ స్కూల్ కరెస్పాండెంట్ పేడాడ ప్రతాప్ కుమార్, ఎంఈఓ కేవ రాములు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, తమ్మినేని నాని, ఎంఈఓ కేవ రాములు, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా పండగ



కోటబొమ్మాళి, ఆగస్టు 15, ప్రభాతవార్త:

స్థానిక మండల పరిషత్ వాణిజ్య సముదాయాలు వద్దనున్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పలువురు దళిత నాయకులు ఆయన విగ్రహానికి శనివారం పూలమాలలు వేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చేసిన ఈ కార్యక్రమంలో దళిత నాయకులు దువ్వారపు సింహాచలం, బోకర సిమ్మయ్య, బోకర జడ్డెన్న, కూన మల్లేసు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

## సిక్కోలు ఉద్దానం సేవా సమితి ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థిక సహాయం



కవిటి, ఆగస్టు 15, ప్రభాతవార్త

కవిటి మండలం కె తొత్తిడిపుట్టుగకు చెందిన పోడియా గోపాల్ శ్రీకాకుళం జిల్లాకు పట్టి పీడిస్తున్న మహమ్మారి కిడ్నీ వ్యాధితో చనిపోవడం జరిగింది. ఇతనికి భార్యతో పాటు నలుగురు కుమార్తెలు రేష్మ, అఖిల, మధు, ప్రియ, నందిని ఉన్నారు. నలుగురు పిల్లలతో తన జీవనం ఎలా సాగుతుందని ఆవేదన పడుతుంది. దయచేసి నా పిల్లలకు మీ వంతు సహాయం అందించండని కోరడం జరిగింది. వెంటనే స్పందించి సిక్కోలు ఉద్దానం సేవా సమితి వారు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు రంజిత్, చిట్టిబాబు, సూర్యప్రకాష్, శేషగిరి, దేవరాజ్, సంతోష్, ప్రవీణ్, కార్తీక్, భగవాన్ పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కంచిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త :

మండలంలో 80వ జాతీయ దినోత్సవ జెండా పండగ కార్యక్రమం వాడవాడల ఘనంగా జరిగింది. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఎన్.రమేష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కార్యాలయం వద్ద మండల అభివృద్ధి అధికారి వి.తిరుమలరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై పారినాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కంచిలి సచివాలయం వద్ద పంచాయతీ విస్తరణాధికారి జి.వీరభద్ర స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## స్వాతంత్ర్య పోరాట త్యాగాలను స్మరించుకోవాలి : కలెక్టర్

### కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



శ్రీకాకుళం, ఆగస్టు 15 ప్రభాతవార్త :

స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను, వారు పాటించిన రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనభై సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, ఆనాడు గాంధీజీతో పాటు అనేకమంది పోరాట యోధులు పడిన కష్టాలు, సేవలు నేటి తరం చిన్న పిల్లలకు సైతం తెలిసేలా వివరించాలని ఆయన సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ నిబంధనలకు కట్టుబడి తమ విధులను సక్రమంగా నిర్వహించినప్పుడే కలెక్టరేట్‌తో పాటు అన్ని ప్రభుత్వ వ్యవస్థల పనితీరు మెరుగ్గా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అక్కడే మహాత్మా గాంధీ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ హరి ఓం పాండియాతో కలసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు స్వయంగా మిఠాయిలు పంచిపెట్టారు. వారితో కొద్దిసేపు ముచ్చటించారు. కార్యక్రమానికి కలెక్టరేట్‌లోని పలు విభాగాల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పలాస, ఆగస్టు 15, ప్రభాతవార్త :

పలాస నియోజకవర్గం కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో, బాధ్యతా యుతంగా సేవలందించిన మున్సిపల్ ఉద్యోగులను గుర్తించి బెస్ట్ ఎంప్లాయ్ అవార్డులను ఎమ్మెల్యే గౌతు శిరీష అందజేశారు. ఉద్యోగుల సేవలను అభినందిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు, ఇతర పోటీదారులకు బహుమతులను ఎమ్మెల్యే గౌతు శిరీష అందజేసి అభినందించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది, నియోజకవర్గ ముఖ్య నాయకులు కూటమి నాయకులు స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



బూర్జ, ఆగస్టు 15 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. బూర్జ మండలం వావం పంచాయతీ పరిధిలో ఉన్న ఉవ్వపేట గ్రామం వద్ద నీలాదేవి పురం ఎత్తిపోతల పథకాన్ని ఆయన పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎత్తిపోతల పథకం ద్వారా పూర్తిస్థాయిలో సాగునీరు అందించేలా చర్యలు చేపడుతున్నమన్నారు. గతంలో కూడా తెలుగుదేశం పాలనలోనే నీలాద్రిపురం ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా అప్పట్లో ఆ ప్రాంత పంట పొలాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడం వలన పుష్కలంగా పంటలు పండించి రైతులు కళ్లలో ఆనందం చూశామన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాదరావు, డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు పీరుకట్ల సీతబాబు, ప్రభాకరరావు, జగన్నాథం నాయుడు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

## 50 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ



కోటబొమ్మాళి, ఆగస్టు 15, ప్రభాతవార్త:

80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం కోటబొమ్మాళి రైతు బజారు నుంచి కొత్తపేట వరకు మండలం చీపుర్లపాడు పంచాయతీ పరిధిలో గల అదిత్య ప్రైవేటు పాఠశాల విద్యార్థులు 50 అడుగుల భారత జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. నాలుగు రంగుల యూనిఫామ్లతో విద్యార్థులు మెయిన్‌రోడ్డులో భారతమాతాకు జై అంటు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెట్ చింతు రాజారావు, ప్రిన్సిపాల్ గొద్దు ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే 200 అడుగుల జాతీయ జెండాతో ఎస్‌విఏఎం ప్రైవేట్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాఠశాల కరెస్పాండెంట్ నౌపడ రామారావు తదితరులు ఉన్నారు.

## వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

సంతబొమ్మాళి, ఆగస్టు 15 ప్రభాతవార్త



స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, పాఠశాలలు, పోలీస్ స్టేషన్‌లలో శుక్రవారం మువ్వ న్నల జెండా రెపరెపలాడింది. సంత బొమ్మాళి మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు జాతీయ జెండా ఎగుర వేసి గౌరవ వందనం చేశారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హేమసుందర్ జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. అలాగే సంతబొమ్మాళి పిఎసియస్ కార్యాలయం ఆవరణలో అధ్యక్షులు కాంతారావు జెండా ఎగురవేశారు. సంతబొమ్మాళి,నౌపడ పోలీస్ స్టేషన్‌ల వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఆసుపత్రులు,గ్రామ సచివాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలలో జాతీయ జెండా రెపరెపలాడింది. 80వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని పాఠశాలలలో విద్య కమిటీ చైర్మన్‌లు జాతీయ జెండా ఎగరవేస్తూ స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు.

16 -8Pg9th cheli.qxd:16 -8Pg9th cheli.qxd 1/1/02 6:27 AM Page 1



# పావ్‌బాజీ రుచులు

పావ్ అంటే బన్ను, భాజీ అంటే కూరగాయలు. వీటితో తయారయ్యే పావ్‌బాజీ.. మనందరికీ మహా ఇష్టం. చిన్న చిన్నగా చినుకులు పడుతుంటే. వేడి వేడిగా పావ్‌భాజీ తింటుంటే ఆహా.. ఎంత బాగుంటుందో.. వీధుల్లో దొరికే పావ్‌భాజీ రకాలు ఇంట్లోనే చేసుకుందామా !

## జైన్‌పావ్‌బాజీ



**కావలసినవి:** కాశ్మీరీ మిర్చి-12, నూనె-టేబుల్ స్పూన్, వెన్న-మూడు చెంచాలు, జీలకర్ర-చెంచా, క్యాప్సికం ముక్కలు- అర కప్పు, టొమాటో ముక్కలు-రెండు కప్పులు, కారం-2 చెంచాలు, పావ్‌భాజీ మసాలా-ఒకటిన్నర చెంచా, ఉప్పు-తగినంత, సన్నగా తుంచిన క్యాలీఫ్లవర్, పచ్చి బఠాణీలు-ఒక కప్పు చొప్పున, కొత్తిమీర తరుగు-అర కప్పు, బన్నులు-8, వేయించిన అప్పడాలు-8, నిమ్మరసం-చెంచా, **తయారీ:** కాశ్మీరీ మిర్చిని కొద్ది నీళ్లతో గ్రైండ్ చేసుకోవాలి. కడాయిలో నూనె, కొద్దిగా వెన్న వేసి వేడయ్యాక జీలకర్రను వేయించాలి. అందులో మిర్చి పేస్టు, క్యాప్సికం, టొమాటో ముక్కలు, అర కప్పు నీళ్లు,కారం, పావ్‌భాజీ మసాలా, ఉప్పు వేసి 5 నిమిషాలు ఉడికించాలి. తర్వాత క్యాలీఫ్లవర్ ఉడికించిన బఠాణీల గుజ్జు, కొత్తిమీర తరుగు వేసి మరో 5 నిమిషాలు ఉడికించాలి. మధ్య మధ్యలో కలియతిప్పుతూ, మెదుపుతూ ఉండాలి.



కడాయిలోరెండు చెంచాల వెన్న, పావు చెంచా పావ్‌భాజీ మసాలా వేసి రెండు వైపులా వేయించుకోవాలి. ఉల్లి, టొమాటో స్లయిసులు, నిమ్మ చెక్క, పాపడ్‌లతో ఈ జైన్ పావ్ భాజీ సూపర్‌గా ఉంటుంది.

## చీజ్ పావ్‌బాజీ

**కావలసినవి :** నూనె-3 చెంచాలు, బంగాళదుంపలు-3, టొమాటోలు-5, క్యారెట్-1, బీన్స్-6, ఉల్లిపాయలు-2, పచ్చిమర్చి-3, క్యాప్సికం-1, కాశ్మీరీ చిల్లీ పౌడర్-2 చెంచాలు, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్-చెంచా చొప్పున, ఉప్పు- తగినంత, పసుపు-అర చెంచా, ధనియాల పొడి, గరం మసాలా-రెండు చెంచాల చొప్పున, పావ్‌భాజీ మసాలా, బన్‌లు-8, చీజ్-కప్పు, నెయ్యి-2 చెంచాలు,కొత్తిమీర తరుగు-అరకప్పు

**తయారీ :** బంగాళదుంపలు, టొమాటోలు,క్యారెట్ బీన్స్‌లను కడిగి ముక్కలు కోసి ఉడికించాలి. చల్లారాక మెత్తగా మెదపాలి. కడాయిలో నూనె వేడయ్యాక ఉల్లి, పచ్చిమర్చి, క్యాప్సికం వేసి వేయించాలి. ఉడికించిన కూరగాయల మిశ్రమం, ఉప్పు, పసుపు, కారం, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్, ధనియాల పొడి, గరం మసాలా, పావ్‌భాజీ మసాలా,కొన్ని నీళ్లు వేసి కలియతిప్పి మగ్గనివ్వాలి. కొత్తిమీర, చీజ్ తరుగు వేసి దించేయాలి. పావ్‌ను నేతిలో వేయించాలి. వేడివేడిగా ప్లేటులో వడ్డించుకుని తినడమే తరువాయి.

## ముంబై పావ్‌బాజీ..

**కావలసినవి :** బన్నులు-8, వెల్లుల్లి ముక్కలు-2 చెంచాలు, ఉల్లి, క్యారెట్, టొమాటో,క్యాబేజ్, పచ్చి బఠాణీలు- ఒక కప్పు చొప్పున, క్యాప్సికం-అర కప్పు, కట్ చేసిన క్యాలీఫ్లవర్-2 కప్పులు, బంగాళదుంపలు-4, పావ్‌భాజీ మసాలా-3 చెంచాలు, అల్లం మిర్చి ముద్ద-చెంచా, నిమ్మరసం-చెంచా, వెన్న-2 చెంచాలు, కొత్తిమీర తరుగు-పావు కప్పు, ఉప్పు-తగినంత నూనె- అరకప్పు.

**తయారీ :** ముందుగా బన్నులను నేతిలో వేయించి పెట్టుకోవాలి. కడాయిలో నూనె కాగాక వెల్లుల్లి, అల్లం మిర్చి ముద్ద వేసి కొన్ని క్షణాలు వేయించాలి. తర్వాత ఉల్లి, టొమాటో, క్యారెట్ ముక్కలు, క్యాలీఫవర్ , క్యాబేజ్,



పచ్చి బఠాణీలు, బంగాళదుంప ముక్కలు వేయించాలి. చివర్లో పావ్‌భాజీ మసాలా, ఉప్పు, నిమ్మరసం వేసికలియబెట్టి దించేయాలి. ఉల్లి, మిర్చి ముక్కలు, కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేస్తే సరి ఘుమఘుమలాడే పావ్‌భాజీ సిద్ధం. ఎక్కువ మంది ఇష్టంగా తినే ముంబై రకం ఇది.

## పనీర్ పావ్‌బాజీ

**కావలసినవి :** బన్నులు-8, బంగాళదుపంలు-3, టొమాటోలు-4, ఉల్లిపాయలు-2, పనీర్- కప్పు, ఉప్పు-కొద్దిగా,అ ల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా, కారం-చెంచా, పసుపు-అరచెంచా, నెయ్యి, కసూనతరి మెంతి,, పావ్‌భాజీ మసాలా-2 చెంచాల



చొప్పున, కొత్తిమీర తరుగు-అర కప్పు, నిమ్మరసం-చెంచా.

**తయారీ :** అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో కొద్దిగా నెయ్యి వేసి అందులో టొమాటో ముక్కలు, పచ్చి బఠాణీలు, క్యాప్సికం, ఉడికించి చిదిమిన బంగాళదుంప, అల్లం వెల్లుల్లి ముద్ద, ఉప్పు వేసి రెండు నిమిషాలు వేయించాలి. అరకప్పు నీళ్లు పోసి మూత పెట్టాలి. మగ్గిన తర్వాత మెత్తగా మెదపాలి. కారం, పసుపు, పావ్‌భాజీ మసాలా, కస్తూరి మెంతి వేసి కలియతిపానపలి. చరివర్లో పనీర్ నెయ్యి, ఉల్లి, కొత్తిమీర తరుగు, నిమ్మరసం వేసి ఒక నిమిషం ఉంచి దించేయాలి. అంతే నేతిలో వేయించిన బన్నుతో భాజీ అమోఘంగా ఉంటుంది.

## గ్రీన్ పావ్‌బాజీ



**కావలసినవి :** బన్నులు-6, క్యాలీఫ్లవర్, క్యాప్సికం, బూడిద గుమ్మడి ముక్కలు, సొరకాయ ముక్కలు, బచ్చలి కూర, కొత్తిమీర, ఉల్లి కాడల తరుగు, పచ్చి బఠాణీలు-అన్నీ ఒక కప్పు చొప్పున, వెల్లుల్లి ముక్కలు- 2 చెంచాలు, బంగాళ దుదంపలు-3, పచ్చిమిర్చి ముద్ద-చెంచా, ఉప్పు, పసుపు-చెంచా చొప్పున, వెన్న, నూనె-పావు కప్పు చొప్పున, పావ్‌భాజీ మసాలా-3 చెంచాలు,ఉల్లి ముక్కలు-కొద్దిగా, నిమ్మకాయ-ఒకటి. **తయారీ :** బన్నులను నేతిలో వేయించాలి. బూడిద గుమ్మడి, సొరకాయ, బంగాళదుంపల ముక్కలు, పచ్చి బఠాణీలనుకుక్కర్లో ఉడికించుకోవాలి. బచ్చలి, ఉల్లికాడల ముక్కలను రెండు నిమిషాలు ఒక పాత్రలో ఉడికించి చల్లారాక గ్రైండ్ చేయాలి. వెల్లుల్లి, మిర్చి ముద్దను నేతిలో వేయించాలి. అందులో సన్నగా తుంచిన కానయలీఫ్లవర్, క్యాప్సికం ముక్కలు వేసి అడుగంటకుండా కలియతిప్పుతూ మగ్గనివ్వాలి. ఇందులో కుక్కర్లో ఉడికించిన ముక్కలు,కొన్ని నీళ్లు, పసుపు వేయాలి. దగ్గర పడ్డాక బచ్చలి పేస్టు, పావ్‌భాదజీ మసాలా వేసి నిమిషం పాటే సన్న సెగ మీద ఉంచి దించేస్తే సరిపోతుంది. ఉల్లి,(నిమ్మ రసాలతో వహ్వా అనిపిస్తుంది. *

# మౌనగీతం మనసు తాకిన వేళ !



జనగణమన గీతం వింటేనే వళ్లు పులకరిస్తుంది. ఒక్కసారిగా దేశభక్తి భావం ఉప్పొంగు పోతుంది. జాతీయ గీతం విననంతనే మనసు ఉల్లాసంగా పరుగెడ్కుతుంది. ఏదో తెలియని భావం మనసంతా నిండిపోతుంది. అద జనగణమన స్వరం లయ బద్ధంగా విన్నపుడు. కానీ 500 మంది మూగ విద్యార్థులైతే ఎలాగైనా తమ కొచ్చిన భాషలో మౌనంగానే సంకేత భాషతో 'జనగణమన' పాడి జనాన్ని ఆకట్టుకున్నారంటే వారిలోని హృదయ స్పందనను అర్థం చేసుకోవచ్చు. వారి హావభావాలే మనిషిని కట్టిపడే సాయి. అంటే సంకేత భాషలో 'జనగణమన'కు మౌనగీతాలపన చేసి జనులందరినీ ఆకట్టుకున్నారంటే మాటలా! వారు అలా సంకేత గీతం పాడుతుంటే దేశభక్తికి అసలు సిసలు రూపం స్వరం కాదు, గళం కాదు, హృదయస్పందనేనని అర్థమౌతుంది. 'వందేమాతరం' అన్నా చెవి కోసుకునే వారు సైతం ఈసారి ఆ చిన్నారుల మౌనగీతాలను ఆలకించారు. 14 ఏళ్ల క్రితమే తొలిసారిగా ముంబయి బాల బాలికలు 'ఈ మౌనగీతా'నిక సంకేత భాషను జత కలిపి రక్తి కట్టించారు. వారిలో కొంత మంది వినికిడి లోపం ఉన్నవారు కూడా ఉండటం విశేషం. కేవలం వారి హృదయ స్పందన ద్వారానే మనసులోని భావాలకు దృశ్యరూపం ఇచ్చారు. వారి ప్రతి సంకేతమూ వారిలోని 'భారతీయత'ను తట్టి లేపింది. ముంబయి లోని ప్రత్యేక అవసరాలున్న 8 పాఠశాల ల్లోని కనీసం 500 మంది. సృజించిన దేశభక్తి గీతాలలో ఆనాటి థియేటర్‌లోని ప్రేక్షకులను కదలకుండా కూర్చోబెట్టింది. ప్రతి చిన్నారి చేతి కదలికల్లో దేశభక్తి భావ ధ్వనించింది. ప్రతి ఒక్కరిలోనూ భారతీయులుగా పుట్టా మన్న గర్వం తొణికిసలాడింది. ముద్రా గ్రూప్..బిగ్ సినిమాస్ కోసం 2011లో రూపొందించినది సైలెంట్ నేషనల్ ఆంథమ్ ప్రచారం వెనుక ఈ అద్భుతమైన ఆలోచన ఉంది. అంటూ బాబీ పవార్ ఆలోచన నుంచి ఈ ప్రయోగం పుట్టింది. సాధారణంగా జాతీయ గీతాన్ని వింటాం. కానీ ఈ సారి దాన్ని వినకుండా చూడాల్సి వచ్చింది. వినికిడి, మాటల లోపం ఉన్న చిన్నారులు సంకేత భాషలో 'జనగణమన'ను ప్రదర్శించారు. దేశభక్తిని వినిపించకుండా అనుభూతి చెందేలా చేసిన ఈ ఆలోచన ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. కాన్స్ లయన్స్‌లో ఒక సిల్వర్, రెండు బ్రాంజ్ అవార్డులను సొంతం చేసుకుంది.

## వాదన దేనికి?

అక్కాచెల్లెళ్లు, అన్నాతమ్ముళ్లు... తోబుట్టువులు ఎవరైనా చిన్న తనంలో పోట్లాడుకోవడం, ఆడుకోవడం సహజమే కదా! అయితే, ఇలా వాదించు కోవడం వల్ల పిల్లల్లో సామాజిక నైపుణ్యాలు, పద ఉచ్చరణ సమస్యను పరిష్కరించే టెక్నిక్‌లు, కాంపిటీటివ్ స్పిరిట్ నేషనల్ డెవలప్‌మెంట్ డిగ్రీ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ చేసిన పరిశోధనలు చెబుతున్నాయి.



## సూర్యభగవానుడు

సూర్యభగవానుడిని ప్రత్యక్ష దైవంగా భావిస్తూ ఆరాధించడమనేది వేదం కాలం నుంచీ వుంది. అవతార మూర్తులు .. ఇంద్రాది దేవతలు .. మహర్షులు .. సూర్య భగవానుడిని ఆరాధించిన వారే. సూర్యోదయంతోనే సమస్త జీవులలో చైతన్యం మొదలవుతుంది. ఆ జీవరాశికి అవసరమైన ఆహారాన్ని ప్రకృతి ద్వారా సూర్యుడే అందజేస్తూ ఉంటాడు. అందువల్లనే సమస్త జీవుల జీవనానికి ఆధారభూతుడు సూర్యుడని చెబుతుంటారు. సూర్య కిరణాల వలన అనేక రకాల రోగకారక క్రిములు నశిస్తాయి. అందువలన అనారోగ్యం బారిన పడకుండా ఉండటం జరుగుతుంది. ఈ



కారణంగానే తమ నివాస ద్వారం తూర్పు ముఖంగా ఉండేలా చూసుకుంటూ వుంటారు. సూర్య నమస్కారం వలన శారీరక పరమైన ఆరోగ్యం కలుగుతుంది. అలాంటిసూర్యభగవానుడి పూజకి, జాజి .. తామర .. పొగడ .. పున్నాగ .. మోదుగ .. గన్నేరు .. సంపెంగ .. గులాబి .. మందారాలు శ్రేష్ఠమైనవిగా ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి. సూర్య నమస్కారాల వలన .. ఆయన పూజలో ఈ పూలను ఉపయోగించడం వలన ఆయురారోగ్యాలు కలుగుతాయని స్పష్టం చేస్తున్నాయి.

# తెర



## 'VISA వింటారా సరదాగా' రెండో టీజర్ విడుదల

అక్టోబర్ 17న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలజు।లీతి వింటారా సరదాగ్గా చిత్రానికి సంబంధించిన రెండో టీజర్ తాజాగా విడుదలై సోషల్ మీడియాలో మంచి స్పందనను సొంతం చేసుకుం టోంది.ఉద్భవ్ రఘు ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆయన తెరకెక్కిస్తున్న ఈ క్విర్కీ క్యాంపస్ టు యుఎస్ఎ రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ ఎస్. మరియు సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. అశోక్ గల్లా, శ్రీ గౌరీ ప్రియ జంటగా నటిస్తుండగా.. రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్, హర్ష చెముడు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఈ రెండో టీజర్‌ను పూర్తిగా కథానాయకుడి కోణంలో రూపొందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రేమ, అమ్మాయిల వల్ల అబ్బాయిల జీవితంలో ఎదురయ్యే ట్రబుల్స్ గురించి అశోక్ గల్లా పాత్ర తనదైన శైలిలో చెప్పే మాటలు యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సహజమైన సంభాషణలు, చురుకైన హాస్యం, మనసును హత్తుకునే ఎమోషన్స్‌తో సాగిన ఈ మోనోలాగ్ టీజర్‌కు మరింత క్రేజ్ తీసుకొచ్చింది.అయితే ఈ టీజర్‌లో అందరి దృష్టిని ఆకర్షించిన మరో ఆసక్తికరమైన అంశం ఖలేజ్గా చిత్రంలోని ఐకానిక్ డైలాగ్‌కు సంబంధించిన రిఫరెన్స్. ఊహించని విధంగా వచ్చిన ఈ రిఫరెన్స్ అభిమానుల్లో ఉత్సాహాన్ని మరింత పెంచింది.విజయ్ బుల్గానిన్ అందించిన సంగీతం టీజర్‌లోని ఎనర్జీకి మరింత బలాన్ని చేకూర్చింది. వినోదం, ప్రేమ, యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో రూపొందిన జు।లీతి వింటారా సరదాగ్గా రెండో టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. VISA వింటారా సరదాగా చిత్రం అక్టోబర్ 17న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

## 'ది ఇండియన్ బార్డర్' సాంగ్ లాంచ్

ఆర్ట్ ఇన్ హార్ట్ క్రియేషన్స్ బ్యానర్ మీద నివేద్య రెడ్డి నిర్మాణంలో డి.ఎస్. బాషా దర్శకత్వం వహించిన చిత్రంది ఇండియన్ బార్డర్ ఈ సినిమాలో కిరణ్ యార్లగడ్డ, ఆదర్ష్, మురళీ మోహన్, మేఘా శ్రీ, సింధు తులాని ముఖ్య పాత్రలను పోషించారు. ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఈ మూవీ నుంచి ఓ దేశ భక్తి గీతాన్ని విడుదల చేశారు.జిందా రహేన్ తో డ్యూటీ అంటూ సాగే ఈ పాట అడ్రినల్ రష్‌లా ఉంది. గూస్ బంప్స్ ఇచ్చేలా, నరనరాల్లో దేశభక్తిని రగిల్చేలా ఈ పాట సాగింది. ఇక ఈ పాటకు ఆనంద్ మంత్ర బాణీ, డి.ఎస్. బాషా సాహిత్యం, శరవణ గాత్రం దేశ భక్తి గీతంగా మార్చే సింది .మేజర్ ఎస్‌పీఎస్ ఒబేరాయ్ మాట్లా డుతూ.. దేశం గురించి, సైన్యం గురించి సినిమా తీయడం ఆనందంగా ఉంది. అందరూ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలి. బయటి ఆహారాన్ని తినొద్దు. ఈ మూవీ మంచి



విజయం సాధించాల్లి అని అన్నారు. హీరో, రైటర్ కిరణ్ యార్లగడ్డ మాట్లాడుతూ.. .. ది ఇండియన్ బార్డర్ ఈవెంట్ కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. పాలస్తీనా వార్ టైంలో ఈ కథ నాలో పుట్టింది. డి.ఎస్.బాషా గారు ఈ కథకు ఓ స్వరూపాన్ని తీసుకు వచ్చారు. ఎక్స్ ఆర్మీ పర్సన్స్, మీడియా మాకు ఎంతగానో సపోర్ట్ చేసింది. సైనికుడు చేసే త్యాగం, సైనికుడి భార్య చేసే త్యాగాల్ని ఇందులో చూపించాం. దర్శకుడు డి.ఎస్. బాషా మాట్లాడుతూ.. .. ది ఇండియన్ బార్డర్త్ ఈవెంట్‌కి వచ్చిన ఆర్మీ అధికారులు, మీడియా వారికి థాంక్స్.

## 'పొలిమేర 3'లో 'విరావి'గా కింగ్ అర్జున్

వంశీ నందిపాటి ఎంటర్‌టైన్ మెంట్స్, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ సంయుక్తంగా నిర్మిస్తున్న మిస్టిక్ థ్రిల్లర్ పొలిమేర3 ఈ చిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా విరావిగా ఓ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించ బోతున్నారు. ఆగస్టు 15న అర్జున్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. ఓటీటీలోమా ఊరి పొలిమేర్థతో సంచలనం సృష్టించి, 'పొలిమేర 2'తో థియేట్రికల్ బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్న ఈ మిస్టిక్ థ్రిల్లర్ ఫ్రాంచైజ్ ఇప్పుడు తదుపరి అధ్యాయంలోకి అడుగు పెట్టింది. ఈ ఇద్దరు అభిరుచి గల నిర్మాతల అసోసియేషన్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం మరింత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల 'పొలిమేర 3' చిత్రాన్ని చిత్రబృందం ఘనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే ఈ అనౌన్స్‌మెంట్‌లో అతిపెద్ద సర్‌ప్రైజ్, ప్రధాన ఆకర్షణ యాక్షన్ కింగ్ అర్జున్ సర్జాపొలిమేర్థ యూనివర్స్‌లోకి ఎంట్రీ ఇవ్వడం.బ్లాస్ట్ జోన్థతో భారీ విజయాన్ని అందుకున్న అర్జున్.. ఈ ఫ్రాంచైజ్‌లో పవర్‌ఫుల్ పాత్రలో కనిపించను న్నారు.అర్జున్ సర్జా పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయన పాత్ర పేరును వెల్లడిస్తూ ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్‌ను



విడుదల చేశారు. ఈ చిత్రంలో అర్జున్ 'విరావి' పాత్రలో నటిస్తున్నారు. పోస్టర్‌లో ఆయన కండలు తిరిగిన చేతిపై ఉన్న పరమశివుని త్రిశూలం, శ్రీమహావిష్ణువు సుదర్శన చక్రం టాటూలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. త్వరలోనే ఫస్ట్ లుక్‌ను విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటిం చారు. పొలిమేర, పొలిమేర2తో తన నటనతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న ఐకానిక్ కొమురయ్య పాత్రలో సత్యం రాజేష్ మరోసారి అలరించనున్నారు. ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల పాత్ర కూడా కీలకంగా ఉండనుంది., గెటప్ శ్రీను, బాలాదిత్య, రాకేందు మౌళి తదితర ప్రతిభావంతులైన నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దీంతో ఇప్పటివరకు వచ్చిన పొలిమేర్థ చిత్రాల్లోనే అతిపెద్ద తారాగణంతో పొలిమేర 3 తెరకెక్కుతోంది.ఆసక్తికరమైన తారాగణం, ప్రతిభావంతమైన సాంకేతిక బృందం, భారీ స్థాయి కథాంశంతో ఇప్పటికే నిర్మాణంలో ఉన్న అత్యంత ఆసక్తికరమైన చిత్రాల్లోపొలిమేర 3 ఒకటిగా నిలిచింది.

## 'అమీర్ లోగ్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్



'అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై మాధవి రెడ్డి సోమ నిర్మించిన అమీర్ లోగ్ మూవీకి రమణా రెడ్డి సోమ దర్శకత్వం వహించారు. ఈ సినిమాకి మనోహర్ రెడ్డి మంచురి సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రంలో హరి, మనోజ్, శశిధర్ ప్రధాన పాత్రల్లో నటించగా.. వేధా జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయియోగి కీలక పాత్రలు పోషించారు. రానా దగ్గుబాటి సంస్థ ఖిస్పిరిట్ మీడియాఖి ఈ మూవీని తెలుగులో ఆగస్ట్ 21న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోంది. 'లిటిల్ హార్ట్స్' డైరెక్టర్ సాయి మార్తాండ్ మాట్లాడుతూ.. .. అమీర్ లోగ్ సాంగ్స్ బాగున్నాయి. టీజర్, ట్రైలర్ నాకు నచ్చింది. సాయి స్మరణ్ మ్యూజిక్ అంటే నాకు చాలా ఇష్టం. హరి నాకు మంచి మిత్రుడు. అని అన్నారు..' లిటిల్ హార్ట్స్' మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ మాట్లాడుతూ.. ..'అమీర్ లోగ్'లోని ఆర్టిస్టులందరూ సహజంగా అనిపిస్తున్నారు. నా మెంటర్ సాయి స్మరణ్. అతని మ్యూజిక్‌కి నేను చాలా పెద్ద ఫ్యాన్. హరి మంచి ఆర్టిస్ట్, సింగర్. ట్రైలర్ బాగుంది.దర్శకుడు రమణ రెడ్డి మాట్లాడుతూ.. .అమీర్ లోగ్ చిత్రం హైదరాబాద్ ప్రజలకు ప్రతీకగా ఉంటుంది. ఈ చిత్రంలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. అందరినీ ఏడ్పిస్తాం, నవ్విస్తాం. కంటెంట్ మీదున్న నమ్మకంతోనే అందరం ఎంతో కాన్ఫిడెంట్‌గా, సంతోషంగా ఉన్నాం. ..నిర్మాత మాధవి రెడ్డి సోమ మాట్లాడుతూ.. అమీర్ లోగ్ సినిమా విడుదల చేస్తున్న స్పిరిట్ మీడియాకి థాంక్స్. ఆగస్ట్ 21న మా సినిమాని చూసి ప్రేక్షకదేవుళ్లు మమ్మల్ని సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాన్థ అని అన్నారు..లైన్ ప్రొడ్యూసర్ శశి మాట్లాడుతూ.. ..అమీర్ లోగ్థకి ఈవెంట్లు చేయొద్దని ఒకప్పుడు అనుకున్నాం. కానీ ప్రతీ ఈవెంట్‌కి మాకు ఓ పండుగలా అనిపిస్తోంది. రమణ ఈ మూవీ కోసం అద్భుతమైన స్టోరీ సెట్ చేసుకున్నారు.అమీర్ లోగ్థని అద్భుతంగా తెరకెక్కించారు. నటుడు విశ్వేందర్ రెడ్డి మాట్లాడతూ...'అమీర్ లోగ్' సినిమా హైదరాబాద్ సోల్‌ను చూపిస్తుంది. మ్యూజిక్ డైరెక్టర్ సాయి స్మరణ్ మాట్లాడుతూ.. ..'అమీర్ లోగ్' చిత్రంలో నాకు సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ మూవీకి ఎస్వీకే కెమెరావర్క్, రోహిత్ పెనుమత్స ఎడిటింగ్, స్మరణ్ సాయి మ్యూజిక్ ప్రధాన ఆకర్షణ కానున్నాయి.

## 'శనార్తి' సినిమా గ్రాండ్‌గా లాంచ్

బ్లాక్‌బస్టర్ దర్శకుడు సంపత్ నంది విజయవంతమైన నిర్మాణ సంస్థ సంపత్ నంది టీమ్‌వర్క్స్, శ్రీ ధనలక్ష్మి ప్రొడక్షన్స్ అధినేత, అభిరుచి గల నిర్మాత కె.వి. శ్రీధర్ రెడ్డితో కలిసి తన రెండవ చిత్రాన్ని నిర్మించడానికి సిద్ధమవుతోంది. 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న అఖిల్ రాజ్, యంగ్ ట్యాలెంటెడ్ నాగ దుర్గ ఇందులో ప్రధాన పాత్రలు పోషిస్తు న్నారు. ఈ చిత్రానికి 'శనార్తి' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. ఇది తెలంగాణలో సాంప్రదాయకంగా పలకరించడానికి ఉపయోగించే పదం. టైటిల్ పోస్టర్‌లో ఒక చేయి పసుపు పచ్చ రంగులో, మరొక చేయి ఎరుపు రంగులో ఒకదానికొకటి పట్టుకున్న రెండు చేతులు.. రెండు చేతుల మణి కట్టు చుట్టూ పవిత్రమైన జంధ్యాలు కట్టి ఉండగా, ఎరుపు రంగు వేసిన చేతికి సాంప్రదాయ ఎర్ర గాజుల దండ అలంకరించబడి ఉంది. రచయితగా, కథకుడిగా, షోరన్నర్‌గా తనకున్న ప్రతిభతో పేరుగాంచిన దర్శకుడు సంపత్ నంది



'ఓదెల' ఫ్రాంచైజీతో సహా విజయవంత మైన కథలు, ఫ్రాంచైజీలను రూపొం దించడంలో కీలక పాత్ర పోషించారు. శనార్తితో ఆయన అనుబంధం ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను పెంచుతోంది. తన విలక్షణమైన సంగీతంతో శంసలు పొందిన సురేష్ బొబ్బిలి ఈ చిత్రానికి సంగీతపరంగా మరింత బలాన్ని చేకూరుస్తున్నారు. ఆయన అందించే సంగీతం సినిమాలోని గ్రామీణ నేపథ్యా నికి సరిగ్గా సరిపోవడమే కాకుండా చిత్రంలోని భావోద్వేగాలను పెంచు తోంది. హైదరాబాద్‌లోని రామా నాయుడు స్టూడియోలో ప్రముఖ సినీ ప్రముఖులు, చిత్ర బృందం సమక్షంలో ఈ సినిమా ప్రారంభోత్సవం జరిగింది. మూవీ లాంచింగ్ ఈవెంట్ లో సంపత్ నంది మాట్లాడుతూ.. ఈ వేడుకకు విచ్చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

## 'తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు'. పూజా కార్యక్రమం

పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన కన్నడ 'సుప్రీమ్ స్టార్ భార్గవ్ 'తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు' మూవీ.. కన్నడ చిత్ర పరిశ్రమలో 'సుప్రీమ్ స్టార్'గా పేరు తెచ్చుకున్న భార్గవ్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు'. ఈ చిత్రంలో మీనాక్షి జైస్వాల్, ఆరియా మీనన్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు కన్నడ భాషల్లో



కొసల క్రియేటివ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై ప్రొడ్యూసర్ బండి నాగరాజు నిర్మిస్తున్నారు. మద్దినేని రమేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. భార్గవ్ బి.వి. దర్శకత్వం వహిస్తున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే ఎమోషనల్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రూపొందనుంది. పూజా కార్యక్రమాలతో ఈ చిత్ర ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు క్లాప్ ఇవ్వగా, ఫిలింఛాంబర్ సెక్రటరీ కె. అశోక్ కుమార్ కెమెరా స్విచ్ఛాన్ చేశారు. దర్శకుడు దశరథ్ తొలి షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. డైరెక్టర్ వీరశంకర్ స్క్రిప్ట్ అందజేశారు. అనంతరం జరిగిన ప్రెస్ మీట్‌లో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మద్దినేని రమేష్ మాట్లాడుతూ ఈ రోజు మా మూవీ పూజా కార్యక్రమాలకు అతిథులుగా వచ్చిన చదలవాడ శ్రీనివాసరావు గారికి, అశోక్ కుమార్‌కి, దశరథ్‌కి, ఇతర పెద్దలందరికీ కృతజ్ఞతలు. ప్రొడ్యూసర్ బండి నాగరాజు మాట్లాడుతూ ఒక మంచి కథతో మా సినిమాను నిర్మిస్తున్నాం. భార్గవ్ కన్నడలో ఎంతో కష్టపడి పేరు తెచ్చుకున్నారు.

## ఉత్తమ సేవలకు అవార్డు ప్రధానం



విజయనగరం ఆగస్టు 15, ప్రభాతవార్త

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విజయనగరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జోనల్ వర్క్‌షాప్‌లో టిఆరఎస్ సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న టి.బ్రహ్మజీ అందించిన ఉత్తమ సేవలకు గాను వర్క్‌షాప్ మేనేజర్ అరుణకుమారి చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్న బ్రహ్మజీకి తోటి ఉద్యోగులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కె. శ్రీనివాసరావు, రాజశేఖర్,, డిప్యూటీ సీఈఓ, మరియు పివికెఎం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారం

మెరకముడిదాం, ఆగస్టు 15, ప్రభాతవార్త



మండలంలో గరుగుబిల్లి ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం పదో తరగతిలో పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన ఆవాల హృదయ 560 మార్కులు, ఆవాల కార్తీక్ 557 విద్యార్థులకు కీర్తిశేషులు రిటైర్డ్ ఐ జి (పోలీస్)సి ఎస్ నాయుడు జ్ఞాపకార్థంగా వారి సతీమణి చందక లక్ష్మీరాజ్యం నగదు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.ఆదినారాయణమూర్తి ఉపాధ్యాయ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## గణితంలో ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



నెల్లిమర్ల, ఆగస్టు 15,ప్రభాతవార్త

2025-26 విద్యా సంవత్సరంలో నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నగర పంచాయతీ పరిధి లోని జరజాపుపేట ఉన్నత పాఠశాలలో గణితంలో 100కు 100 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య తన స్వంత సొమ్ముతో చెరో వెయ్యి రూపాయిలను నగదు ప్రోత్సాహకంగా అందజేశారు. పాఠశాలలో శనివారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేశారు. గణితంపై విద్యార్థుల్లో ఆసక్తి, పోటీ తత్వం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో శివుకు బంగారయ్య మాస్టారు ప్రతి సంవత్సరం తన సబ్జెక్టులో 100కు 100 మార్కులు సాధించిన విద్యార్థులకు స్వయంగా నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తూ వస్తున్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంతో పాటు, ఇతర విద్యార్థులు కూడా గణితంలో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ఇది స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని ఆయన అభిప్రాయం. ఈ ఏడాది గణితంలో శతశాతం మార్కులు సాధించిన రేష్మ, లక్ష్మీ ప్రియా, సాత్విక రామ్, లక్ష్మీనారాయణ, జగదీష్లను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, మాజీ కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ, ఎ.ఎం. సి డైరెక్టర్ ఎం. ఎం. నాయుడు, నాగావంశం కార్పొరేషన్ డైరెక్టర్ కాళ్ల సత్యవతి, టిడిపి ప్రొఫె సినల్ వింగ్ జిల్లా అధ్యక్షుడు కాళ్ళ రాజశేఖర్, ద్వారక తిరుమల పాలకమండలి సభ్యురాలు కింతాడ కళావతి, పాఠశాల కమిటీ చైర్మన్ గాదు కళ్యాణి, వైస్ చైర్మన్ దోమ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశర్ల కామేశ్వరి, ఉపాధ్యాయ సిబ్బంది గణిత ఉపాధ్యాయుడు బంగారయ్యను అభినందించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రతి సంవత్సరం సొంత నిధులతో ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బందిని కూడా అభినందించారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపు

మెరకముడిదాం, ఆగస్టు 15, ప్రభాతవార్త



మండలంలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యం శాఖ ఆధ్వర్యం లో ఉత్తమ సేవలు అందించిన అందులకుగాను మండల గ్రామీణ నీటి సరఫరా సహాయ ఇంజనీర్ బి.శివ బాబుకు జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకు న్నారు. విజయనగరంలో జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో ఈ పురస్కారాన్ని ఆయన అందు కున్నారు. ఈ సందర్భంగా మండల సిబ్బంది, పలువురు అభినందనలు తెలిపారు.

## వాడ వాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం




గరివిడి,ఆగస్టు 15,ప్రభాత వార్త

భారత దేశ 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం జాతీయ జెండా వాడ వాడలా రెప రెప లాడింది. గరివిడి తహసీల్దార్ కార్యాలయం వద్ద చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు.డ్వాక్రా రుణాలు అందించారు.కార్యక్రమంలో ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, మాజీ ఎంపిపి పైలబలరాం, తహసీల్దార్ చింత బంగార్రాజు టిడిపి, వైసీపీనాయకులు పాల్గొన్నారు. ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిపి మీసాల విజయలక్ష్మి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, మీసాల విశ్వేశ్వర రావు పాల్గొన్నారు. శ్రీరామ్ నగర్ ఎస్‌జిఎస్ సీనియర్ సెకండరీ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో శ్రీరాం విద్యాపీఠ్ కార్యదర్శి, పాఠశాల ప్రిన్సిపాల్ బలిజేపల్లి రవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎన్‌సిసి క్యాడేట్లు ద్వారా గౌరవ వందనాన్ని ప్రిన్సిపాల్ స్వీకరించారు. విద్యార్థులు పలు విభాగాల్లో సాధించిన ప్రతిభకు ప్రశంసలు తోపాటు జ్ఞాపికలను అందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ హావభావాలతో ప్రదర్శించిన నృత్యరూపకాలు సభికులను మంత్ర ముగ్దులను చేసాయి.పాఠశాల డీన్ సత్యనారాయణ, ఎన్ సి సి సెకండ్ ఆఫీసర్ ఎం.సతీష్ కుమార్, ఓం శాంతి కేంద్ర ఇంచార్జి బ్రహ్మ కుమారి హేమలత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కరరావు జెండాను ఆవిష్కరించారు. పరిపాలనాధికారి గరికిపాటి అనీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. జీవిత బీమా కార్యాలయం వద్ద జెండా వందన కార్యక్రమంలో లక్ష్మీ బాయి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు భోగాపురపు శ్రీదేవికి బీమా కార్యాలయ అధికారులు జ్ఞాపికతో సత్కరించారు. పెన్షనర్ల బవనం వద్ద గుప్తా, సత్యం, రమణ మాస్టార్లు జెండాను ఆవిష్కరించారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..


### జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే..



శృంగవరపుకోట,ఆగస్టు15,ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయంలో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. అలాగే స్థానిక మున్సిఫ్ కోర్టులో న్యాయ మూర్తి కనకలక్ష్మీ జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో, ఐసీడీఎస్, పోలీస్, ఫైర్, ఎక్సైజ్ స్టేషన్, ఫారెస్ట్, ఆర్టీసీ డిపో వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలు, పాఠశాలలు, సచివాలయాలు, కికిల్తంపాలెం నవోదయ విద్యాలయం, తాటిపూడి ఏపీఆర్జేసీ కళాశాల, స్కూల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎం.వి.జి.ఆర్‌లో ఘనంగా నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




విజయనగరం, ఆగస్టు 15, ప్రభాతవార్త

ఎం.వి.జి.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, విజయ నగరంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకల్లో ఆకట్టుకునే గర్ల్స్ ఎన్.సి.సి. వింగ్ పరేడ్ మరియు ఉత్సాహభరితమైన ఎన్.ఎస్.ఎస్. పరేడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాలు క్రమశిక్షణ, సేవాభావం, జాతీయ గౌరవాన్ని ప్రతిబింబించాయి. వేడుకలలో భాగంగా "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ కూడా నిర్వహించబడింది. విద్యార్థులు, వాలంటీర్లు ర్యాలీ లో పాల్గొని దేశభక్తి, జాతీయ ఐక్యత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. సమాజానికి చేసిన విశిష్ట సేవలు, అంకితభావం, కృషిని గుర్తిస్తూ ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

## వాసవి సంఘం ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ

శృంగవరపుకోట,ఆగష్టు15, ప్రభాతవార్త



స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని బొడ్డవర వాసవి సంఘం మహిళ అధ్యక్షురాలు పూసర్ల రవి కుమారి ఆధ్వర్యంలో బొడ్డవర పంచాయతీలో ఉన్న గిరిజన గ్రామాలు అమ్మపాలెం మెట్టపాలెం, లచ్చన్న దొరపాలెం గ్రామాలలో ఉన్న పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు, భోజన ప్లేట్లు వివిధ పరీక్షలలో ఉత్తీర్ణత అయిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షురాలు పూసర్ల కోటి రత్నం, సంఘం ప్రతినిధులు అన్నపూర్ణ, పద్మ, శైలజ, శ్రీలలిత, మహాలక్ష్మి, ధనలక్ష్మి, కుసుమ, కందుకూరి పద్మ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుడి చర్చ్ మసీద్ దగ్గర మువ్వెన్నల జెండా రెపరెప

### వాయిస్ ట్రస్ట్ సంస్థ వినూత్న స్వాతంత్ర్య వేడుకలు




సాలూరు, ఆగష్టు15, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో ఉన్న దేశమ్మతల్లి గుడి ఇంకా మేరిమాత చర్చ్ అలాగే మసీద్ ప్రార్థన మందిరాల వద్ద వాయిస్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బెవర నాగార్జున ఆధ్వర్యంలో వినూత్నంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం అక్కడ మువ్వన్నేల జెండాను ఎగురవేసి అందరూ కలిసి జాతీయగీతాన్ని ఆలపించారు. అలాగే స్వాతంత్ర్య సమరయోధుల గుర్తుగా మొక్కలను అందజేసారు. నాగార్జున మాట్లాడుతూ మతాలు వేరైనా దేశం ఒక్కటేనని మువ్వన్నెలజెండా క్రింద అందరూ సోదరభావంతో కలిసిమేలిసి ఉండాలని అనే గొప్ప సందేశాన్ని వాయిస్ ట్రస్ట్ చాటిచెప్పిందని స్పష్టంచేశారు. గుడి దర్మకర్త శివాజీ, ఫాదర్ థామస్, మసీదు ప్రతినిధి మహమ్మద్ ఆలీ ఇంకా ట్రస్ట్ అలాగే ప్రార్థన మందిరాల సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఉత్తమ వెలుగు సీసీకి ప్రశంస



మక్కువ ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో వెలుగు ప్రాజెక్ట్ కు చెందిన సీసీ కరటాన అనిల్ కుమార్‌కు ఉత్తమ సీసీగా ప్రశంసా పత్రం రాష్ట్ర స్త్రీ శిశు శాఖ, గిరిజన శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి అందించారు. పార్వతీపురం మన్యం జిల్లా మొత్తం ఒక్క మక్కువ మండలానికి చెందిన సీసీ కే ఉత్తమ ఉద్యోగిగా వచ్చింది అని ఏపీఎం జయకుమార్ తెలిపారు.

## పాచిపెంటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



పాచిపెంట ఆగస్టు 15, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎం.పీ.పీ. బి.ప్రమీల జాతీయ పతాకాన్ని ఎగర వేశారు. ఆమె మాట్లాడుతూ ఎంతో మంది మహనీయులు స్వాతం త్ర్యం కొరకు పోరాడి ఎంతోమంది ప్రాణాలు అర్పించి భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన మహనీయులందరిని గుర్తు చేశారు. వారి పోరాట ఫలితాలు ఈరోజు మన అంత స్వేచ్ఛగా ఉంటున్నామని అన్నారు. స్థానిక ఎంపీటీసీ ఏడుకొండలు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ఎంపీడీవో బివిజె పాత్రో ఎంపీపీ ప్రతినిధి పాచిపెంట పి.చినబాబు మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అలాగే పాంచాలి గ్రామంలో మండల టిడిపి అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అలాగే కేసలి గ్రామంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ గీతాన్ని ఆలపించి జాతీయ పతాకాన్ని ఆకుల శ్రీను, సాయి పంట భాస్కర రావు తదితరులు ఎగరవేశారు.

## గరుగుబిల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వైఎస్ ఎంపీపీ బి.లక్ష్మి ఎంపీడీవో నడిమింటిసూర్యనారాయణ



గరుగుబిల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త

గరుగుబిల్లి మండల పరిషత్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల వైస్ ఎంపీపీ బి.లక్ష్మి ఎంపీడీవో ఎన్ సూర్యనారాయణ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతం గా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం హాజరైన సిబ్బందికి, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా వైఎస్ ఎంపీపీ బి.లక్ష్మి ఎంపీడీవో నడిమింటి సూర్యనారాయణ, మండల సిబ్బంది కలిసి మండల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది.

## రెడ్డికంచేరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



భోగాపురం,ఆగస్టు 15 ప్రభాతవార్త

మండలంలోని రెడ్డికంచేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించగా అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గత సంవత్సరం ఈ పాఠశాలలో 50 మంది విద్యార్థులు విద్యనభ్యసించగా, పదో తరగతి పరీక్షల్లో 500 మార్కులకు పైగా సాధించిన వారికి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ప్రైజ్‌మనీ అందజేస్తానని రెడ్డికంచేరు ఎంపీటీసీ ప్రతినిధి డీబీ.రెడ్డి ప్రకటించారు. దీంతో విద్యార్థులు ఒకరి పై ఒకరు పోటీపడి చదివి 45 మంది విద్యార్థులు ఒకేసారి ఉత్తీర్ణత సాధించగా, వారిలో ముగ్గురు 500 మార్కులకు పైగా సాధించారు. మిగిలిన ఐదుగురు విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడంతో పాఠశాల 100 శాతం ఫలితాలను సాధించింది. ఇచ్చిన మాట ప్రకారం డీబీ.రెడ్డి ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.15 వేల నగదు బహుమతిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. డీబీ.రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణతో పాటు చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం దిబ్బలపాలెం, పిన్నింటిపాలెం, చేపలకంచేరు పాఠశాలల్లో నిర్వహించిన జెండా వందనం కార్యక్రమాల్లో డీబీ.రెడ్డి పాల్గొని, ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## వేడుకగా 80వ స్వాతంత్ర్య వేడుకలు : ఎమ్మార్వో సురేష్

సాలూరు ఆగష్టు15 ప్రభాతవార్త



దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహాత్మా లను స్మరించు కోవడం మనందరి బాధ్యతని తాసిల్దార్ ఎం.సురేష్ అన్నారు. శనివారం 80వ స్వాతంత్ర్య వేడుకలు ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో ఎంతో వేడుకగా నిర్వహించారు. ముందుగా గాంధీ మహాత్ముడి విగ్రహానికి సురేష్ చేతులమీదుగా పూలదండవేసి అంజలి ఘటించారు. అనంతరం మూడురంగుల జెండాను ఎగురవేసి గౌరవవందనం చేసి జాతీయగీతం అందరూ ఆలపించారు. అలాగే విద్యార్థులకు బిస్కెట్లు,చాక్లెట్లు ఎమ్మార్వో పంచిపెట్టి ఆనందం వ్యక్తపరిచారు. అంతేకాకుండా నాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలమై నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని తాసిల్దార్ గుర్తుచేశారు. ఎలక్షన్ డీటీ శేఖర్, వీఆర్వోలు సురేష్, శ్రీను, సతీష్, జగదీష్ ఇంకా రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కురుపాంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు :పాల్గొన్న ఎమ్మెల్యే



కురుపాం, ఆగష్టు15 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి జాతీయ జెండాను ఎగురవేసి, గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. స్వాతంత్ర దినోత్స్యము సందర్భంగా స్థానిక జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో న్యాయ మూర్తి సౌమ్య జోస్పిన్ జాతీయ జండాను ఎగురావేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషద్ హైస్కూల్ బాలికలు జాతీయ గీతాలు పాడారు. న్యాయమూర్తి కోర్టు అవరణలో మొక్కలు నాటారు. న్యాయవాదులు బి.చంద్రమౌళి, వి. కుమారస్వామి, అశోక్,శాంతి రాజు, సుర్ల కృష్ణ, కోలా రాజశేఖర్, లోక్ అదాలత్ సభ్యుడు గౌటరీ వెంకట రావు, పారలిగల్ వాలంటీర్ ఏ.కోటేశ్వరరావు, పోలీసులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాపరిషత్ హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాలు టి.శంకర్రావు, ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ జయ ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీపీ శెట్టి పద్మావతి పోలీస్ స్టేషన్లో ఎస్సై పి నారాయణ రావు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నిపాలెంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కొత్తవలస, ఆగస్టు 15, ప్రభాతవార్త



మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయం పాటు ప్రైవేట్ పాఠశాలలో, గ్రామ, గ్రామాల్లో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వ హించారు. సాంస్కృతి కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొనిరీ. చిన్నిపాలెంలో మాజీ సర్పంచులు ఆర్. పద్మలత, డి అప్పలనాయుడుతోపాటు గ్రామ పెద్దలు పైడ్రాజు, పవన్, సన్యాసినాయుడు, రమణ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## జిల్లాలో ఉత్తమ తహాశీల్దార్‌గా జయ

కురుపాం ఆగష్టు15,ప్రభాతవార్త



ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించడంతో పాటు, ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, సమర్థవంతంగా అందిస్తూ, ఫిర్యాదుదారుల సంతృప్తికి ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ జయ ఉత్తమ గ్రీవెన్స్ రిడ్రెసల్ అధికారిగా గుర్తింపు పొందారు. ఈ ప్రశంస పత్రాన్ని రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర రెడ్డి చేతులు మీదగా అందుకున్నారు. సిబ్బంది అభినందనలు తెలిపారు.

### హెల్త్ అసిస్టెంట్ మురళికి ప్రశంస పత్రం

జిల్లా లో వైద్య పరంగా ఉత్తమ సేవల అందించిన రావడ రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కురుపాం సబ్ సెంటర్ హెల్త్ అసిస్టెంట్ ఆకుల మురళీ కి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రము అందజేశారు ఇతనికి పలువురు అభినందనలు తెలియజేశారు.

## దత్తిరాజేరులో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

దత్తిరాజేరు ఆగస్టు 15 ప్రభుత్వవార్త



ల్ల మువ్వన్నెల జెండాను అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను రెపరెపలాడించారు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హరి కిరణ్ జెండాను ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పల నాయుడు జెశీడా ఎగరవేశారు ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు కోమటిపల్లి న్యూటన్ పబ్లిక్ స్కూల్లో ఎస్సై కళాధర్ ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో 80స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగానే నిర్వహించారు జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి భారతమాతకే జై నినాదాలు చేశారు. అధికారులు ప్రజా ప్రతినిధి మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వతంత్ర సమరయోధులు సేవలను స్మరించుకున్నారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తు న్నాడు అంటే అది మహనీయులు కృషి పట్టుదలతో స్వతంత్రాన్ని తీసుకొచ్చిన మహనీయులకు వారి ఆశయాలు కనుగొనగా దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి పురస్కారాలు అందుకున్న మండల సిబ్బంది

రామభద్రపురం, ఆగస్టు 15,ప్రభాతవార్త



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, రామభద్ర పురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టైపిస్ట్ గా పనిచేస్తున్న బి.సంతోష్ కుమార్ మంత్రి కొండ పల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 'ఉత్తమ ఉద్యోగి పురస్కారం' అందుకున్నారు. అదేవిధంగా యు శ్రావణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి వి.జన్నివలస వారికి 'ఉత్తమ ఉద్యోగి పురస్కారం' అవార్డు వచ్చినది.

## దేశభక్తి స్ఫూర్తితో పూసపాటిరేగలో ఘనంగా తిరంగా ర్యాలీ




పూసపాటి రేగ, ఆగస్ట్ 15 ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆధ్వర్యంలో పూసపాటిరేగలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.మువ్వన్నెల జెండాలతో పూసపాటిరేగ వీధులు రెపరెపలాడగా, "భారత్ మాతాకీ జై", "వందేమాతరం" నినాదాలతో ప్రాంతం దేశభక్తి భావంతో మార్మోగింది. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## వేపాడలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వేపాడ,ఆగస్టు 15, ప్రభాతవార్త



వేపాడ మండలంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కొండగంగుబూడి గ్రామంలోని సెయింట్ జార్జ్ పాఠశాలలో డిసిఎంఎస్. చైర్మన్ గొంప కృష్ణ,మండల పరిషత్ కార్యాల యంలో దొగ్గ సత్యవంతుడు, ఎంపీడీవో సిహెచ్ సూర్యనారా యణ తాసిల్దార్ జే రాములమ్మ, పలువురు ప్రజాప్రతినిధులు స్వాతంత్ర సమరయోధులు, దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, జాతీయ జెండాలను ఎగురవేసి, వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందించి మిఠాయిలను పంచిపెట్టారు.

## వివాహిత అదృశ్యం

గరివిడి, ఆగస్టు15, ప్రభాతవార్త

మండలంలోని వెంకు పాత్రుని రేగకు చెందిన ఎర్రబోలు పద్మ(22) అనే వివాహిత అదృశ్యమైంది. శుక్రవారం ఇంటి నుండి గుడికి వెళుతున్నానని చెప్పి తిరిగి ఇంటికి చేరుకోకపోవడంతో ఆమె భర్త, కుటుం బీకులు అన్ని ప్రాంతాలను వెదికినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె భర్త ఎర్రబోలు జయరాం పోలీ సులకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు గరివిడి ఎస్ఐ బి.లోకేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన వివోఏ



మక్కువ, ఆగస్టు 15 ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అమరావతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్త్రీ శక్తి పథకంపై మహిళలతో ఏర్పాటుచేసిన భేటీలో పార్వతిపురం మన్యం జిల్లా నుండి సాలూరు నియోజకవర్గం మక్కువ మండల వెలుగు ప్రాజెక్టుకు చెందిన మార్కొండ పుట్టి వివోఏ గంగాడ అనిత ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. చంద్రబాబు స్త్రీ శక్తి పథకం మహిళలు ఏ విధంగా ఉపయోగపడుతుంది అన్న అంశాలపై చర్చించారని ఆమె తెలిపారు. మహిళలు అన్ని విధాలుగా పురోగతి సాధించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి తెలిపారని ఆమె అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సాధారణమైన వివోఏ లతో భేటీ నిర్వహించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ పశు వైద్యాధికారిణిగా గాయత్రి

వేపాడ, ఆగస్టు 15, ప్రభాతవార్త



పశుసంవర్ధక శాఖలో విశిష్ట సేవలు అందిస్తున్న వేపాడ మండల పశు వైద్యాధికారిణి డా.కోరాడ గాయత్రికి శనివారం జిల్లా కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. జిల్లాలో పశుసంవర్ధక శాఖ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణ, పశువైద్య సేవలను రైతులకు చేరువ చేయడం, పశుపోషణపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం వంటి కార్యక్రమాల్లో ఆమె అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ ప్రశంసాపత్రాన్ని అందించారు. విధి నిర్వహణలో అంకితభావం, సమర్థతతో పాటు రైతులు, పశుపోషకులకు మెరుగైన సేవలు అందించేందుకు చేస్తున్న కృషికి ఈ గుర్తింపు లభించడం పట్ల మండల రైతులు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డా.కె.గాయత్రి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ప్రశంసా పత్రం అందించడం ఎంతో సంతోషాన్ని, మరింత బాధ్యతను కలిగించిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా పశుపోషకుల సంక్షేమం, పశుసంవర్ధక శాఖ అభివృద్ధి కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ ప్రశంసాపత్రం పశుసంవర్ధక శాఖ సిబ్బందికి, క్షేత్రస్థాయి సిబ్బందికి మరింత స్ఫూర్తినిచ్చేలా ఉందని తెలియచేసారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No.1-187, Kushalpuram, Srikakulam Dist. Pin: 532001 Ph: 270684, 271144, 9848387562 Fzx: 08942-271146, RNI No.APTEL/2004/13708, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.